

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

24-3-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 52, పేజీలు : 10+4 వెల : 6.50



దేశ రాజధానిలో 'పోస్టర్ వార్' 3లో

మద్రాసు హైకోర్టుకు ఏపి, తెలంగాణ జడ్జిల బదిలీ 7లో


# ఎకరాకు ₹.10 వేలు

## పంటనష్టపోయిన రైతులకు సాయం ప్రకటించిన సిఎం



కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో గురువారం పంటనష్టం వివరాలు తెలుసుకొంటున్న సిఎం కెసిఆర్



ఖమ్మం జిల్లాలో మిరప పంట రైతులతో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

### తెలంగాణ వ్యాప్తంగా 2.22 లక్షల ఎకరాల్లో పంట నష్టం

**పరిహారం కోసం రూ.228 కోట్లు మంజూరు**

**నేను రైతు బిడ్డను.. వారి కష్టం నాకు తెలుసు**

**కౌలు రైతులకూ సాయం చేయాలని ఆదేశం**

**ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో సిఎం కెసిఆర్ పర్యటన**

**అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని హామీ**

**ప్రభాతవార్త, ఖమ్మం, వరంగల్, కరీంనగర్:** ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు రైతులు అధైర్యపడొద్దని ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు భరోసా ఇచ్చారు. భగవంతుడు ఇచ్చిన ఆర్థిక శక్తితో 100శాతం మా రైతులను మేమే కాపాడుకుంటామని కేంద్ర సాయం కూడా కోరబోమని అన్నారు. ఇటీవల కురిసిన వడగండ్ల వానతో భారీగా పంట నష్టం జరిగిన ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో గురువారం ముఖ్యమంత్రి సుడిగాలి పర్యటన చేశారు. ఏరియల్ సర్వేతో పాటు మూడు జిల్లాల పరిధిలో రైతులతో నేరుగా మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. తొలుత హైదరాబాద్ నుండి నేరుగా ఖమ్మం జిల్లా బోనకల్ మండలం రావినూతల,గార్లపాడు గ్రామాలకు చేరుకుని జరిగిన పంట నష్టాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులతో నేరుగా మాట్లాడిన ఆయన అధైర్యపడొద్దని అండగా ఉంటామని అభయమిచ్చారు. ≫7



కవిత పిటిషన్‌పై విచారణ 27న

### తేదీ మార్చిన సుప్రీంకోర్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ దేశ వ్యాప్తంగా ఉత్కంఠను రేకెత్తిస్తోంది. ఈ అంశంలో బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవిత తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మరోవైపు ఇప్పటికే కవితను ఈడీ మూడుసార్లు విచారించింది. ఇంకోవైపు మహిళను విచారించే విధానంపై ఈడీకి తగిన మార్గదర్శకాలను ఇవ్వాలని కోరుతూ సుప్రీంకోర్టులో కవిత పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌ను ఈనెల 24న విచారిస్తామని ఇంతకు ముందు చీఫ్ జస్టిస్ ధర్మాసనం తెలిపింది. అయితే ఇప్పుడు విచారణ తేదిని 27కి మార్చింది. ఈనెల 27న జస్టిస్ అజయ్ రస్తోగి, బేలా త్రివేదీల ధర్మాసనం పిటీషన్‌ను విచారించనుంది. మరోవైపుఈడీ విచారణను ≫2



### పరువునష్టం కేసులో

# రాహుల్‌కు రెండేళ్లు శిక్ష

### వెంటనే బెయిలు మంజూరు

**సూరత్, మార్చి 23:** కాంగ్రెస్, బిజెపి మధ్య సాగుతున్న రాజకీయ యుద్ధంలో ఎంపి రాహుల్ గాంధీ గతంలోప్రధాని మోడీని ఉద్దేశించి చేసిన అనుచిత వ్యాఖ్యల వ్యవహారం గురువారం మరో మలుపు తిరిగింది. ఈ వ్యవహారంలో పరువునష్టం దావా కేసు ఎదుర్కొంటున్న రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారిస్తూ సూరత్ కోర్టు గురువారం కీలక తీర్పు ప్రకటించింది. 2019 ఏప్రిల్ నెలలో యుపిలోని కరోల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో రాహుల్ గాంధీ ప్రధాని మోడీని ఉద్దేశించి పలు వ్యాఖ్యలు ≫2

# రేవంత్, సంజయ్‌కి మంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహారంపై నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి నేతలు రేవంత్‌రెడ్డి, బండి సంజయ్‌లకు మంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు పంపిస్తున్నట్లు తెలిపారు. టిఎస్‌పిఎస్‌సి వ్యవహారంలో కేవలం రాజకీయ దురుద్దేశ్యంలోనే తన పేరును లాగుతూ ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసే కుట్ర చేస్తున్నందుకు వీరిద్దరికి లీగల్ నోటీసులు పంపుతున్నట్లు మంత్రి తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన పబ్లిక్ సర్వీస్ ≫2

# వచ్చే 5 రోజులు వడగళ్ల వానలు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి23:** అకాల వర్షాలు, ఈదురుగాలులు, వడగళ్ల వర్షాలతో ఇప్పటికే నష్టపోయిన రైతన్న మీద వర్షం మరోసారి తన ప్రతాపాన్ని చూపనుంది. రాష్ట్రంలో రాగల ఐదు రోజుల పాటు వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ పేర్కొంది. ఉత్తర-దక్షిణ ద్రోణి ప్రభావంతో గురువారం, శుక్రవారం ఉరుములతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. ఈనెల 25,26,27 తేదీల్లో ఉరుములు,మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది.ఉత్తర, ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో ఎక్కువగా వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. గంటకు 30నుంచి 40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది.

## ప్రశ్న పత్రాల లీకేజిపై నివేదిక

# 48 గంటల్లో ఇవ్వండి

### సిఎస్ శాంతికుమారి, పిఎస్సీ చైర్మన్, డిజిపి అంజనీకుమార్‌లకు గవర్నర్ తమిళిసై లేఖలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజీపై రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ అంశంపై 48 గంటల్లో తాజా నివేదికలు సమర్పించాలని గవర్నర్ తమిళిసై గురువారం సాయంత్రం ఆదేశించారు. గవర్నర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర సిఎస్ శాంతికుమారి, టిఎస్‌పిఎస్సీ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, డిజిపి అంజనీకుమార్‌లకు రాజ్‌భవన్ కార్యాలయం లేఖలు పంపించింది. సిట్ దర్యాప్తు ప్రస్తుతం ఏ దశలో ఉందో కూడా.. తెలపాలని లేఖల్లో గవర్నర్ స్పష్టం చేశారు. టిఎస్‌పిఎస్సీలో పనిచేస్తున్న రెగ్యులర్,పొరుగు సేవల సిబ్బంది ఎంత మంది నియామక పరీక్షలు రాశారో కూడా నివేదిక ఇవ్వాలని గవర్నర్ పేర్కొన్నారు. పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సెలవులు పెట్టారా.. పరీక్షల్లో వారి ఫలితాలు ఎలా వచ్చాయో తదితర విషయాలను నివేదికలో వివరించాలని తమిళిసై స్పష్టం చేశారు.

ఈ కేసులో టిఎస్‌పిఎస్సీకి చెందిన ఉద్యోగులు గ్రూప్-1 పరీక్ష ప్రశ్నాపత్రాలను లీకేజీ చేసినట్లు అనుమానించారు. ఆ కోణంలో సిట్ అధికారులు తమ దర్యాప్తును మొదటి నుంచి ప్రారంభించారు. గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి.. మిగిలిన పరీక్షలను వాయిదా వేశారు. టిఎస్‌పిఎస్సీ కమిషన్‌లోని ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్‌లే ప్రధాన నిందితులుగా గుర్తించారు. వారి ద్వారా రేణుక,డాక్యానాయక్ దంపతులను అరెస్ట్ చేసి విచారణను వేగవంతం చేశారు. వారి ఫోన్ కాల్స్ డేటాను,నిందితులను విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. మరో ఐదుగురిని అదుపులోకి తీసుకొని విచారించారు. కాన్ఫిడెన్షియల్ అధికారిని శంకరలక్ష్మిని విచారించి.. ఆమె చెప్పిన విధంగా ప్రధాన నిందితులను విచారించారు.అప్పుడే మరికొన్ని విషయాలు బయటకు వచ్చి.. టిఎస్‌పిఎస్సీలో మొత్తం 12 మంది గ్రూప్1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. అందులో షమీమ్‌కు 127 మార్కులు,రమేశ్‌కు 122 మార్కులు, మరో మహిళకు 100కు పైగా మార్కులు వచ్చినట్లు గుర్తించివారిని అరెస్ట్ చేశారు.

## 12కు పెరిగిన 'లీకేజి' నిందితులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి23:** టిఎస్‌పిఎస్‌సీ పేపర్ లీక్ కేసు దర్యాప్తులో సిట్ దూకుడు ప్రదర్శిస్తోంది. పేపర్ల లీకేజీ రోజుకో మలుపు తిరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్ అటు రాజకీయ నాయకులతో పాటు లీకేజీకి పాల్పడిన వారిని విచారిస్తుంది. సిట్ దర్యాప్తులో సంచలనాలు వెలుగులోకి వస్తున్నాయి. తొలుత 9మందిని అరెస్ట్ చేయగా...వాళ్ల విచారణ ద్వారా రాబట్టిన సమాచారంతో తాజాగా మరో ముగ్గురిని అరెస్ట్ చేసింది. దీంతో ఈ కేసులో నిందితుల సంఖ్య 12కు చేరింది. టిఎస్‌పిఎస్సీ తుట్టె కదులుతుండటంతో ఈ కేసులో రాబోయే రోజుల్లో మరిన్ని అరెస్టులు జరగొచ్చని తెలుస్తోంది. సిట్ అధికారులు ఇక 12 మంది నిందితులను గురువారం సాయంత్రం నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు. పేపర్ లీక్ కేసులో అరెస్ట్ అయిన 9 మంది రిమాండ్ ≫2



గురువారం హైదరాబాద్‌లో సిట్ విచారణ అనంతరం మీడియాతో రేవంత్

# మంత్రి కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలి

### లీకేజి కేసులో పెద్ద తలలను కాపాడే యత్నం చేస్తున్నారు..

**పరీక్ష నిర్వహణను అపహాస్యం చేశారు**

**సిట్ విచారణకు హాజరైన రేవంత్**

**కాలినడకన వెళ్లిన పిసిసి చీఫ్**

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన నేరానిన ఇద్దరికే పరిమితం చేసి మంత్రి కెటిఆర్ పెద్ద తలలను కాపాడే ప్రయత్నం చేశారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకే కేసులో సిట్ నోటీసులకు అనుగుణంగా గురువారం విచారణకు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి సిట్ కార్యాలయానికి నడుచుకుంటూ వెళ్లారు. రేవంత్‌రెడ్డి వెంట నేతలు రాకుండా ఉండేందుకు నేతలందరిని హౌజ్ అరెస్టులు చేశారు. సిట్ కార్యాలయానికి వెళ్లి, బయటకు వచ్చిన అనంతరం రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించింది విద్యార్థులని, నిరుద్యోగులు అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందే నిరుద్యోగులన్నారు. టిఎస్‌పిఎస్‌సి హిందువులకు దేవాలయం, ముస్లింలకు మసీదు, సిక్కులకు గురుద్వార్‌లాంటిదన్నారు. తెలంగాణలో టిఎస్‌పిఎస్‌సి రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందన్నారు. నియామకాలు లోపభూయిష్టంగా జరిగాయని ఆరోపించారు.ప్రశ్నాపత్రం లీకేజీనినియంత్రించేందుకు ప్రభుత్వంచర్యలు తీసుకోలేదని, ≫2

## ఎపి ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి

# అనూహ్య విజయం

### ఇద్దరు వైఎస్సార్సీ ఎమ్మెల్యేల క్రాస్ ఓటింగ్‌తో టిడిపికి దక్కిన సీటు

**పంచుమర్తి అనురాధ గెలుపు**

**వైఎస్సార్సీ-6, టిడిపి-1**



పంచుమర్తి అనురాధ (ఫైల్)

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ శాసనమండలి నుంచి 7 ఎంఎల్‌సీ స్థానాలకు జరిగిన ఎన్నికల్లో అధికార వైకాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించినా తీవ్ర భంగపాటుకు గురైంది.పార్టీలో అంతర్గత శత్రువులే అనుహ్యాషాక్ ఇచ్చారు.తెలుగుదేశం పార్టీ వ్యూహం ఫలించి ఈ పార్టీ తన బలానికి తగినట్లు ఒకే ఒక్క అభ్యర్దిని నిలబెట్టింది. మొత్తంఒం ఏడు ఎంఎల్‌సీ స్ధానాల్లో అధికార వైకాంగ్రెస్ అన్ని స్ధానాలను గెలుచుకుంటానని దీమాతో వ్యవహరించిన 6 స్ధానాలతో సరిపెట్టుకుంది.వీటిలో అయిదు స్ధానాల్లో మొదటి ప్రాధాన్యత ఓట్లతో గెలిస్తే ఒక స్ధానాన్ని రెండవ ప్రాధాన్యత ఓటుతో గెలుచుకుంది.ఆ పార్టీ వ్యూహం బెడిసి కొట్టింది.ఈ ఎన్నికల్లో టీడీపీకి 23, వైకాంగ్రెస్ 151 స్ధానాలు,జనసేనకు ఒక్కటి స్ధానాలున్నాయి.23 స్ధానాలున్న టీడీపీ నుంచి నలుగురు అధికార పార్టీకి మద్దతుగా నిలిచారు.జనసేన అభ్యర్ధి రాపాక వరప్రసాద్ అధికార పార్టీ గూటిలో అనాధికారికంగా గెలిచారు.వాస్తవానికి అధికార పార్టీకున్న శాసనసభ్యుల బలానికి ఆరుస్ధానాలే లభిస్తాయి, అయితే ఆ పార్టీ ఏడవ స్థానం దక్కించుకోవాలని ప్రయత్నించింది.ఈ క్రమంలో టీడీపీ తనకు 19 బలమే ఉన్నా,మారిన రాజకీయాల్లో కొటంరెడ్డి బహిరంగంగా, రాంనారాయణ రెడ్డి ఆనంనిశ్శబద్ధంగా అధికార పార్టీ తిరుగుబాటు చేయడాన్ని గమనించింది.వారు ≫2

# అమ్మకానికి 'డేటా'!

### కోట్లాది మంది వ్యక్తిగత వివరాలతో వ్యాపారం

**ఆర్మీ ఉద్యోగుల డేటాను సైతం సేకరించి విక్రయిస్తున్న వైనం**

**దేశంలోనే అతిపెద్ద డేటాచోరీ ముఠా గుట్టురట్టు చేసిన సైబరాబాద్ పోలీసులు**



నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న సెల్‌ఫోన్లు, సిపియులు

**సైబరాబాద్, ప్రతినిధి, మార్చి 23 ప్రభాతవార్త:** కోట్లాది మంది దేశ ప్రజల వ్యక్తిగత వివరాలే పెట్టుబడిగా కొంతమంది కేటుగాళ్లు వ్యాపారం చేపట్టారు. పలు రంగాలకు చెందిన వారి వ్యక్తిగత వివరాలు, ఆర్థిక వివరాలతో కూడిన డేటాను ఏకంగా మార్కెట్‌లో పెట్టి విక్రయిస్తున్నారు. దేశ రక్షణలో పాలుపంచుకుంటున్న ఆర్మీ ఉద్యోగుల డేటాను సైతం సేకరించిన ఈ సైబర్ ముఠా బహిరంగ మార్కెట్‌లో పెట్టి దేశ భద్రతకే ముప్పుగా మారారు. ఒక రంగం అనే పేరు లేకుండా విద్యార్థులు, మహిళలు, ఉద్యోగులు, సైనికులు, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా యాప్‌లు వాడుతున్న వారి డేటాను సైతం కేటగిరీలుగా విభజించి విక్రయిస్తున్నారు. ఈ డేటాను సైబర్ నేరగాళ్లు సులువుగా వీరి వద్ద నుంచి కొనుగోలు చేసి సైబర్ నేరాలు, ఆన్‌లైన్ నేరాలకు పాల్పడుతున్నారు. వీటితో పాటు ఆర్మీ ఉద్యోగుల వివరాలు, వారి ర్యాంకులు, పనిచేస్తున్న ప్రదేశాలతో సైతం ఈ ముఠా డేటాను విక్రయిస్తుండడంతో దేశ భద్రతకే ఈ పరిణామం ముప్పుగా మారింది. ఈ ముఠాపై ప్రత్యేక నిఘాపెట్టిన సైబరాబాద్ పోలీసులు దేశంలోనే అతిపెద్ద డేటా చోరీ ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద దేశంలోని దాదాపు 16.80 కోట్ల మంది వ్యక్తిగత వివరాలతో కూడిన డేటా లభించడం విశేషం. 6గురు సభ్యుల ఈ ముఠాను అదుపులోకి తీసుకున్న సైబరాబాద్ పోలీసులు వారి వద్ద నుంచి డేటాను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సైబరాబాద్ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర గురువారం కమీషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు... ≫2

# 'లీకేజి' నిందితులు

≫ గురువారంతో ముగిసింది. దీంతో వాళ్లను కోర్టులో సిట్ ప్రవేశపెట్టింది. 9 మంది నిందితులకు నాంపల్లి కోర్టు(న్యాయస్థానం) రిమాండ్ విధించింది. ఈ 9 మంది నిందితులు ఈనెల 28 వరకు రిమాండ్‌లో ఉంటారు. అలాగే తాజాగా అరెస్ట్ అయిన ముగ్గురికి రమేశ్,సురేష్,షమీమ్‌లకు ఏప్రిల్ 6 వరకు (14 రోజుల పాటు) నాంపల్లి కోర్టు రిమాండ్ విధించింది. వీళ్లందరికీ వైద్య పరీక్షల అనంతరం చంచల్‌గూ జైలుకు సిట్ అధికారులు తరలించారు. మొత్తంగా టిఎస్‌పిఎస్‌సీ ఇంటి దొంగల బాగోతం బయటపడుతోంది. ప్రశ్నాపత్రం లీకేజ్ కేసులో సిట్ విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. గ్రూప్1 పరీక్షలో 103 మందికి వందకు పైగా మార్కులు వచ్చినట్లు సిట్ గుర్తించింది. గ్రూప్1 రాసిన వారిలో 20 మంది టిఎస్‌పిఎస్‌సీలో వివిధ భాగాల్లో పనిచేస్తున్నారు. దీంతో సిట్ అధికారులు టిఎస్‌పిఎస్‌సీలో పనిచేస్తున్న రాజశేఖర్‌రెడ్డితో సహా 42 మందికి నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో ముగ్గురు నిందితులను ఎఫ్ఐఆర్ జాబితాలో చేర్చారు. దీంతో నిందితుల సంఖ్య మొత్తం 12కు చేరుకుంది. పేపర్ల లీకేజీలో మరో కోణం వెలుగు చూస్తుంది. గ్రూప్1 ప్రిలిమ్స్ రాసిన ఉద్యోగులపై జాబితాను తీసిన సిట్ వారి మార్కులను తెలుసుకునే ప్రయత్నం చేసింది. టిఎస్‌పిఎస్‌సీలో సిస్టం ఆపరేటర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తికి 120 మార్కులు వచ్చాయి. 2013లో గ్రూప్ 2 ఉద్యోగం సాధించిన షమీమ్‌కు గ్రూప్1 ప్రిలిమ్స్‌లో 127 మార్కులు, టిఎస్‌పిఎస్సీలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న రమేశ్‌కు 122 మార్కులు వచ్చినట్లు సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. పేపర్ల లీకేజీ కేసులో ఎ2 నిందితుడు రాజశేఖర్ నుంచి గ్రూప్1 ప్రిలిమ్స్ పేపర్ పొందినట్లు షమీమ్ ఒప్పుకున్నాడు. అందుకు తాను డబ్బులు చెల్లించలేదని తెలిపాడు. బుధవారంనాడు మరో ముగ్గురిని సిట్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గ్రూప్1 రాసి టాప్ మార్కులు సాధించిన రమేశ్,షమీమ్,సురేష్‌లను అదుపులోకి తీసుకున్నారు. రమేశ్ టిఎస్‌పిఎస్సీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి,షమీమ్ శాశ్వత ఉద్యోగి,సురేష్ గతంలో టిఎస్‌పిఎస్‌సి టెక్నికల్ సెక్షన్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేసి బయటకు వెళ్లాడని సిట్ తెలిపింది. మరోవైపు ఈ కేసుకు సంబంధించి ప్రవీణ్, రాజశేఖర్ పెన్‌డ్రైవ్‌లను అధికారులు సీజ్ చేశారు. పెన్‌డ్రైవ్‌లకు కూడా ప్రవీణ్,రాజ్‌శేఖర్ పాస్‌వర్డ్ పెట్టారు. 14లక్షల నగదు ఆర్థిక లావాదేవీలపై సిట్ ఆధారాలను సేకరించింది.ప్రశ్నపత్రాలు ఇచ్చిన రేణుకకు నిలేశ్, గోపాల్ ద్వారా రూ.14లక్షల నగదు అందినట్లు ఆధారాలను సిట్ సేకరించింది. రాజశేఖర్ కాంట్రాక్ట్స్,వాట్స్ ఆప్ చాటింగ్ వివరాలను సిట్ అధికారులు సేకరించారు.




ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటను గురువారం పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్

# అమ్మకానికి 'డేటా'!

≫ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో కుమార్ నితీష్ భూషన్ అనే వ్యక్తి ఓ కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాడు. ఇతను గతంలో ఇన్‌స్పైర్ డిజిటల్స్‌లో టెలికాలర్‌గా పనిచేసి ప్రస్తుతం తానే సొంతంగా ఎంఎస్ డిజిటల్ గ్రో పేరుతో సంస్థను ఏర్పాటు చేసుకున్న ముస్కాన్ హసన్ వద్ద క్రెడిట్ కార్డు డేటాబేస్‌ను కొనుగోలు చేసి జస్ట్‌డయల్‌తో పాటు ఇతర సోషల్ మీడియాల ద్వారా నేరగాళ్లకు విక్రయించేవాడు. ముస్కాన్ హసన్ ఈ డేటాను తాను గతంలో పనిచేసిన ఇన్‌స్పైర్ డిజిటల్స్ యజమాని అతుల్ ప్రతాప్ సింగ్ వద్ద నుంచి సేకరించి నితీష్ భూషన్‌కు విక్రయించేవాడు. వీరితో పాటు సందీప్ పాల్ అనే వ్యక్తి గ్లోబల్ డాటా ఆర్ట్స్ పేరుతో సంస్థను ఏర్పాటు చేసి ఖాతాదారుల వ్యక్తిగత వివరాలను సైబర్ నేరగాళ్లకు విక్రయించసాగాడు. నితీష్ భూషన్, అతుల్ ప్రతాప్‌సింగ్‌లకు బల్క్ మేసేజింగ్ సర్వీస్‌ను జియాఉర్ రహ్మాన్ విక్రయించేవాడు. వీరితోపాటు నితీష్‌భూషన్ ఏర్పాటు చేసిన కాల్‌సెంటర్‌లో పూజాపాల్ టెలికాలర్‌గా పనిచేస్తూండగా, సుషీల్‌తోమర్ డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తూ నితీష్‌భూషన్‌కు సహకరిస్తున్నారు. వీరంత కలిసి దేశంలోని కోట్లాది మంది వ్యక్తిగత వివరాలతో కూడిన డేటానే పెట్టుబడిగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. డేటాను విక్రయించేందుకు వీరు జస్ట్ దయల్‌తో పాటు ఇతర ఆన్‌లైన్ ఫ్లాట్‌ఫాంలను ఎన్నుకున్నారు. ఎవరైనా డేటా కావాలని వీరిని సంప్రదిస్తే ముందుగా వారికి కొంత సమాచారంతో కూడిన డ్రఫ్ట్‌ను పంపించేవారు. ఈ విధంగా వీరు దేశంలోని మొత్తం 16.80కోట్ల మంది వివరాలను సేకరించి బహిరంగమార్కెట్‌లో అమ్మకానికి పెట్టారు. మొత్తం140 విభాగాలుగా విభజించి డేటా ను విక్రయించసాగారు. ఇందులో అత్యంత సున్నితమైన ఆర్మీ ఉద్యోగుల వివరాలు సైతం ఉండడం విశేషం. ఆర్మీ ఉద్యోగుల వివరాలు,వారిర్యాంకులు, పనిచేస్తున్న ప్రదేశాలు, కుటుంబసభ్యుల వివరాలను సైతం డేటా రూపంలో విక్రయిస్తూ దేశ భద్రతకే ముప్పు తీసుకువస్తున్నారు. వీరితో పాటు నీట్ విద్యార్థుల వివరాలు, ఎనర్జీ ఆండ్ పవర్ సెక్టార్ ఉద్యోగుల వివరాలు, ప్రభుత్వ పాన్‌కార్డు డేటా, ప్రభుత్వ ఉద్యోగుల వివరాలతో కూడిన డేటా, డిమాట్ అకౌంట్ డేటా, పలు రకాల లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి డేటా, ఐటి ఉద్యోగుల డేటా, తరచూ విమానయానం చేసే ప్రయాణికుల డేటా అంటూ వర్గీకరణ చేసుకొని ఆన్‌లైన్ మార్కెట్‌లో విక్రయానికి ఉంచారు. ఈ డేటాను ఈ ముఠా నుంచి కొనుగోలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల పలు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఈ ముఠా సభ్యుల వద్ద వాట్సాప్ వాడుతున్న 1.2కోట్ల మంది వివరాలు, వారి రాష్ట్రాలతో సహా ఉండడం విశేషం. దీంతో పాటు ఫేస్‌బుక్ వాడుతున్న 17 లక్షల మంది లాగిన్ ఐపి, పట్టణం, వయస్సు తదితర వివరాలతో కూడిన డేటాను సేకరించారు. ఏకంగా మూడు కోట్ల మంది మొబైల్ వినియోగదారుల డేటాను సైతం సేకరించి విక్రయానికి ఉంచారు. డేటా విక్రయం కోసం ప్రధానంగా వీరు డేటా మార్ట్ ఇన్ఫోటెక్, గ్లోబల్ డేటా అర్ట్స్, ఎంఎస్ డిజిటల్ గ్రో పేరుతో కార్యకలాపాలు సాగించారు. వీరి వద్ద నుంచి వివిధ రంగాలకు చెందిన వారి డేటాను కొనుగోలు చేస్తున్న సైబర్ నేరగాళ్ల సులభంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఈ విషయమై ద ృష్టి సారించిన సైబరాబాద్ పోలీసులు ఈ ముఠా గుట్టురట్టు చేసి 6గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి డేటాను స్వాదీనం చేసుకోవడంతో పాటు 12సెల్‌ఫోన్లు, 3ల్యాప్‌టాప్‌లు, 2సిపియులను స్వాధీనం చేసుకున్నారు.

# టిడిపి అనూహ్య విజయం

≫ ఆంతరాత్మ ప్రభోదంతో ఓటు వేస్తామని వెల్లడి చేయడంతో చివరి క్షణంలో వ్యూహాత్మకంగా పంచుమర్తి అనురాధను అభ్యర్థిగా రంగంలో నిలిపింది. అధికార పార్టీ ఏడు స్థానాలకు తన అభ్యర్థులకు 22 చొప్పున జోట్లు కేటాయించింది.దాదాపు 154 ఓట్లును పంపిణీ చేసింది.టీడీపీ తన అభ్యర్థికి 23 ఓట్లు వేయాలని విప్ జారీ చేసింది. క్రాసింగ్ జరిగిందా,విప్ జారీతో సభ్యులు సర్దుకున్నారోగాని ఆ పార్టీ 23 ఓట్లు లాటు పడి మొదటి ప్రాధాన్యతా ఓట్లులు పడ్డాయి,ఆమె విజయం సునాయాసమైంది.వైకాంగ్రెస్ సభ్యులు సూర్యనారాయణరాజు, పోతుల సునీత, మర్రి రాజశేఖర్, ఏసురత్నం,బొమ్మి ఇశ్రాయిల 22 చొప్పున మొదటి ప్రాధాన్యత ఓట్లు గెలిచారు.కోలా గురునాధం.ఇటీవలే టీడీపీ నుంచి జయమంగళకు 21 ఓట్లు వచ్చాయి.రెండవ ప్రాధాన్యత ఓట్లులో కోలా గురునాధం గెలిచారు.టీడీపీ అదనంగా పడిన ఓట్లును ఎవ్వరు వేసారనదే ప్రశ్నార్ధకంగా మారింది.

ఆ పార్టీ అదనంగా వచ్చిన నాలుగు అదనపు ఓట్లులో రెండు కోటంరెడ్డి శ్రీదర్‌రెడ్డి,ఆనం రామనారాయణరెడ్డిదనే అంశం బహిరంగ రహస్యం కాగా మిగతా ఇద్దరిలో గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన ఉండవల్లి శ్రీదేవి,ఎన్టీఆర్ / కృష్ణాజిల్లాలకు చెందిన శాసనసభ్యులదో ఒకరిది భావిస్తున్నారు.వీరి ఓట్లు మొదటి 50 ఓట్లు లెక్కింపు సందర్భంలోనే పంచుమర్తి శ్రీదేవికి ఆరు ఓట్లు వచ్చాయి.అవి రౌండ్‌రౌండ్‌కు పెరిగాయి,ఆయా రౌండ్ల లెక్కింపు పరిధిలో వైకాంగ్రెస్ అభ్యర్థులకు రెండవ ప్రాధాన్యత ఓట్లు, పంచుమర్తికి మొదటి ప్రాధాన్యత ఓట్లు రావడం అనుమానాలకు తావిస్తోందని వైకాంగ్రెస్ నాయకులు అంటున్నారు. ఈ ఫలితాలు ఇటీవలే మూడు గ్రాడ్యుయేట్ సీట్లు కొల్పోయిన వైకాఇగ్రెస్‌కు పెద్ద దెబ్బగా పరిణమించింది.నిజానికి ఆ పార్టీ బలానికి మించిన స్ధానాలకు పోటీ చేసి ఒక సీటును కొల్పోయినా ఈ ప్రభావం తాజా రాజకీయాలపై పడే అవకాశం ఉంది.ఈ ఎన్నికల ఫలితాలు వైకాంగ్రెస్ కొంత నిరాశపర్చినా రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ క్యాడర్ విజయోత్సవాలు చేస్తోంది.టీడీపీ అయితే సరే సంబరాలు అంబరాలను అంటుతున్నాయి.

# మంత్రి కెటిఆర్ లీగల్ నోటీసులు

≫ కమిషన్‌కు స్వయం ప్రతిపత్తి ఉంటుందన్న విషయం కూడా అవగాహన లేకుండా ఈ అంశంలోకి ప్రభుత్వాన్ని లాగడం తన అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. స్వతంత్రంగా పరీక్షల నిర్వహణ, ఉద్యోగాల భర్తీ ప్రక్రియ చేపట్టాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వంతో సంబంధం లేకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవస్థ ఏర్పాటయిందన్నారు. అయితే ఈ వాస్తవాలు అన్నింటిని పక్కనపెట్టి ఈ మొత్తం వ్యవహారం ప్రభుత్వపరిధిలో జరుగుతున్న అంశంగా చిత్రీకరించే దుర్మార్గపూరిత కుట్రలకు బండి సంజయ్, రేవంత్‌లు తెరలేపారన్నారు. ప్రభుత్వాల పరిపాలన వ్యవహారాల పట్ల కనీస ఇంగిత జ్ఞానం లేకుండా అవాక్కులు చెవాక్కులు పేలుతున్నారన్నారు.

బోడిగుండుకు మోకాలికి ముడిపెట్టినట్లు మాట్లాడుతూ టిఎస్‌పిఎస్‌సి వ్యవహారంలో కుట్రపూరితంగా రాజకీయ దురుద్దేశ్యంతోనే పదేపదే తన పేరును లాగేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. బట్టకాల్చి మీదేసే ఇలాంటి చిల్లర ప్రయత్నాలను ఎట్టిపరిస్థితుల్లో సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే వీరు తమ తెలివి తక్కువ ప్రకటనలు, మతిలేని మాటలతో మాటలతో ప్రజల్లో చులకన అయ్యాయని కెటిఆర్ గుర్తుచేశారు. గతంలో కోవిడ్ సందర్భంగా పదివేల కోట్ల వ్యాక్సిన్ కుంభకోణం జరిగిందని, వేలకోట్ల విలువ చేసే నిజాం నగల కోసమే పాత సచివాలయం కూల్చివేస్తున్నారనే తిక్క వ్యాఖ్యలు చేసి రేవంత్‌రెడ్డి నవ్వులపాలయ్యాయన్నారు.

తెలివి తక్కువ తనంలో రేవంతతో పోటి పడి శవాలు, వివాలు, బండి పోతే బండి ఫ్రీ అంటూ బండి సంజయ్ చేసిన అర్ధ రహిత వ్యాఖ్యలు కూడా ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. వీరి వ్యాఖ్యలు, వ్యవహారాల శైలిని గమనించిన తరువాత, వీరిద్దరు మానసిక సంతులనం కోల్పోయారని ప్రజలు భావిస్తున్నారన్నారు. వీరిద్దరి నాయకత్వంలో కాంగ్రెస్, బిజెపిల పరిస్థితి పిచ్చోడి చేతిలో రాయిలా మారిందన్నారు.

టిఎస్‌పిఎస్‌సి అంశంలో కాంగ్రెస్, బిజెపి చేస్తున్న దుష్ప్రచారాల వెనుక మొత్తం ఉద్యోగాల భర్తీ ప్రక్రియనే నిలిపివేయాలనే ఒక భయంకరమైన కుతంత్రం దాగి ఉందని కెటిఆర్ హెచ్చరించారు. గతంలో ఇదే నాయకులు ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వడమే ఒక కుట్రగా అభివర్ణించారని, చదువులు పక్కన పెట్టి తమ రాజకీయాల కోసం యువత కలిసి రావాలని గతంలో చేసిన వ్యాఖ్యలు, వాళ్ల కుటిల మనస్థత్వానికి అద్దం పడుతున్నాయన్నారు. సంబంధం లేని మరణాలను కూడా ఈ వ్యవహారంతో అంటగట్టే, యువత ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా చేసిన వికృత ప్రయత్నాలు విఫలమైనా కూడా వీరికి బుద్ధిరాలేదన్నారు. ఇప్పటికైనా శవాలపైనే చిల్లర ఏరుకునే రాజకీయ రాబందుల మాదిరిగా కాంగ్రెస్, బిజెపిలు మారాయన్నారు.

తలతోక లేకుండా మాట్లాడుతున్నఈ రెండు పార్టీల నేతల పిచ్చి మాటల ఉచ్చులో పడకుండా యువత తమ పోటీ పరీక్ష సన్నద్ధమైన దృష్టిసారించాలని ఈ సందర్భంగా రాష్ట్ర యువతకు కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. టిఎస్‌పస్‌స ఇప్పటికే దిద్దుబాటు చర్యలను ప్రారంభించిందని భవిష్యత్తులో నిర్వహించబోయే పరీక్షలను మరింత కట్టుదిట్టమైన ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించేందుకు సన్నద్దమవుతుందని కెటిఆర్ తెలిపారు. కేవలం రాజకీయాల కోసం జరుగుతున్న దుర్మార్గపూరిత కుట్రలను, ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.

# కెటిఆర్‌ను బర్తరఫ్ చేయాలి

≫ పార్టీని విస్తరించుకోవడంపైనే బిఆర్ఎస్ ప్రభుత్వం దృష్టిపెట్టిందన్నారు. టిఎస్‌పిఎస్‌సి నిరుద్యోగులకు విశ్వాసం కలిగించడంలో ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. పేపర్ లీక్ వ్యవహారంలో పూర్తి బాధ్యత మంత్రి కెటిఆర్‌దే అన్నారు. కెటిఆర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్‌సి పరీక్ష నిర్వహణను ప్రభుత్వం పూర్తిగా అపహాస్యం చేసిందన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజశేఖరరెడ్డి, కెటిఆర్ పిఏ తిరుపతికి పేపర్ లీకేజీలో కీలక భాగస్వామ్యం ఉందని ఆరోపించారు.

వందమందికిపైగా 100 మార్కులు వచ్చాయని, గతంలో తాము చెబితే వారిని విచారించాల్సిందిపోయి సిట్ ద్వారా నోటీసులిచ్చి ప్రభుత్వం మమ్మల్ని భయపెట్టే ప్రయత్నం చేసిందన్నారు. అయినా రాజ్యాంగాన్ని గౌరవిస్తూ అధికారులకు పూర్తి వివరాలు అందించామన్నారు. తమ వద్ద ఉన్న సమాచారాన్ని, వివరాలను సిట్ అధికారి ఏఆర్ శ్రీనివాస్‌కు అందించామన్నారు. పేపర్ లీకేజపై తాను, బండి సంజయ్, మంత్రి కెటిఆర్ ముగ్గురం స్పందించామన్నారు. అయితే సిట్ కాంగ్రెస్, బిజెపి అధ్యక్షులు మాత్రమే నోటీసులు ఇచ్చి కెటిఆర్‌కు నోటీసులు ఇవ్వలేదన్నారు. అంటే తమను భయపెట్టేందుకు అధికారులతో ప్రభుత్వం ఈ పని చేయించినట్లు తెలుస్తోందన్నారు. మంత్రి కెటిఆర్ అధికారులు జనార్ధన్‌రెడ్డి, అనిరామచంద్రన్‌ను విచారణ చేయాల్సిందేనని సిట్ అధికారులకు స్పష్టం చేశామన్నారు. రాజకీయ ఒత్తిడులకు అతీతంగావిచారణ చేయాలని కోరామన్నారు. ఈనెల 24,25న ఉస్మానియా యూనివర్సిటీలో నిరుద్యోగ నిరసన దీక్ష ఉంటుందన్నారు.

25న సాయంత్రం కాకతీయ యూనివర్సిటీలో కూడా నిరసన దీక్షలు ఉంటాయన్నారు. మంత్రి కెటిఆర్‌ను మంత్రి పదవి నుంచి తప్పించి బర్తరఫ్ చేయాలన్నారు. టిఎస్‌పిఎస్‌సి బోర్డును రద్దుచేసి విచారణ చేయడం, పేపర్ లీకేజీపై సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

30లక్షల తెలంగాణ నిరుద్యోగల భవిష్యత్తు ఆంధ్రా వాళ్లే నిర్ణయిస్తున్నారన్నారు. రాష్ట్రం వచ్చినా ఆంధ్రా అధికారుల చేతిలో తాళాలు ఎందుకు ఉన్నాయన్నారు. ఇంత పెద్ద వ్యవస్థకు అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ హోదా ఉన్న ఒక్క తెలంగాణ బిడ్డ లేడా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డల త్యాగాలను కెసిఆర్ అపహాస్యం చేశారాన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల కోసం ఎన్ని అవమానాలైనా, ఎన్నికేసులైనా ఎదుర్కొంటామన్నారు. తెలంగాణ పట్టిన చీడ, పీడ కెసిఆర్ కుటుంబమేనన్నారు. ఆ పీడ, చీడను వదలించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. 30లక్షల మంది ఉసురు ఉప్పెనై కెసిఆర్ కుటుంబాన్ని కప్పేస్తే రోజు దగ్గరలోనే ఉందని తెలిపారు.

సిట్ నోటీసుల నేపథ్యంలో ఆధారాలు సమర్పించడానికి కాంగ్రెస్ నేతలతో కలిసి సిట్ కార్యాలయానికి తన నివాసం నుంచి బయలు దేని రేవంత్ వాహనశ్రేణి నిలువరిచేందుకు పోలీసులు ప్రయత్నించారు. బంజారాహిల్స్ తాజ్ కృష్ణా వద్ద రేవంత్ వాహనం మినహా మిగితా వాహనాలను వెళ్లనీయకుండా ట్రాఫిక్ పోలీసులు అడ్డుకునే ప్రయత్నంచేశారన్నారు అయితే ఆ వాహనాలకు అనుమతి ఇవ్వలేదన్నారు. లిబర్టీ చౌరాస్తాకు చేరుకోగానే, రేవంత్ వాహనం మినహా ఇతర వాహనాలు వెళ్లకూడదని పోలీసులు తేల్చి చెప్పారు. పోలీసులతో కాసేపు రేవంత్‌తో వాగ్వాదానికి దిగారు. ఆ తరువాత కారు దిగి కాంగ్రెస్ శ్రేణులో కలిసి సిట్ కార్యాలయానికిచేరి ఆధారాలను అందించారు.

## SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 439468
2nd Prize Rs.7000/- 28661
3rd Prize Rs.3500/-
04169 19177 23980 30908 41652
47825 51414 60277 77286 84671
4th Prize Rs.200/-
0865 1255 2005 3012 3791 6198 6727
6741 7731 8543
5th Prize Rs.100/-
0234 0242 0904 1164 4056 4238 4599
6612 7328 8254
6th Prize Rs.50/-
0104 1973 3145 4096 6065 7790 9502
0199 2066 3180 4288 6191 7793 9517
0256 2124 3182 4346 6517 7827 9536
0696 2364 3314 4688 6795 8229 9620
0864 2481 3377 4708 6800 8247 9671
0995 2506 3439 4781 6847 8279 9756
1083 2646 3476 4822 6855 8328 9837
1109 2681 3480 5052 6877 8356 9844
1189 2782 3511 5124 7209 8482 9908
1225 2797 3514 5282 7285 8531 9928
1236 2812 3533 5480 7295 9079
1270 2815 3549 5487 7302 9296
1440 2816 3582 5811 7392 9375
1468 3006 3879 5912 7489 9384
1932 3115 3988 5963 7666 9394

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 131826
2nd Prize Rs.7000/- 34532
3rd Prize Rs.3500/-
13240 24018 35390 46614 53775
73584 85831 88761 93195 98212
4th Prize Rs.200/-
1072 2228 3513 4115 4146 4198 4906
7038 7262 9548
5th Prize Rs.100/-
0162 1226 1448 1547 4297 4306 5126
6355 6533 7040
6th Prize Rs.50/-
0002 1626 3484 4863 6548 7561 9225
0079 1714 3528 4979 6556 7678 9243
0232 1839 3549 5168 6794 7865 9301
0311 1977 3557 5269 6839 8222 9471
0425 2064 3607 5394 6867 8306 9693
0590 2223 3688 5401 6871 8396 9721
0638 2386 3814 5511 6875 8419 9750
0737 2396 3820 5557 6992 8474 9770
0904 2668 3828 5596 7111 8496 9870
1024 2737 3942 5627 7259 8602 9982
1103 2964 4283 5660 7311 8629
1210 2967 4362 5720 7369 8787
1247 3158 4533 5736 7488 8876
1351 3313 4547 5853 7517 9059
1393 3459 4646 6177 7558 9171

## ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 722732
2nd Prize Rs.7000/- 06332
3rd Prize Rs.3500/-
08430 09979 13836 20713 24145
37053 44598 82469 95270 97918
4th Prize Rs.200/-
0221 0342 0799 0809 2314 2443 2492
3984 7079 7363
5th Prize Rs.100/-
1415 2191 2375 2962 3437 4722 5593
5953 6925 7774
6th Prize Rs.50/-
0014 1320 2613 4063 5173 7246 8725
0148 1404 2719 4303 5203 7323 9009
0158 1418 2826 4371 5205 7398 9029
0252 1493 3178 4415 5459 7596 9057
0412 1626 3204 4520 5513 7644 9075
0530 1686 3224 4538 5544 7765 9397
0660 1912 3342 4551 5624 8135 9407
0774 1966 3377 4679 5629 8167 9491
0833 2011 3481 4797 5632 8267 9887
0870 2053 3535 4841 5897 8270 9930
0938 2216 3628 4900 6138 8290
1091 2255 3633 4908 6631 8312
1110 2270 3771 5023 6680 8322
1197 2274 3927 5030 7061 8345
1203 2557 3983 5035 7107 8435

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 659137
2nd Prize Rs.7000/- 03653
3rd Prize Rs.3500/-
01673 06193 22781 26907 27096
28943 49705 56069 58713 72432
4th Prize Rs.200/-
1884 4699 5054 6592 6790 7010 7905
8229 8271 8627
5th Prize Rs.100/-
0398 1703 2143 3958 4463 4723 5345
6026 6313 8650
6th Prize Rs.50/-
0000 1575 3331 5029 6811 7733 8674
0031 1849 3340 5205 6836 7770 8827
0222 1889 3520 5259 6840 7811 9104
0275 1913 3559 5260 7011 7846 9204
0454 1921 3587 5398 7028 7939 9248
0624 2165 3735 5659 7107 7993 9370
0725 2279 3784 5865 7158 8102 9709
0873 2351 3995 6029 7289 8110 9778
0898 2454 4023 6128 7323 8125 9791
0903 2498 4070 6181 7425 8146 9925
1040 2959 4071 6202 7452 8175
1144 3078 4373 6442 7534 8346
1281 3084 4412 6516 7570 8385
1517 3139 4575 6633 7603 8559
1539 3320 4735 6708 7629 8614

## THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 317804
2nd Prize Rs.7000/- 59821
3rd Prize Rs.3500/-
15706 23941 31124 37869 69991
75477 84145 84521 90085 90369
4th Prize Rs.200/-
0208 0962 1849 2293 3294 4743 5033
6003 7008 9981
5th Prize Rs.100/-
0098 0839 3171 7406 7623 7660 8237
8429 8859 9047
6th Prize Rs.50/-
0178 1810 3499 4637 5832 7528 8730
0291 1904 3720 4715 6105 7548 8823
0359 1982 3913 4998 6111 7655 8933
0394 2121 3963 5021 6140 7682 9001
0523 2132 3986 5064 6153 7744 9272
0630 2220 4004 5219 6263 7832 9361
0695 2234 4014 5434 6357 8048 9466
0723 2396 4059 5533 6501 8206 9480
0779 2448 4076 5600 6523 8209 9965
0846 2486 4120 5612 6742 8371 9975
1210 2550 4137 5647 6808 8513
1323 2551 4271 5663 6892 8614
1490 3242 4368 5759 7012 8665
1542 3270 4525 5815 7038 8667
1688 3366 4624 5828 7509 8680

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 923981
2nd Prize Rs.7000/- 90559
3rd Prize Rs.3500/-
11841 19459 22007 26609 62662
75851 84323 94559 96989 97020
4th Prize Rs.200/-
0748 0770 1618 1925 6037 6285 6373
6924 7011 9992
5th Prize Rs.100/-
0068 0254 1567 1827 2381 2777 3676
4721 5138 6244
6th Prize Rs.50/-
0069 1510 3698 4528 6171 8333 9513
0286 1590 3709 4568 6667 8401 9613
0300 1691 3713 4589 6675 8416 9631
0338 1847 3716 4657 6926 8449 9671
0390 1993 3733 4946 7112 8673 9769
0576 2365 3999 4963 7188 8685 9810
0809 2411 4038 5028 7190 8699 9880
0873 2417 4103 5070 7214 8936 9881
0897 2489 4109 5343 7413 8965 9931
1056 2499 4151 5351 7637 9101 9984
1146 2719 4379 5514 7779 9134
1209 2908 4387 5656 8110 9152
1409 3064 4421 5702 8248 9203
1424 3509 4453 5792 8255 9207
1494 3611 4510 5980 8316 9466

## NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 761528
2nd Prize Rs.7000/- 16917
3rd Prize Rs.3500/-
04573 14808 15484 19085 23087
25235 58680 62950 70768 85736
4th Prize Rs.200/-
0402 1254 2241 4159 4958 6849 7168
7455 7951 9734
5th Prize Rs.100/-
0194 0700 1117 2145 3915 4176 4719
5176 8245 9763
6th Prize Rs.50/-
0111 1722 2803 4215 6084 7488 8569
0157 2001 2998 4236 6117 7629 8729
0196 2020 3017 4243 6126 7730 8946
0201 2072 3085 4696 6157 7798 9151
0292 2108 3099 4715 6174 7824 9448
0736 2128 3172 4726 6311 7839 9623
0762 2131 3265 4882 6458 7988 9653
0816 2256 3315 4923 6662 8052 9758
1064 2351 3371 5027 6683 8209 9898
1343 2355 3662 5296 6723 8332 9994
1376 2507 3809 5378 6749 8397
1417 2510 3883 5402 6782 8405
1506 2635 4160 5467 6874 8406
1578 2684 4180 5505 7194 8531
1651 2732 4200 5639 7348 8560

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 134753
2nd Prize Rs.7000/- 30072
3rd Prize Rs.3500/-
01382 03450 06134 10491 18278
59609 64449 74802 77599 84432
4th Prize Rs.200/-
0443 1372 1980 2542 2952 4750 5108
6063 6227 7639
5th Prize Rs.100/-
0309 0508 1194 2255 3212 3617 4383
6074 8735 9129
6th Prize Rs.50/-
0188 1651 3487 5511 7125 8139 9447
0197 1691 3524 5664 7163 8187 9450
0372 1768 3608 5934 7204 8263 9569
0444 1818 3640 6273 7304 8431 9624
0457 1858 4292 6275 7346 8459 9650
0478 2299 4336 6393 7432 8484 9690
0804 2468 4364 6415 7513 8498 9760
0808 2548 4440 6485 7557 8535 9808
1010 2698 4471 6496 7562 8597 9858
1128 2984 4566 6648 7603 8647 9943
1140 3015 4700 6694 7657 8758
1207 3147 4846 6733 7759 8818
1402 3367 5453 6925 7984 9022
1410 3452 5456 7022 8025 9216
1546 3459 5466 7092 8087 9316

## KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 236185
2nd Prize Rs.7000/- 58871
3rd Prize Rs.3500/-
01311 04554 17036 64040 67954
73869 78118 78145 92643 96738
4th Prize Rs.200/-
0215 1504 1639 2417 3186 4789 5511
6231 7112 9941
5th Prize Rs.100/-
0273 0738 3146 3559 5411 7281 7820
8058 8227 8731
6th Prize Rs.50/-
0072 1335 3678 4913 6046 7455 8889
0170 1336 3714 4928 6135 7461 8987
0187 1588 3767 4949 6240 7492 8989
0242 1645 3927 4969 6246 7497 9037
0299 1895 3943 5071 6483 7639 9371
0338 2363 3945 5137 6575 7651 9404
0369 2640 4142 5204 6599 7695 9469
0390 2710 4205 5261 6783 7757 9496
0631 3029 4257 5435 6851 7844 9522
0679 3170 4290 5497 6926 8081 9559
0689 3199 4307 5512 7037 8300
0835 3508 4331 5570 7040 8341
0900 3528 4354 5986 7083 8422
1125 3618 4557 5991 7140 8523
1274 3655 4571 6038 7144 8673

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 442937
2nd Prize Rs.7000/- 36229
3rd Prize Rs.3500/-
03088 06364 14575 27573 34258
47794 63523 69718 69739 89894
4th Prize Rs.200/-
0418 1989 2659 3327 3761 3870 5169
5410 6079 6121
5th Prize Rs.100/-
0527 3398 3711 4995 5092 6618 6772
7358 8380 8858
6th Prize Rs.50/-
0047 1139 2771 3488 5726 7260 9126
0148 1298 2785 3513 5760 7429 9168
0168 1306 2984 3631 5832 7500 9265
0176 1430 3104 3707 5892 7502 9353
0462 1449 3121 3724 5917 7521 9510
0571 1785 3206 3864 6098 7653 9627
0606 1851 3263 3943 6208 7730 9647
0628 1894 3278 4119 6288 7855 9667
0648 2209 3284 4200 6360 7858 9854
0672 2231 3305 4233 6421 7877 9969
0828 2262 3324 4394 6429 7892
0902 2350 3333 4640 6443 8226
0927 2428 3438 5116 6556 8306
0939 2524 3445 5170 6968 8558
0955 2661 3482 5202 7071 8823

## SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 672749
2nd Prize Rs.7000/- 68210
3rd Prize Rs.3500/-
13695 14252 24270 35849 38257
46789 63689 71045 88563 90532
4th Prize Rs.200/-
0149 1688 2785 4041 4983 5363 6643
6736 8671 9471
5th Prize Rs.100/-
0559 3153 3226 4134 5027 6047 6762
6912 7181 9454
6th Prize Rs.50/-
0097 2052 3117 4581 5966 7370 9050
0104 2075 3133 4642 6165 7387 9069
0111 2210 3275 4659 6194 7434 9208
0253 2211 3288 4686 6331 7459 9212
0703 2299 3360 4836 6336 7487 9226
0729 2616 3642 4885 6353 7659 9234
0904 2660 3726 5063 6608 7751 9242
1254 2709 3737 5096 6634 7871 9307
1291 2718 3794 5097 6648 8070 9623
1450 2720 3855 5101 6859 8168 9646
1465 2854 4006 5143 6862 8371
1511 2855 4079 5147 7038 8379
1568 2862 4107 5823 7220 8564
1730 2979 4326 5831 7281 8876
1890 3027 4360 5887 7353 8927

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 558694
2nd Prize Rs.7000/- 35768
3rd Prize Rs.3500/-
14784 15458 21468 36892 40647
46964 68854 74567 84682 96805
4th Prize Rs.200/-
0566 0679 2307 2360 3848 5643 6924
7195 8124 8664
5th Prize Rs.100/-
0640 1073 3382 3651 4232 4855 5915
7997 8924 9367
6th Prize Rs.50/-
0102 1836 2916 4306 5883 7492 9620
0199 1865 3066 4533 5887 7661 9748
0411 1991 3126 4676 5927 7743 9803
0517 2152 3260 4720 5951 7764 9805
0521 2189 3684 4787 6061 7769 9834
0748 2242 3692 4860 6187 7890 9843
0902 2256 3719 4873 6281 8107 9928
0947 2286 3760 5110 6330 8218 9929
0999 2353 3828 5114 6332 8237 9943
1251 2474 3861 5134 6594 8483 9952
1311 2554 3942 5442 6687 9128
1361 2644 4002 5494 6702 9315
1561 2665 4143 5588 6736 9330
1630 2828 4150 5736 7126 9507
1667 2879 4248 5848 7473 9523

## వారం - వర్జ్యం

24-3-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరాభాద్ర
తదియ రా.07-22, అశ్వని మ.03-41
వర్జ్యం 11-44 ల 01-18
తిరిగి వర్జ్యం రా.01-19 ల 02-55
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** అనుకోని వార్తలు వింటారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**వృషభం:** మానసికంగా చింతిస్తారు. ముఖ్యమైన పనుల్లో ఆటకాలుంటాయి.

**మిథునం:** వివాదాలకు అవకాశం. సంయమనం పాటించండి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. ప్రతికూలతలున్నా పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** రుణాలు తీరుస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**తుల:** ఖర్చులుంటాయి. మానసికంగా చింతిస్తారు. కుటుంబంలో కలతలు.

**వృశ్చికం:** శుభ కార్యాలకు హాజరవుతారు. మిత్రులతో ఉత్సాహంగా గడుస్తుంది.

**ధనుస్సు:** ధార్మిక చింతన అలవడుతుంది. దంపతుల మధ్య మనస్పర్థలు.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. వృత్తి రంగాల్లో వున్నవారికి శుభ యోగం.

**కుంభం:** ప్రముఖులను సందర్శిస్తారు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మీనం:** వృధా సంచారం చేస్తారు. ఉద్యోగులకు శుభయోగం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# రెండేళ్లు శిక్ష

≫ చేశారు. ఇందులో దొంగలంతా మోడీ ఇంటిపేరుతోనే ఉంటారెందుకో అంటూ రాహుల్ గాంధీ ఓ అనుచిత వ్యాఖ్య చేశారు. ప్రధాని మోడీతో పాటు లలిత్ మోడీ, నీరవ్ మోడీ వారి పేర్లను ఇందులో రాహుల్ ప్రస్తావించారు. ఈ వ్యవహారంపై ఆ తర్వాత రాహుల్‌పై పరువు నష్టం కేసులు నమోదయ్యాయి. వీటిపై సూరత్ కోర్టులో విచారణ జరిగింది. ప్రధాని మోడీపై ఇంటిపేరుతో చేసిన వ్యాఖ్యల వ్యవహారం ద్వారా మోడీ ఇంటిపేరున్న తన పరువుకు నష్టం కలిగించారనే ఆరోపణలతో గుజరాత్ మాజీ మంత్రి, బిజెపి ఎమ్మెల్యే పూర్ణేష్ మోడీ ఫిర్యాదు చేశారు.

రాహుల్‌పై ఐపిసి సెక్షన్ 499, 500 కింద చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, సూరత్ కోర్టుకు ఆధారాలు సమర్పించారు. దీనిపై ఇప్పటికే విచారణ పూర్తి చేసిన సూరత్ కోర్టు, గురు వారం తుది తీర్పు ప్రకటించింది. ఇందులో రాహుల్ గాంధీని దోషిగా నిర్ధారించిన సూరత్ కోర్టు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ హెచ్‌హెచ్ వర్మ ఆయనకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు, రూ.1500 జరిమానా కూడా విధించింది.

మరోవైపు రాహుల్ గాంధీని ఈ కేసులో దోషిగా నిర్ధారించిన సూరత్ కోర్టు, అనంతరం ఆయన అభ్యర్థనపై బెయిల్ మంజూరు చేశారు. దీంతో ఆయనకు తాత్కాలిక ఊరట లభించినట్లయింది. సూరత్ కోర్టు తీర్పుపై రాహుల్ గాంధీ అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించే అవకాశముంది.

# విచారణ 27న

≫ కవిత హాజరైన ప్రతిసారీ ఆమెను అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలో కవిత పిటీషన్‌ను 27న విచారిస్తామని సుప్రీంకోర్టు చెప్పడంతో... ఈలోగా ఆమెను ఈడీ మరోసారి విచారణకు పిలవొచ్చనే చర్చ ప్రారంభమైంది. ఈసారి విచారణకు వస్తే ఆమెను కచ్చితంగా అరెస్ట్ చేస్తారనే ప్రచారం జరుగుతోంది.

ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ శ్రేణుల్లో టెన్షన్ వాతావరణం నెలకొంది. కాగా, సంచలనం కలిగిస్తున్న ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత ఇప్పటికే మూడుసార్లు ఈడీ ఎదుట హాజరైన కవిత వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడమే కాకుండా తన వద్ద ఉన్న 10 ఫోన్లను ఈడీ అధికారులకు అప్పగించారు. కీలక పత్రాలు కూడా సమర్పించారు. అలాగే ఇకపై విచారణను తాను కాకుండా తన తరఫు న్యాయవాది హాజరయ్యే విధంగా అనుమతి ఇవ్వాలని కోరుతూ అందుకు అవసరమైన డాక్యుమెంట్లను కవిత ఈడీ అధికారులకు అందజేశారు.

వార్త

మనిషి తలదాచుకోవడానికి తాటాకైనా, బంగారు రేకయినా ఒకటే.

-సెనెకా

# అప్రమత్తతే పరమౌషధం!

జాగ్రత్తలు తీసుకోవడానికి, భయపడడానికి చాలా వ్యత్యాసంఉంది. జాగ్రత్తల పేరుతో భయపెట్టడం, భయపడడం ఏ మాత్రం సమంజసంకాదు. ఇప్పటికే మూడు దఫాలుగా యావత్ మానవాళి జీవనాన్ని చిన్నాభిన్నం చేసిన కరోనా రక్కసి నాలుగోసారి దాడిచేసే ప్రమాదం పొంచి ఉన్నట్లు సంకేతాలు వెలువడుతున్నాయి. దాన్ని ఎదుర్కొనేందుకు అందరూ సంసిద్ధంగా ఉండాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరికలు జారీచేసింది. దేశంలో కరోనా కేసులు పెరుగుతుండడంతో ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన ఢిల్లీలో అత్యవసర సమావేశం బుధవారం నాడు జరిగింది. గత రెండు రోజుల్లో వెయ్యికిపైగా కేసులు నమోదుకావడం, కరోనా ఉపవేరియంట్‌తోపాటు ఇన్‌ఫ్లుంజియ కేసులు నమోదు అవుతుండడంతో ఆరోగ్యశాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను అప్రమత్తం చేసింది. కొత్తగా 1134 కేసులు నమోదు కావడంతో ప్రస్తుతం భారత్‌లో మొత్తం కేసులు ఏడువేలకుపైగా నమోదయ్యాయి. తాజాగా దేశంలో ఐదు మరణాలు సంభవించాయి. ప్రధానంగా ఛత్తీస్‌గఢ్, ఢిల్లీ, గుజరాత్, మహారాష్ట్ర, కేరళ, తదితర రాష్ట్రాల్లో ఈ వైరస్ మరణాలు చోటుచేసుకుంటున్నాయి. వైరస్ ఉధృతిని కట్టడి చేసేందుకు ఆరోగ్యశాఖ చేపట్టిన విధానాలు, ప్రణాళికపై ప్రధానమంత్రి సమగ్ర నివేదికను తీసుకున్నారు. అయినా వైరస్ పెరుగుతుండడంతో మరింత కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని ఆయా రాష్ట్రాలను అందుకు అనుగుణంగా ముందుగానే హెచ్చరించాలని సూచించారు. మాస్క్‌ధారణ వంటి కొవిడ్ ప్రమాణాలు విధిగా పాటించేటట్లు చర్యలు చేపట్టాలని, అవసరమైన వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని కూడా ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కొన్ని రాష్ట్రాల్లో డెల్టావైరస్ విస్తరిస్తున్నట్లు కూడా సమాచారం. అయితే కరోనా వైరస్ గతంలోలాగా మళ్లీ ప్రమాద ఘంటికలు మోగిస్తే దాన్ని అడ్డుకునేందుకు అవసరమైన సిబ్బంది కానీ, మౌలిక వసతులు కానీ ఇప్పటికీ లేవనేది కాదనలేని వాస్తవం. ఎందుకోఏమోకానీ స్వాతంత్య్ర వచ్చినప్పటి నుంచి వైద్యరంగానికి పాలకులు అవసరం మేరకు నిధులు కేటాయించి, మౌలిక వసతులు కల్పించడంలోనూ విఫలమయ్యారనే చెప్పొచ్చు. రెండోదశ కరోనా వ్యాప్తి చెందినప్పుడు కనీసం ప్రాణవాయువు అందక ఎందరి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయంటే మనవైద్య వ్యవస్థ ఎలాంటి పరిస్థితుల్లో ఉందో చెప్పకనే చెబుతుంది. వైద్యం సంగతి దేవుడెరుగు. కనీసం వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం కూడా పాలకులు విఫలమవుతున్నారు. కరోనా లాంటి వైరస్‌లే కాదు గుండెజబ్బులు, వీటన్నింటికి మించి కేన్సర్‌వ్యాధి రానురాను ప్రజారోగ్యంపై ఊహించని విధంగా దాడిచేస్తున్నది. కరోనా కంటే ఈ కేన్సర్ వల్లనే ఎక్కువమంది మరణిస్తున్నారని వైద్య నిపుణులే అంగీకరిస్తున్నారు. ఇటీవల గుండెజబ్బులు కూడా బాగా పెరిగిపోయాయి. ఇరవై, ముప్పైవయసులో ఉన్న యువకులు కూడా ఈ గుండెపోట్లతో ఎక్కడికక్కడ కూలిపోతున్నారు. సాధారణ ప్రజలకన్నా నిత్యం సిగరెట్లు, బీడీలు, చుట్టా తదితర పొగాకు ఉత్పత్తులను వినియోగించే వారిలోనే కరోనా, కేన్సర్ వ్యాధులు వ్యాప్తిచెంది ప్రాణాలు హరిస్తున్నాయని వైద్యనిపుణులు వివరిస్తున్నారు. కరోనా రాకముందు పొగతాగడం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా ఎనభైలక్షల మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచఆరోగ్య సంస్థ ప్రకటించింది. పొగతాగేవారేకాదు వారు పీల్చివదిలేసిన సిగరెట్ పొగను పీల్చినవారు అధికసంఖ్యలోనే రోగాలబారినపడి మరణిస్తున్నారు. ఇలా పరోక్షంగాదాదాపు పదిలక్షల మందికిపైగా మరణిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కలే వెల్లడిస్తున్నాయి. ఈ పొగాకు ఉత్పత్తులను పూర్తిగా నిషేధించాలని ఏనాటినుంచో ప్రయత్నాలు జరుగుతున్నా అవి కార్యరూపం దాల్చడం లేదు. అలాని ఈ పొగాకు ఉత్పత్తుల నిషేధంవిషయంలో చర్యలు తీసుకోవడం లేదని చెప్పడంలేదు. చట్టాలు చేస్తున్నారు. కానీ వాటి అమలు గురించి పట్టించుకోవడం లేదు. అసలు చట్టాలు చేసేందుకు ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాలవల్ల ఎవరికి నష్టం, మరెవరికి ఉపయోగం, నష్టపోయినవారిని ఎలాఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యాసాధ్యాలు, అసలు ఆ చట్టాన్ని అమలుచేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా తదితర అంశాలు పరిశీలించి చట్టంచేయాలి. బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నిషేధిస్తూ కేంద్రప్రభుత్వంఏనాడో చేసిన చట్టం ఇప్పటికీ అమలుకు నోచుకోలేదనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువమంది ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్లలోపు వయస్సున్నవారిలోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించేఅంశం. 2030 నాటికి యేటా ఇరవైఐదులక్షల మందికిపైగా ఈవ్యసనానికి బలికాకతప్పదని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. సిగరెట్‌పొగలో 4,800ప్రమాదకర విషవాయువులు ఉన్నట్లు గుర్తించారు. ఇవి అనేక రోగాలకు కారణమవుతున్నాయి. దేశంలో మంచినీరు దొరకని ప్రదేశాలున్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు లేవు. యేటా పొగాకు పరిశ్రమ పైకోట్లాది రూపాయలు వ్యాపారం జరుగుతున్నది. పొగాకుపై ఆధారపడి దాదాపు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో నాలుగున్నరకోట్ల మందికిపైగా జీవనం సాగిస్తున్నారు. వారికి ముందుగా ప్రత్యామ్నాయం చూపాలి. అవేమీపట్టించుకోకుండా చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. అంతేకాదు ప్రజల్లో ధూమపానంవల్ల జరిగేనష్టాల గురించి కూడా అవగాహన కల్పించాలి. అలాగే కరోనా, కేన్సర్ లాంటి ప్రాణాంతక వ్యాధుల బారినపడకుండా ప్రజలే స్వచ్ఛందంగా అప్రమత్తంగా ఉండాలి.

నీ ప్రతిమాటను, ప్రతి చర్యను అభినందించేవారు విశ్వసనీయులని భావించకు, నీ లోపాలను అభిమానంతో తెలియచేస్వేవారే నీ అభిమానులని తెలుసుకో.



సోక్రటీస్

మనకు నచ్చినవాళ్లు అన్నిట్లో మంచివాళ్లని, నచ్చనివాళ్లు దేనిలోనూ మంచి వారు కాదని అనుకోవడమే సాధారణంగా అందరం చేసే పొరపాటు.



జార్జిసెవిల్

# ప్రజావాక్కు



## అవగాహన అవసరం

సామాన్యప్రజలు ఇప్పుడు ఎదుర్కొంటున్న అత్యంత సాధారణ సమస్య అప్పుతీసుకోవడం. అప్పు ఇవ్వడం, ప్రామిసరీ నోట్లు వీటిపట్ల ప్రజలకు సరైనఅవగాహన ఉండటంలేదు. గ్యారంటీ, వారంటీ షూరిటీ మొదలైన పదాలను చదువుకున్న వాళ్ళ సైతం అర్థం చేసుకోలేకపోతున్నారు. చిట్‌ఫండ్స్ కంపెనీలతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. మోసపోతున్నారు. కోర్టులు తీర్పులుచిత్రవిచిత్రంగా అనిపిస్తూ ఉన్నాయి. గ్రామాలలో నిరక్షరాస్యులుఎవరివద్దనైనా అప్పుగా ధనం తీసుకుంటే లైసెన్సుడ్ లేఖరి అనే వారిచేత ప్రామిసరీ నోటు రాయించి రెవెన్యూ స్టాంప్ అతికించి తీసుకున్న వ్యక్తి వేలిముద్ర లేదా సంతకం చేసినతర్వాత లైసెన్సుడు లేఖరి చదవగా ఇరుపార్టీలు వినాలి. దస్తూరిగా అందరికి అర్థమయ్యే విధంగా రాయాలి. కానీ అలా జరగడం లేదు. సాక్షాలు పనికొచ్చే విధంగా డబ్బులు ఇచ్చి పుచ్చుకునేసందర్భంలో వీడియోలు తీయడం ఆ వీడియోలను కోర్టులకు ప్రొడ్యూస్ చేయడం లాంటివి వాటిపై సరైన అవగాహన కల్పించాల్సిన బాధ్యత పాలకులది.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

## రైతులను ముంచిన అకాల వర్షాలు

తెలంగాణలో అకాలవర్షాలు మరోసారి రైతులను ముంచాయి. పలు జిల్లాల్లో కురిసిన వర్షాలు రైతులకు నష్టాలు మిగిల్చాయి. గతఖరీఫ్ సీజన్‌లో అకాల వర్షాలతో ధాన్యం తడిచిపోవడంతో అన్నదాతలు నష్టపోయారు. పంటల దిగుబడులుతగ్గిపోవడంతో దిగులుతో ఉన్న రైతులపై రబీ సీజన్‌లో కురుస్తున్న వర్షాలు కంటిమీద కునుకులేకుండా చేశాయి. ఈదురుగాలులతో కూడిన వర్షాలకు కొన్ని చోట్ల భారీ వృక్షాలు నేలకూలాయి. మిర్చి, మామిడి, మొక్కజొన్న వివిధరకాల కూరగాయల పంటలపైఅకాల వర్షాలు తీవ్ర ప్రభావం చూపాయి. ప్రభుత్వం స్పందించి రైతులకు తగిన నష్టపరిహారాన్ని అందించాల్సిన బాధ్యత ఉంది.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

## దళిత సొసైటీలు ఏర్పాటు చేయాలి

డాక్టర్‌బి.ఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవం ఏప్రిల్ 14 పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో దళిత నిరుద్యోగులకు, దళిత యువకులకు ఉపాధి మార్గం, ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి గాను సాంఘిక సంక్షేమ శాఖ, దళిత సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలు వయసు కలిగిన వారిని దళిత సొసైటీలుగా ఏర్పాటు చేయాలి

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

## ఉద్దానం కిడ్నీ సమస్య

గతపాతికేళ్లుగా శ్రీకాకుళం జిల్లా ఉద్దాన ప్రాంతం కిడ్నీ వ్యాధులతో, మరణాలతో సతమతమవుతోంది. ఈ ప్రాంతవాసులు నిత్యంపేదరికంతో పొట్టకూటికోసం దేశవిదేశాలకు వలసపోతున్నారు. కిడ్నీ వ్యాధుల బారిన పడి వేల సంఖ్యలో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. అక్కడ ఏ గ్రామాన్ని పలకరించినా ఏడు సంవత్సరాల వయసు నుండి 60 సంవత్సరాలపైబడిన వారి వరకు స్త్రీ పురుష బేధం లేకుండా నిత్యంకిడ్నీ వ్యాధిగ్రస్తులతో అట్టుడుకిపోతోంది. అటు ఇచ్చాపురంనుండి ఇటు టెక్కలి మండలం వరకు ఉద్దానం గ్రామాలలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. గత 25సంవత్సరాలలో దాదాపు 35వేల మరణాలు సంభవించాయని సర్వేలు చెబుతున్నాయి. ప్రభుత్వం స్పందించి కవిటి, సోంపేట, హరిపురం, పలాస, టెక్కలి, పాలకొండలలో డయాలసిస్‌కేంద్రాలు నెలకొల్పి అక్కడ పూర్తిస్థాయిలో వైద్యులను నియమించాలి. ఈ వ్యాధిబారినపడకుండా తగుచర్యలు తీసుకోవాలి.

-సి.హెచ్.సాయిరుత్విక్, శ్రీకాకుళం

## సజ్జల వ్యాఖ్యలు సరికాదు!

శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గాల్లో పరాజయంతో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేస్తున్న వ్యాఖ్యలు అభ్యంతకరంగా ఉన్నాయి. ఓటమి జీర్ణించుకోలేక, హుందాతనం లోపించి ప్రతిపక్ష నేత చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారంటూ మాట్లాడడం ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న అధికారులకు బురద పూయడమే. దొంగ ఓటర్ల నమోదు నుంచి ఓటింగ్, లెక్కింపు ప్రక్రియలో జోక్యం చేసుకోవడం, గెలుపొందిన అభ్యర్థికి డిక్లరేషన్ ఇవ్వకుండా అడ్డుపడిన వైనం ఆయనవ్యాఖ్యలతో ధృవపడింది. అధికారంలో ఉన్నామా అన్న అనుమానం కలుగుతుందనడమే వారిదుర్బుద్ధికి అధికార దుర్వినియోగానికి సజీవసాక్ష్యం. ఈపోకడలకు తెరదించకపోతే అధికారంలో ఉన్నవారు తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## విద్యార్థులకు రాగిజావ

ఏపిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా విద్యార్థులకురాగిజావ అందించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీసత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ వారి సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లోని అందురు విద్యార్థులకు వారానికి మూడు రోజులు మంగళ, గురు, శనివారాలలో ఉదయం వేళ 10గ్రాములచొప్పున రాగిపిండి, బెల్లంతో తయారు చేసిన 150 మిల్లీలీటర్ల రాగిజావఅందించనున్నారు. విద్యార్థుల హాజరు శాతం కూడా మెరుగవుతుంది.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాటల్లోనే గ్రామాల అభివృద్ధి!

**ప్రజలు వ్యక్తిగత ఆదాయం పెంపుకోసం చూస్తూ సామాజిక ఆస్తుల వృద్ధి నాణ్యతపై పెద్దగా చైతన్యం ప్రదర్శించడం లేదు. బడ్జెట్లో సింహభాగం సంక్షేమానికి వెళుతుండడం వల్ల ప్రభుత్వాలు కూడా సామాజిక అభివృద్ధిపై చాలీచాలని నిధులు వెచ్చిస్తున్నాయి. ఈ అసమగ్రాభివృద్ధి దీర్ఘకాలంలో ప్రజల జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. సుస్థిర, సమగ్ర అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరాలలో పాలకులు అభివృద్ధి పట్ల తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. సంక్షేమం పేరుతో అభివృద్ధికి ఆటంకంకలగకుండా చూడాలి. 5జి యుగంలో కూడా ఇంకా పక్కా రోడ్లు, మురుగు నీటి సదుపాయాలు లేవు అంటే ఇది సమగ్ర అభివృద్ధికాదేమో.**



తండా ప్రభాకర్ గౌడ్

తెలంగాణ ఏర్పాటుకు ముందు ఆ తర్వాత కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న సామాజిక అభివృద్ధిలో సరైన దృష్టి కోణం లోపిస్తున్నది. నేడు ప్రపంచ వ్యాప్తంగా అన్ని రంగాల్లో అభివృద్ధి, పరిశోధన పరుగులు పెడుతోంది. కొత్త ఆవిష్కరణలు నవ్యత, నాణ్యతా ప్రమాణాలు మనదేశంలో కూడా అమల్లోకి వస్తున్నాయి. కమ్యూనికేషన్ల రంగంలో వేగంగా డేటాను సరఫరా చేసే 5జి లేదా ఐదోతరం టెక్నాలజీ 2019లో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో అమలులోకి రాక 2022 అక్టోబర్ 1న మన దేశంలో ప్రారంభించారు. వాహన కాలుష్యాన్ని తగ్గించే బిఎస్6 ప్రమాణాలను, విద్యుత్, ఇంధన పొదుపు కోసం బిఇఇఫైవ్‌స్టార్ రేటింగ్స్, బ్యాంకుల మూలధన ఆస్తుల నాణ్యత పెంపుకోసం బెసిల్-3 ప్రమాణాలు, బంగారు ఆభరణాల నాణ్యత కోసం బిఐఎస్‌హాల్ మార్కులు, పారిశ్రామిక ఉత్పత్తులకు ఐఎస్ఐ ప్రమాణాలు, వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యతకు అగ్‌మార్క్ వంటినాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వాలు ప్రవేశపెట్టి నిర్దిష్టకాలవ్యవధిలో అమలు పరుస్తున్నారు. అదేవిధంగా గృహ వినియోగదారులు వారు నిర్మించుకునే గృహాలను ఆధునిక నాణ్యతా ప్రమాణాల ప్రకారం సకల హంగులతో టెక్నాలజీతో నిర్మించుకుంటున్నారు. గృహాలతోపాటు వినియోగించే అన్నిరకాల వస్తు సేవలలో నాణ్యత, నవ్యతకు పెద్దపీట వేస్తున్నారు. సామాజిక, మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఎటువంటి నాణ్యతా ప్రమాణాలను అమలు చేయడం లేదు. రోడ్లు, గ్రామీణ అంతర్గత రహదారులు, మురుగునీటి పారుదల వ్యర్థాల నిర్వహణ, మంచినీటి సరఫరా, ప్రభుత్వ కార్యాలయాల పాఠశాలల ఆధునీకీకరణ వంటి అంశాలలో ప్రపంచ వ్యాప్తంగా అనుసరిస్తున్న అభివృద్ధి ప్రమాణాలను స్వీకరించి వెనువెంటనే అమలు చేసే ప్రయత్నం ఏది చేయడం లేదు. సామాజిక అభివృద్ధిలో ఈ రకమైన ద్వంద్వ ప్రమాణాలు మనకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకవైపు ప్రైవేట్ రంగం అభివృద్ధిలో ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా ముందుకు వెళుతుండగా ప్రభుత్వం చేసే సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు కాలదోషం పట్టిన పాత తరం ప్రమాణాల ప్రకారం ముందుకు సాగుతూఉన్నాయి. ఇటీవల కాలంలో రోడ్ల నిర్వహణ అభివృద్ధిపట్ల దృష్టి సారించకపోవడం వల్ల ఎక్కడ చూసినా గుంతలు కనిపిస్తున్నాయి. అడుగడుగునా గుంతల వల్ల వాహనాల వేగం తగ్గడం, అధిక ఇంధన వినియోగం, కాలుష్యం, వాహనాల ఫిట్నెస్ దెబ్బతినడం, ప్రయాణికులకు వెన్నెముక, ఎముకల సమస్యలు, ఆర్టీసీ బస్సులకు రిపేర్స్ వ్యయం పెరగడం, రోడ్డు, ప్రమాదాలలో మరణాలు వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. రోడ్ల రిపేరు కొత్త రోడ్ల నిర్మాణం నిరంతరం జరగాల్సిన ప్రక్రియ. కాని నెలలు, సంవత్సరాల పాటు నిర్లక్ష్యం వహించి ఆ తరువాత చేసినా జరగాల్సిన నష్టం అప్పటికే జరిగిపోతోంది. ఇక గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో అంతర్గత



రోడ్ల నిర్మాణం ఏళ్లుగా నిర్లక్ష్యానికి గురవుతుంది. ప్రతి ఇంటి ముందు రోడ్డు మన హక్కు, ఇంటి నిర్మాణ రుసుము చెల్లించి అన్నిరకాల పన్నులు చెల్లిస్తున్నప్పటికీ ఐదు నుండి పది సంవత్సరాల వరకు కూడా ఆ ఇంటి ముందుకు సిమెంటు రోడ్లు పడటం లేదు. నేటికీ కూడా వేల కిలోమీటర్లు మట్టిరోడ్లు ప్రజలకు వానా కాలంలో నరకం చూపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లలో మంచి కాంట్రాక్టర్లు నిర్మించే రోడ్లు నాణ్యతతో ఉంటున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు చేతివాటం ప్రదర్శిస్తున్న సందర్భంలో ఎలాంటినాణ్యతా ప్రమాణాలు పాటించడంలేదు. సిమెంట్ రోడ్ల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు నవీకరించడం లేదు. కొన్ని చోట్ల కనీసం కంకరతో నింపి చదును చేసి పేపర్ కూడా వేయకుండా నేరుగా సిమెంట్ రోడ్లు వేస్తున్నారు. ఒకటి, రెండు సంవత్సరాలలోనే ఈ రోడ్లు కుంగి గుంతలు పడుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం ఒక సమగ్ర సర్వే చేసి రాష్ట్రంలోని గ్రామాలు పట్టణ నగర ప్రాంతాలలో వందశాతం సిసి రోడ్లు నిర్మించడానికి ఎన్నివేల కిలోమీటర్ల రోడ్లు వేయాలి. దీనికి మంచి నాణ్యతా ప్రమాణాల ప్రకారం సిసి రోడ్లు వేయడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా వేసి వచ్చే బడ్జెట్లో నిధులు కేటాయించాలి. ప్రతి సంవత్సరం సిసిరోడ్ల నిర్మాణం కోసం కొత్త నాణ్యతా ప్రమాణాలను విడుదల చేసిఅన్నిచోట్ల దీన్ని పాటించడం తప్పనిసరి చేయాలి. క్రమంగా సిసిరోడ్ల స్థానంలో తారురోడ్లు వేసేలా ప్రణాళిక రూపొందించి అమలు చేయాలి. అక్కడక్కడ సిమెంటు రోడ్లు వేస్తున్నప్పటికీ పారిశుద్ధ్య కాలువల నిర్మాణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. ప్రధాన వీధులలో కూడా డ్రైనేజీ కాలువలు కానరావడం లేదు. అన్ని గ్రామాలు, పట్టణాలలో మురుగునీటిపారుదల కాలువల నిర్మాణానికి ఇప్పుడున్న వేగానికి 20 నుంచి 30 సంవత్సరాలు పడుతుంది. నిర్మించిన కాలువలు కూడా పూడిక తీసేవారు లేక దుర్గంధంతో నిండిపోయి ఉంటున్నాయి. ఆ గ్రామం పట్టణ మురుగునీరు ఎటు వెళ్లాలో నిర్ణయించే ప్రణాళికలు లేవు. కాలువల నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. భూగర్భ మురుగునీటిపారుదలను గ్రామాలలో కూడా ప్రవేశపెట్టి నూరుశాతం గ్రామాలలో డ్రైనేజీ కాలువల నిర్మాణానికి నిధులు కేటాయించాలి. ప్రభుత్వ కార్యాలయాలు ముఖ్యంగా గ్రామమండల జిల్లాస్థాయిలోని కార్యాలయాలు ఆధునికతకు ఆమడదూరంలో ఉంటున్నాయి. ఒకవైపు కార్పొరేట్ కంపెనీలు కార్యాలయాలు ఆధునికరీతిలో నిర్మిస్తూఉండగాప్రభుత్వ కార్యాలయాలు పాతభవనాలు, చెక్కబల్లాలు, కుర్చీలు, పెచ్చులు, ఊడుతున్న స్లాపులు, వాష్‌రూమ్ల కొరత, తదితర అసౌకర్యాలతో కొట్టుమిట్టాడుతున్నాయి. గ్రామీణ రోడ్ల డ్రైనేజీ కాలువల నిర్మాణంలో నగర ప్రాంతాలతో పోలిస్తే అభివృద్ధి అంతరం వివక్షత స్పష్టంగా కనిపిస్తుంది. గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య ఉండే ఈ అభివృద్ధి వివక్షత గ్రామీణులలో నిరాశ నిస్పృహలకు కారణమై వలసలు పెరుగుతుండడం వల్ల నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. అందువల్ల ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రజలు వ్యక్తిగత ఆదాయం పెంపుకోసం చూస్తూ సామాజిక ఆస్తుల వృద్ధి నాణ్యతపై పెద్దగా చైతన్యం ప్రదర్శించడం లేదు. బడ్జెట్లో సింహభాగం సంక్షేమానికి వెళుతుండడం వల్ల ప్రభుత్వాలు కూడా సామాజిక అభివృద్ధిపై చాలీచాలని నిధులు వెచ్చిస్తున్నాయి. ఈ అసమగ్రాభివృద్ధి దీర్ఘకాలంలో ప్రజల జీవన నాణ్యతపై ప్రభావం చూపుతుంది. సుస్థిర, సమగ్ర అభివృద్ధి కోసం వచ్చే సంవత్సరాలలో పాలకులు అభివృద్ధి పట్ల తమ దృష్టి కోణాన్ని మార్చుకోవాలి. సంక్షేమం పేరుతో అభివృద్ధికి ఆటంకంకలగకుండా చూడాలి. 5జి యుగంలో కూడా ఇంకా పక్కా రోడ్లు, మురుగు నీటి సదుపాయాలు లేవు అంటే ఇది సమగ్ర అభివృద్ధికాదేమో. ●

# నీటి వృధాను అరికట్టే మార్గాలేవి?

సి.ప్రతాప్

రాయలసీమ రాళ్ల సీమగా మారిందని, గుక్కెడు నీటి కోసం తపిస్తుంటారని, ఉపాధి లేక గ్రామాలకు గ్రామాలు వలసపోతున్నాయని గత ఇరవై సంవత్సరాలుగా కథనాలు వస్తున్నా దిద్దుబాటు చర్యలు చేపట్టకపోవడం విషాదం. తత్ఫలితంగా రాయలసీమలో అభివృద్ధి అనేది నేతిబీర కాయ చందంగా మారింది. రాయలసీమలో సాగుకే కాకుండా తాగడానికి కూడా మంచినీళ్లు దొరకని గ్రామాలు వేల సంఖ్యలో ఉన్నాయి. దేశానికి స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు అవుతోంది. ప్రతియేటా కృష్ణా, గోదావరి నదుల నుంచి వేలాది టిఎంసిల నీరువృధాగా సముద్రం పాలవుతోంది. కరవు ప్రాంతమైన రాయలసీమ సాగు, తాగునీటి ప్రాజెక్టులు ప్రారంభించి దశాబ్దాలు గడిచిపోతున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ప్రాజెక్టుల పూర్తికి ఒక్క అడుగు కూడా ముందుకుసాగని అధ్వాన్న పరిస్థితి నెలకొంది. నిత్యం కరవు కాటకాలతో అల్లాడే రాయలసీమ జిల్లాల్లోని అనంతపురం, కర్నూలు జిల్లాల పశ్చిమ ప్రాంతాల్లోని పరిస్థితి మరింత అధ్వాన్నంగా ఉంది. అందుకే రాష్ట్రంలో జరిగే రైతుల ఆత్మహత్యలలో అనంతపురం కర్నూలు జిల్లాలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలుస్తాయి. గత వర్షాకాలంలో కృష్ణా నది వరద నీటితోపాటు పెన్నావరద నీరు కూడా (మూడేళ్ల కాలంలో 965 టియంసిలు) సముద్రంపాలు అవుతోందన్న సత్యం కలిచివేస్తోంది. వాతావరణ పరిస్థితులు అంతగా అనుకూలించని నేటి కాలంలో వర్షపు నీటిని వృధా కానివ్వకుండా ఒడిసిపట్టుకొని డ్యాముల ద్వారా నిల్వ చేసుకోవడం అత్యున్నత విధానమని మన శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్నా ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యవైఖరితో ప్రవర్తించడమే విషాదం. వేలాది టియంసిల నీరు సముద్రంపాలు కాకుండా వాటిని ఒడిసిపట్టి నిల్వ చేసుకొనే మినీ జలాశయాలు విరివిగా నిర్మించాలని మూడుదశాబ్దాల క్రితమే మన శాస్త్రవేత్తలు ప్రభుత్వానికి సలహా ఇచ్చారు. అయితే ఇవి ఇప్పటివరకు కార్యాచరణకు నోచుకోలేదు. సకాలంలో చర్యలు తీసుకొని వుంటే రెండేళ్ల కొకసారైనా క్షామపీడిత ప్రాంత ప్రజలు కొద్దిపాటి పంటలు పండించుకొనే అవకాశం లభించేది. ఎప్పుడో కాంగ్రెస్



హయాంలో పెన్నా నదిపై నిర్మించిన మధ్యతరహా జలాశయాలు తప్ప తదుపరి వచ్చిన ప్రభుత్వాలు పెన్నా బేసిన్‌లో కొత్తగాఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించలేదు. ఎగువ మహారాష్ట్ర, కర్ణాటకలో పడే భారీవర్షాలతో తరచూ పెన్నానదిలో వచ్చే వరద నీరు పూర్తిగా నిల్వచేసుకొనే వనరులు నేటికీ లేవు. కర్ణాటక నుండిఅనంతపురం జిల్లాలో ప్రవేశించే పెన్నానది ఆఖరుగా నెల్లూరు జిల్లాలో సముద్రంలో కలుస్తుంది. గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వ గణాంకాలప్రకారం ఈ సంవత్సరం నెల్లూరుజిల్లాలోని సోమశిల జలాశయం నుండి 200 వందల టియంసిలు నీరు సముద్రం పాలైనది. ఈనీరు సముద్రం పాలవకుండా మినిడ్యామ్, రిజర్వాయర్ నిర్మించి ఉంటే ఈ నీటిని నిల్వ చేసుకొని సంవత్సరం పొడవునా ఉపయుక్తంగా ఉండేది. అంతేకాకుండా పెన్నా నదిపై దశాబ్దాల క్రితంనిర్మించిన మూడు నాలుగు జలాశయాలు శిధిలావస్థకు చేరుకున్నా వాటిని ఇప్పటివరకు పటిష్ట పరిచే చర్యలు చేపట్టలేదు. ఈ జలాశయాలకింద మెయిన్ కాలువలు డిస్ట్రిబ్యూటరీలు పరమ అధ్వాన్నంగాఉన్నాయి. రిజర్వాయర్‌లలో కొద్దిపాటి నీళ్లు ఉన్నా పొలాలకు పారుదల సదు పాయంలేదు. వేదవతిపై నిర్మించబడిఉన్న భైరవాణితిప్ప జలాశయంలో రెండు టిఎంసిల నీళ్లు ఉన్నా కాలువలు సరిగాలేవని ఇటీవల రైతులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. నికరజలాల సంగతి అటుంచితే కనీసం వరద జలాలనైనా నిల్వ చేసే జలాశయాలు సీమలో లేవు. శ్రీశైలం జలాశయం నుండి వందలాది టియంసిలు నీరు సాగర్ తదుపరి కృష్ణబ్యారేజీ చేరితుదకు సముద్రంలో కలిసిపోతున్నాయి. అప్పర్ భద్ర ప్రాజెక్టుతో రాయలసీమకు ముప్పుఉందన్నారు. కర్ణాటకలో నిర్మించ నున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించడం రాయలసీమ నీటివనరులకు తీవ్ర ముప్పు తెచ్చిపెడుతోంది. కర్ణాటకలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు రెండు రాష్ట్రాల్లోని కరవు ప్రాంతాలమధ్య వైషమ్యాలు సృష్టించడానికి కేంద్రం సిద్ధమవడం బాధాకరం. నిత్యంకరవుకు గురవుతున్న రాయలసీమ ప్రజలకుకొంతమేరకైనా సాగు, తాగునీరు అందించే తుంగభద్ర ప్రాజెక్టుపైన నిర్మించే అప్పర్ భద్రతో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం ఇప్పుడు పొంచిఉంది. వరదరోజుల్లో నీటిని నిల్వచేయడానికి అనుగుణంగా రిజర్వాయర్ల సామర్థ్యం పెంచడంతోపాటు కొత్త రిజర్వాయర్లు మరికొన్ని నిర్మించడానికి రూపకల్పన చేయాల్సిఉంది. అప్పుడే హంద్రీనీవా సాగు, తాగునీటి ప్రాజెక్టునిర్మాణం కరవు పీడిత రాయలసీమ ప్రయోజనాలను సఫలీకృతం చేయగలదు. ●

# క్షయపట్ల అవగాహన అవసరం

రామకిష్టయ్య సంగనభట్ల

ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న నిర్వహిస్తారు. భయంకరమైన అంటువ్యాధైన టిబి(క్షయ) దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరిని సోకుతున్నదని, ప్రతిరోజు వెయ్యి మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962 నుండి క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. 1882 మార్చి 24న డా.రాబర్ట్‌కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను మొదటిసారిగా కొనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్‌కోచ్ క్షయవ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 120 సంవత్సరాలు కావస్తున్నాయి. ఐరోపాలో క్షయ బ్యాక్టీరియా ఏడువేల ఏళ్లక్రితమే మనుగడ సాగించినట్లు, అత్యంత ప్రాచీన క్షయ కేసులు ఏడువేలఏళ్ల క్రితమే ఉన్నట్లు స్టైగెడ్ విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధకులు మురియెల్ మాసన్ పరిశోధనలో వెల్లడైంది. హైపర్ ట్రోఫిక్ పల్మనరీఅస్టియోపతి (హెచ్‌పీవో) అనే వ్యాధికి వేల సంవత్సరాల క్రితం క్షయ కారణమనీ, పురావస్తురికార్డుల్లో నమోదైన వివరాల ప్రకారం గుర్తించారు. ఈ అధ్యయనంలో భాగంగా పరిశోధకులు దక్షిణహంగరీలో ఏడువేల సంవత్సరాల క్రితంనాటి ప్రదేశంలో 71 మానవ అస్తిపంజరాలను పరీక్షించారు. వీటి ఆధారంగా ఇన్ఫెక్షన్లు, జీవక్రియ సంబంధ వ్యాధులకు సంబంధించి పలు కేసులను గుర్తించారు. కొన్ని అస్తిపంజరాల్లో హెచ్‌పివోకు సంబంధించిన సంకేతాలు కూడా గుర్తించడంతో క్షయ అప్పట్లోనే ఉన్నట్లు భావిస్తున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రపంచంలో మూడొంతుల మంది క్షయ వ్యాధిగ్రస్తులు భారతదేశంలోనే ఉన్నారు. టిబి కారణంగా ఇండియాలో యేటా 4,80,000 మరణాలు సంభవిస్తున్నాయి. భారత ప్రభుత్వగణాంకాల ప్రకారం క్షయ కారణంగా దేశంలో రోజుకీ 1,300 మంది చనిపోతున్నారు. గత 50 ఏళ్లుగా టిబిని నివారించేందుకు ఇండియా పోరాటం చేస్తున్నప్పటికీ అది అంతం కావడం లేదు. అందుకే ఇప్పటికీ దీన్ని 'సైలెంట్ కిల్లర్' అని పిలుస్తున్నారు. క్షయ అనగానే దగ్గు గుర్తుకురావడం సహజం. తద్వారా కేవలం ఊపిరితిత్తులకు మాత్రమే క్షయ వ్యాధి కలుగుతుందని అనేక మంది భావిస్తుంటారు. కానీ క్షయవ్యాధి అనేది శరీరంలో ఏ భాగానికైనా రావొచ్చు. చర్మం, గర్భాశయం మొదలైనవి. అదే విధంగా మెదడుకు కూడా క్షయవ్యాధి సోకుతుంది. తద్వారా మెదడులోని రక్తనాళాలు వాపునకు గురవడం జరుగుతుంది. దీనిని మేనింజైటిస్ క్షయవ్యాధిగా కూడా పిలుస్తారు. క్షయరోగాన్ని ఒకప్పుడు ప్రాణాంతకమైన వ్యాధిగా పరిగణించేవారు. కానీక్రమేపీ దాన్ని నిరోధించడం, నివారించడం మొదలైంది. మైకో బ్యాక్టీరియా క్షయ అనే బ్యాక్టీరియా వల్ల క్షయవ్యాధి వస్తుంది. ఇది సాధారణంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే ఇది శరీరంలోని ఏదైనా అవయవానికి కలిగి ఉంటుంది. క్షయ అనేది నయం చేయగల, నివారించగల వ్యాధి. ఊపిరితిత్తుల టిబి, దగ్గు, తుమ్ము




లేదా బిందువుల ద్వారా ఉమ్మివేసినప్పుడు ఇది వ్యక్తి నుండిమరో వ్యక్తికి గాలి ద్వారా వ్యాపిస్తుంది. టిబి ఉన్న వ్యక్తి దగ్గు, నిరీక్షణ, హిమోప్టిసిస్, జ్వరం, రాత్రిచెమటలు, ఆకలి లేకపోవడం లేదా రెండు వారాల కన్నా ఎక్కువ బరువు తగ్గడం వంటి లక్షణాలను కలిగి ఉంటుంది. క్షయవ్యాధి నిర్ధారణ, చికిత్స పూర్తిగా ఉచితం. జాతీయ టిబి ఎలిమినేషన్ ప్రోగ్రామర్ చేత సమన్వయం చేయబడుతుంది. మెదడు క్షయవ్యాధి కారకాలు ప్రధానంగా ఎక్కువ మద్యం సేవించడం, ఎయిడ్స్, రోగ నిరోధకశక్తి తక్కువగా ఉండడం, డయాబిటిస్ మెల్లిటస్ తదితరాలు కారకాలుగా ఉంటాయి. సాధారణంగా ఎక్స్‌రే, గళ్ల పరీక్షలతో 60శాతం నుంచి 70 శాతం కేసుల్లో టిబి అని నిర్ధారించవచ్చు. వీటితో నిర్ధారణ కాకపోతే అప్పుడు సెరోలజీ, పీసీఆర్, మాంలో వంటి పరీక్షలు చేయించాల్సి ఉంటుంది. ఇవేగాక అవసరాన్ని బట్టి సిటిస్కాన్, టోన్స్కాన్, బయాప్సీవంటి పరీక్షలు చేయించాలి. మొదట క్షయ వ్యాధిని తగ్గించుకునే చికిత్సలో ప్రధాన భాగం ఆహార ప్రణాళికలలో మార్పులు చేయడమే. శరీరంలో రోగ నిరోధక శక్తితత్వాలు పెరిగే కొలదీ, రోగాన్ని ఎదుర్కొనే శక్తిని శరీరం పొందగలదు. కావున ఈ వ్యాధికి గురైన వారు తమ ఆహార ప్రణాళికలో తాజా పండ్లు, కాయగూరలు, ఆరోగ్యకర ప్రోటీన్ నిల్వలు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు డైటీషియన్ సలహా మేరకు తీసుకొనవలసి ఉంటుంది. తద్వారా త్వరగా కోలుకునే అవకాశం ఉన్నది. మెనింజెటిస్ క్షయవ్యాధి సమస్యలు అత్యంత జఠిలంగా ఉంటాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాంతకం కూడా కావొచ్చు. చికిత్స సమయంలో ముఖ్యంగా పండ్లనే ఎక్కువ తీసుకోవలసి ఉంటుంది. చికిత్స పూర్తయిన తర్వాత డాక్టర్ సలహా మేరకు పాలను కూడా తీసుకొనవచ్చు. పాలలో అత్యధిక మోతాదులో కాల్షియం నిల్వలు ఉంటాయి. కావున మెదడు క్షయవ్యాధికి గురైన వారికి మంచి ఆహారంగా సూచించబడుతుంది. క్షయవ్యాధి ఉన్న రోగి దగ్గినప్పుడు క్షయక్రిములు గాలి ద్వారా వ్యాపిస్తాయి. క్షయవ్యాధిగ్రస్తుడు దగ్గినప్పుడు అతని ఊపిరితిత్తుల నుండి వచ్చే కఫం ద్వారా ఈ బ్యాక్టీరియా గాలిలో చేరి దగ్గరలో ఉన్న ఆరోగ్యవంతమైన మనిషి పీల్చే గాలితోపాటు అతని ఊపిరితిత్తులోనికి ప్రవేశించి జబ్బుకు పునాది వేస్తుంది. కనుక వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రత, ఇళ్లలో గాలి, వెలుతురు మొదలైనవి బాగా ఉండేలా చూసుకోవాలి. దగ్గినప్పుడు తుమ్మినప్పుడు చేతిరుమాలు అడ్డంగా పెట్టుకోవాలి. ఎక్కడపడితే అక్కడ ఉమ్మేయకూడదు. ఉమ్మివేయడానికి మూత ఉన్న కప్పు ఉపయోగించాలి. మంచి పోషకాహారం తీసుకొని వ్యాధి నిరోధక శక్తిని పెంపొందింప చేసుకోవాలి. 2025 నాటికి టిబిని అరికట్టడం లక్ష్యంగా చికిత్స మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. దీర్ఘకాలిక సీక్వెల్ ప్రారంభ రోగ నిర్ధారణ, చికిత్స ద్వారా నివారించవచ్చు. క్షయవ్యాధి చికిత్స, వైద్యసేవలు, ప్రాథమిక ఆరోగ్య కార్యక్రమాలలో భాగంగా ఆరోగ్య కేంద్రాలలోనే అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం రివైజ్డ్ టి.బి కంట్రోలు ప్రోగ్రామ్‌నుప్రభుత్వం అమలు పరుస్తోంది. క్రమం తప్పకుండా పూర్తి మోతాదులో మందులు వేసుకున్నట్లయితే క్షయవ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చు. క్షయరోగి క్రమం తప్పకుండా ఆపకుండా కనీసం ఆరునెలలపాటు మందులు వేసుకొనవలసి ఉంటుంది. కొంత మంది రోగులకు ఒక సంవత్సరం పాటు మందులు ఇవ్వవలసి ఉంటుంది. వైద్యులను సంప్రదించిన తరువాతనే వారి సలహా మేరకు మాత్రమే మందులు వేసుకొనడం ఆపివేయాలి. ●

# క్వాడ్, ఆకస్ పేరుతో కూటములు

## ప్రచ్ఛన్న యుద్ధాన్ని తలపిస్తున్నాయి : పుతిన్, జిన్‌పింగ్

**మాస్కో, మార్చి 23:** ఆసియా..పసిఫిక్ ప్రాంతంలో అమెరికా, నాటోలు క్వాడ్,ఆకస్ పేరుతో కొత్త కూటములను కట్టడం ప్రచ్ఛన్న యుద్ధాన్ని(కోల్డ్ వార్‌ను) తలపిస్తోందని, ఆ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భంగం కలిగిస్తోందని పుతిన్, జిన్‌పింగ్‌లు మాస్కోలో విడుదల చేసిన సంయుక్త



ప్రకటనలో పేర్కొన్నారు. క్వాడ్‌లో అమెరికా,ఆస్ట్రేలియా, జపాన్‌తోపాటు భారత్ కూడా ఉండగా..ఆకస్‌లో అమెరికా, ఆస్ట్రేలియా, యుకె భాగస్వామ్య దేశాలన్నది గమనార్హం. అమెరికా వ్యూహానికి ప్రతిగా స్వేచ్ఛాయుత, సమ్మిళిత భద్రతా వ్యవస్థను నిర్మిస్తామని ఇరువురు నేతలు ఉద్ఘాటించారు. కొత్త శకానికి రష్యా, చైనాలు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందాన్ని, ఆర్థిక సహకార వృద్ధి ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పుతిన్, జిన్‌పింగ్‌లు పేర్కొన్నారు.

మరోవైపు రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య శాంతికి మధ్య వర్తిత్వం వహిస్తానని జిన్‌పింగ్ ప్రకటించగా..అందులో లొసుగులున్నాయని అమెరికా విమర్శించింది. చైనా, రష్యాలు 2030 వరకు ఆర్థిక సహకార వృద్ధికి కుదుర్చుకున్న ఒప్పందం కింద 16,500 కోట్ల డాలర్ల వ్యయంతో 80 ముఖ్యమైన ద్వైపాక్షిక ప్రాజెక్టులు చేపడ్తాయి. 2030 వరకెల్లా చైనాకు రష్యా 9800 కోట్ల ఘనపు మీటర్ల సహజ వాయువును 10 కోట్ల టన్నుల ఎల్ఎన్‌జిని సరఫరా చేస్తుంది. 2022లో రెండు దేశాల వాణిజ్యం రికార్డు స్థాయిలో 19,027 కోట్ల డాలర్లకు చేరింది.

అమెరికాను ఎదుర్కోవడానికి పుతిన్ ఉపయోగపడ్తారని చైనా అధ్యక్షుడు ఆశిస్తున్నట్టుగా ఉన్నదని అమెరికా జాతీయ భద్రతా మండలి సమన్వయకర్త జాన్‌కర్బీ వ్యాఖ్యానించారు.

జిన్‌పింగ్ రష్యా పర్యటనను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆ రెండు దేశాలు దగ్గరవుతున్నా, ఇంకా కూటమి కట్టలేదని, కేవలం అవకాశవాద పొత్తును ఏర్పరచుకున్నాయని కర్బీ అన్నారు. ప్రపంచంలో మిత్రులను పోగొట్టుకున్న పుతిన్..చైనా అధ్యక్షుడి వల్ల ఏదో ఒరుగుతుందని ఆశిస్తున్నారని కర్బీ విమర్శించారు.

రష్యా, ఉక్రెయిన్‌లు కాల్పులు విరమించి శాంతి చర్చలు ప్రారంభించాలని, అందుకు తాను మధ్యవర్తిత్వం వహిస్తానని జిన్‌పింగ్ అన్నారు. అయితే, జిన్‌పింగ్ ఇంతవరకు ఉక్రెయిన్‌పై రష్యా దాడుల్ని ఖండించలేదని, రష్యా నుంచి చమురు, గ్యాస్ కొంటూనే ఉన్నారని, అలాంటపుడు ఆయన నిష్పాక్షిక మధ్యవర్తిత్వం ఎలా వహించగలరని కర్బీ ప్రశ్నించారు.



## రూ.కోటి జరిమానాలు వసూలుచేసిన రైల్వే టిటిఇ

**న్యూఢిల్లీ, మార్చి 23:** ప్రయాణీకులనుంచి కోటిరూపాయలు జరిమానారూపంలో వసూలు చేసిన మహిళా టిటిఇని రైల్వేమంత్రిత్వశాఖ అభినందించింది. దక్షిణ రైల్వేలోని చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్ రోసాలైన్ ఆరోకియా మేరి టికెట్‌లేకుండాప్రయాణించేవారినుంచి రూ.1.03 కోట్లు వసూలుచేసింది. రైల్వేశాఖలో మొట్ట మొదటిసారిగా ఒక మహిళా టిటిఇ కోటి రూపాయలు వసూలుచేసిందని మంత్రిత్వశాఖ, రైల్వేశాఖ ట్విట్టర్ హ్యాండిల్‌పై ఈ టికెట్ తనిఖీ ఉద్యోగిని ప్రశంసించారు. ప్రయాణీకులనుంచి జరిమానా వసూలు ఫోటోతోపాటు ప్రయాణీకుల టికెట్లు తనిఖీచేస్తున్న ఫోటోలను కూడా ట్వీట్‌లో జతచేసింది. ఈపోస్టు వెంటనే వైరల్ కావడంతో దేశం నలుమూలలనుంచి మేరీకి అభినందనలు వెల్లువలా వచ్చాయి. ఒక ట్విట్టర్‌యూజర్ అయితే భారత్ సూపర్‌పవర్‌ఖు ఇలాంటి సవాళ్లతో పనిచేసే మహిళలే కావాలని అదే స్ఫూర్తితో కొనసాగాలని ట్వీట్‌చేసాడు. మరో యూజర్ అయితే నేను నీ స్నేహితుడిని అయినందుకు ఎంతో గర్విస్తున్నాను. మీ అంకితభావడం, చిత్తశుద్ధి, నిజాయితీయే మిమ్మల్ని ఈస్థాయికి చేర్చిందని అభినందించాడు. రైల్వే టిటిఇగా ఆరోకియా మేరీ ఇతర ఉద్యోగులకు స్ఫూర్తిగా నిలిచారని మంత్రిత్వశాఖ అభినందించింది.

## ప్రతిపక్షనేతలే బిజెపి కుట్రలకు బలవుతున్నారు

### రాహుల్‌గాంధీకి శిక్షపై జార్ఖండ్ సిఎం సోరెన్



**రాంచి, మార్చి 23:** దేశంలో బిజెపియేతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఎమ్మెల్యేలేకాకుండా విపక్ష పార్టీల నాయకులు ప్రముఖులు కూడా అధికార బిజెపి చేస్తున్న కుట్రలకు బలి అవుతున్నారని జార్ఖండ్ సిఎం హేమంత్‌సోరెన్ పేర్కొన్నారు. న్యాయవ్యవస్థపై తనకు సంపూర్ణ విశ్వాసం ఉందని చెపుతూనే బిజెపి కుట్రలఫలితమే మోడీ వ్యాఖ్యలపై దాఖలయిన క్రిమినల్ పరువునష్టం కేసు అని ఆయన పేర్కొన్నారు. అయితే కాంగ్రెస్ నాయకునిపై ఈ నిర్ణయాన్ని మాత్రం వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. మోడీ ఇంటిపేరును కించపరిచారన్న వ్యాఖ్యల ఆధారంగా ఈ కేసు దాఖలయినసంగతి తెలిసిందే. న్యాయవ్యవస్థపై నాకు పూర్తి నమ్మకం ఉందని అయినా కూడా రాహుల్‌గాంధీని శిక్షార్హుడిని చేయడం మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. బిజెపి కుట్రల్లో ఎక్కువగా బిజెపియేతర నాయకులు, మంత్రులు ప్రముఖులేనని ఆయన అన్నారు. ధనతంత్రలో ప్రజాసామ్యానికి విలువ ఎక్కడుంటుందని ఆయన ప్రశ్నించారు. ఈ అంశాన్ని జార్ఖండ్ అసెంబ్లీలో కూడా లేవనెత్తినట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసనలతో రెండుసార్లు సభ వాయిదా కూడా పడిందని జార్ఖండ్ సిఎం వెల్లడించారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 1300, మృతి ముగ్గురు

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,99,418

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్23:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1300 కేసులు నమోదయ్యాయి. మృతి ముగ్గురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,99,418కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,60,997 మంది కోలుకోగా 7605 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,816కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,40,479కి చేరగా,79,90,401 మంది వరకు కోలుకున్నారు.1,48,430మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,32,851కి చేరింది.అందులో 67,59,245మంది కోలుకున్నారు. 71,597 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,75,742కి చేరింది.అందులో 40,34,765 మంది కోలుకున్నారు.40,319మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,95,839కి చేరింది. అందులో 35,57,309 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

## జమ్మూకాశ్మీర్‌పై దాడికి రెచ్చగొడుతున్న హిజ్బుల్ ముజాహిదీన్



**న్యూఢిల్లీ, మార్చి 23:** భారతదేశంలో అంతర్భాగమైన జమ్మూకశ్మీరుపై దాడికి పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ప్రతి కుటుంబం మద్దతివ్వాలని హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ రెచ్చగొడుతోంది. ప్రతి కుటుంబం నుంచి కనీసం ఒకరు వచ్చి, ఆయుధం పట్టి, నియంత్రణరేఖ దాటాలని పిలుపునిచ్చింది. ఈ వివరాలను భారతదేశ నిఘా వర్గాలు వెల్లడించాయి. హిజ్బుల్ ముజాహిదీన్, లష్కరే తొయిబా, జైషే మహ్మద్ మనదేశానికి ముప్పుగా పరిణమించిన ప్రధాన ఉగ్రవాద సంస్థలు. ఇవి తమ సామర్థ్యాన్ని మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎక్కువ మందిని నియమించుకుంటూ, ఎక్కువ నిధులను సేకరిస్తున్నాయి. జమ్ముకశ్మీర్‌ను విముక్తి చేయడం కోసం ఇటీవల కోటాలో హిజ్బుల్ ముజాహిదీన్ ఉగ్రవాద సంస్థ సమావేశం జరిగింది. ఆ తర్వాత నుంచి పెద్ద ఎత్తున నిధులను సేకరిస్తోంది. నియంత్రణ రేఖ వెంబడి కార్యకలాపాలను పెంచాలని స్థానిక కమాండర్లకు హిజ్బుల్ ముజాహిదీన్ ఆదేశాలిచ్చింది. గుర్తు తెలియని వ్యక్తులకు దగ్గరగా వెళ్లవద్దని కూడా హెచ్చరించింది. వేసవి కాలం వస్తుండటంతో చొరబాట్లు పెరిగే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరిస్తున్నాయి. ఈ ఉగ్రవాద సంస్థ చీఫ్ సయ్యద్ సలావుద్దీన్‌ను గ్లోబల్ టెర్రరిస్ట్‌గా ప్రకటించారు. అతను పాకిస్తాన్‌లో కానీ, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో కానీ ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ఉగ్రవాద సంస్థ ఇతర ఉగ్రవాద సంస్థలతో కలిసి కూడా పనిచేస్తోంది. సయ్యద్ సలావుద్దీన్ భారత ప్రభుత్వానికి వాంటెడ్ క్రిమినల్.

## టూరిస్ట్ వీసాపై యుఎస్ వెళ్లి ఉద్యోగం వెతుక్కోవచ్చు!

### బి1, బి2 వీసాదారులకు సువర్ణావకాశం

**వాషింగ్టన్, మార్చి 23:** అమెరికాలో ఉద్యోగం చేయాలన్నది చాలా మంది భారతీయ యువతకు ఉండే కల. దీని కోసం నకిలీ ఉద్యోగ ఆఫర్ పత్రాలతో అమెరికాకు వెళ్లి అక్కడ ఉద్యోగం వెతుక్కొనే వారు చాలా మందే ఉన్నారు. కానీ ఇలా దొడ్డిదారిన వెళ్లాల్సిన ఇబ్బంది లేకుండా, రాచమార్గంలో రావచ్చని యుఎస్ సిటిజన్ షిప్ అండ్ ఇమిగ్రేషన్ (యుఎస్ సిఐఎస్) ప్రకటించింది. బిజినెస్ లేదా టూరిస్ట్ వీసాపై అమెరికాకు వచ్చి ఉద్యోగం వెతుక్కోవచ్చని, ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని పేర్కొంది. బి1, బి2 వీసాదారులకు ఈ అవకాశం కల్పించింది. ఇలా బిజినెస్, టూరిస్ట్ వీసాపై వచ్చే వారు అమెరికాలో ఉద్యోగం పొందినట్లయితే, తమ వీసా స్టేటస్‌ను మార్చుకోవాల్సి ఉంటుందని తెలిపింది. ఉద్యోగాల నుంచి తొలగింపునకు గురైన నాన్ ఇమిగ్రెంట్ వర్కర్‌లు (వలసేతర కార్మికులు) 60 రోజుల్లోపు దేశం వీడి పోవడం మినహా మరో ఆప్షన్ లేదని తప్పుగా అర్థం చేసుకున్నట్లు యుఎస్ సిఐఎస్ పేర్కొంది. ఉపాధి రద్దు అయిన నాటి నుంచి ఈ 60 రోజుల కాల పరిమితి వర్తిస్తుందని, ఒకవేళ అర్హత ఉంటే వారు యుఎస్‌లోనే అప్పటి వరకు ఉండొచ్చని తెలిపింది. ఈ కాలంలో నాన్ ఇమిగ్రెంట్ స్టేటస్‌ను మార్చాలంటూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని సూచించింది. కొత్త ఉద్యోగం సంపాదించుకోవచ్చని పేర్కొంది. ఉద్యోగ ధృవీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించింది.

## రూ.1592 కోట్ల లోటుబడ్జెట్‌తో మేఘాలయ

**షిల్లాంగ్, మార్చి 23:** మేఘాలయ వార్షిక బడ్జెట్ 1592 కోట్లతో అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా గురువారం కొత్త బడ్జెట్‌ను ఎలాంటి పన్నులు లేకుండా ప్రవేశపెట్టారు. అంతేకాకుండా రాష్ట్రాన్ని బిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తామని ప్రకటించారు. రాష్ట్ర స్థూలుత్పత్తి 2023:24 సంవత్సరానికిగాను 46,600 కోట్లుగా ఉంది. 11.5శాతం వృద్ధి నమోదుచేస్తుందని అంచనావేసారు. రాష్ట్ర ఆర్థికలోటు 3.42శాతంగా ఉంది. జిడిపిలో అంచనాలకు అనుగుణంగానే ఉందని తెలింది. రాష్ట్ర జిఎస్‌డిపి ప్రస్తుత ఆర్థికసంవత్సరంలో 41,779 కోట్లుగా ఉంది. రాష్ట్రానికి రాబడులు 21,781 కోట్లుగా ఉన్నాయని, రుణాలు 2339 కోట్లు మినహాయిస్తే రాబడులు 19,414 కోట్లుగా ఉంటాయని అంచనావేసారు. అలాగే ప్రభుత్వ వ్యయం 22,022 కోట్లుగా ఉంటుందని వెల్లడించిన ముఖ్యమంత్రి రుణాల చెల్లింపులు 988 కోట్లు మినహాయిస్తే 3140 కోట్లు ప్రభుత్వ వ్యయం పెరిగిందన్నారు. వడ్డీచెల్లింపులకుగాను 1169 కోట్లు, పింఛన్ చెల్లింపులకుగాను 1794 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. 2023:24 సంవత్సరానికిగాను వార్షిక బడ్జెట్ 1592 కోట్లతో ఉంటుందని, జిఎస్‌డిపిలో 3.42 శాతంగా లోటు ఉందని సిఎం సంగ్మా వివరించారు.

## 68.29 కోట్లకు పెరిగిన ప్రపంచ కరోనా కేసులు

### 68.22 లక్షలకు చేరిన వైరస్ మరణాలు

**జెనీవా, మార్చి 23:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఉపవేరియంట్లు, ఇన్‌ఫ్లుయేంజా కేసులు పెరుగుతుండటంతో చిన్నదేశాల్లో మరింత కలవరం వ్యక్తం అవుతోంది. గురువారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 68.29 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.22 లక్షలమంది చనిపోయారు. మరో 40,051 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 65.58 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. యూరోప దేశాల్లో 24.74 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.26 లక్షలమంది చనిపోయారు. మరో 6449 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.30 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.51లక్షల మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగు తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.54 కోట్లమంఇకికరోనాసోకి వారిలో 16.19 లక్షలమందిచనిపోయారు. మరో 7282 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.09 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.10 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.50 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.39 లక్షలమంది చనిపోయారు. మరో 15,539 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.52 లక్షలమందిచనిపోయారు. మరో 10,178 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.ఇ రికవరీలు 6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5,21,105 మందిపరిస్థితి మరింతసీరియస్‌గా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.58,638 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,69,211 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే 1.39 కోట్లమందికి కరోనాసోకి 26,500 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,26,746 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు ఆదేశాల ఆరోగ్యశాఖల నివేదికలు తేటతెల్లంచేస్తున్నాయి.

# వాయనాడు ఎంపికి పదవీ గండం తప్పదా?

## లక్షద్వీప్ ఎంపిలాగే రాహుల్ గాంధీ కూడా!



**న్యూఢిల్లీ, మార్చి 23:** మోడీపేరుతో కించపరిచినందుకుగాను గుజరాత్‌లోని మాజీ ఎమ్మెల్యే మంత్రి అయిన పూర్ణేష్‌మోడీ దాఖలుచేసిన పరువునష్టం కేసులో సూరత్ కోర్టు ఎఐసిసి మాజీ అద్యక్షుడు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు, 1500 జరిమానా విదించిన సంగతి తెలిసిందే.అయితే ఈ శిక్ష ఖరారయినందున రాహుల్ ఎంపి పదవిపై వేటు పడుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తాయి. ప్రధానమంత్రి నరేంద్రమోడీపై ఎన్నికల ప్రచారంలో దొంగల రందరి ఇంటిపేర్లు మోడీగానే ఉంటున్నాయని, లలిత్‌మోడీ, నీరవ్‌మోడీ అంటూ చేసిన వ్యాఖ్యలపై యుపినేత పూర్ణేష్‌మోడీ ఈ కేసును దాఖలుచేసారు. ఇదేవిదంగా గతంలో లక్షద్వీప్ ఎంపి కేసును కూడా ఉదహరిస్తున్నారు. న్యాయ శాఖ పిపి మహ్మద్‌ఫైజల్‌ను హత్యాయత్నం కేసులో దోషిగా తేలడంతో శిక్షను విధించింది. అయితే ఈకేసులో కేరళ హైకోర్టు ఆయనకు ఊరటనివ్వడంతోన్యాయమంత్రిత్వశాఖ ఆయన్ను ఎంపిగా పునర్నియామకం చేసేందుకు సిఫారసుచేసింది. లక్షద్వీప్‌లో ఈ ఎంపి ప్రాథమికంగా శిక్షను ఎదుర్కొన్నారు. వారం రోజుల తర్వాత కేరళ హైకోర్టు ఈ శిక్షను సస్పెండ్‌చేసింది. అలాగే ఆయన లోక్‌సభ ఎంపిగా అనర్హత అనేది కూడా చెల్లదని ఎంపిగానే కొనసాగుతారని సూచించింది. ఈలోపు ఎన్నికల సంఘం ఉప ఎన్నికను కూడా ప్రకటించింది. ఫైజల్ శరద్‌పవార్‌కు చెందిన ఎన్‌సిపి పార్టీనుంచి ప్రాతినిద్యం వహిస్తున్నారు.ఫైజల్ ఎన్నికల సంఘం నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో సవాల్‌చేసారు. దీనితో సుప్రీం ఎన్నికల సంఘం ఉత్తర్వులను రద్దుచేయాలని ఆదేశించింది. ఇపుడు రాహుల్ పరంగా కూడా ఇదే జరుగుతుందా అన్నది చర్చనీయాంశం అయింది. ఆయన కనుక ఈ తీర్పును సవాల్‌చేయనిపక్షంలో ఖచ్చితంగా అనర్హత వేటు ఎదుర్కొనాల్సి ఉంటుంది. ప్రజాప్రాతినిద్య చట్టం కింద ఏ ప్రజాప్రతినిధి అయినా రెండేళ్లకు తక్కువకాని జైలుశిక్షను ఎదుర్కొంటే ఖచ్చితంగా అనర్హత వేటు ఎదుర్కొంటారు. ఈప్రకారం లోక్‌సభ సెక్రటేరియట్ ఇపుడు రాహుల్ గాంధీని సూరత్‌కోర్టు ఉత్తర్వుల ఆధారంగా అనర్హత వేటువేసి వాయనాడు నియోజకవర్గానికి ఖాళీని ప్రకటించే అవకాశం లేకపోలేదు. అయితే తీర్పు వెలువడిన 30 రోజులవరకూ గడువు ఉన్నందున రాహుల్ వైఖరిని పరిశీలించాల్సి ఉంటుంది. నాలుగేళ్లక్రితంజరిగిన క్రిమినల్ పరువునష్టంకేసులో రాహుల్‌కు రెండేళ్ల జైలుశిక్ష, 1500 జరిమానా విధిస్తూ సూరత్‌కోర్టు తీర్పు వెలువరించింది. బిజెపి ఎమ్మెల్యే, గుజరాత్ మాజీమంత్రి పూర్ణేష్‌మోడీ ఈకేసును దాఖలుచేసారు. అయితే వెనువెంటనే రాహుల్‌కు బెయిల్ మంజూరుచేసారు. 30రోజులపాటు శిక్షను సస్పెండ్‌చేసి ఆయన అప్పీలుకు కోర్టు అనుమతించడం గమనార్హం.

అయితే రాహుల్‌గాంధీ కేసును సెషన్స్‌కోర్టు అవసరమైతే మరింత ఉన్నతస్థాయి కోర్టుల్లో అప్పీలుచేస్తామని కాంగ్రెస్‌నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వెల్లడించారు. ఈ కేసులో అనేక తప్పులు కనిపించాయని, ఇలాంటి చర్యలు రాహుల్‌ను ఎంతమాత్రం భయపెట్టబోవన్నారు. ఈ ఉత్తర్వులు దిగువస్థాయి కోర్టులోనివని మేం ఈ తీర్పును సెషన్‌కోర్టు, మరింత ఉన్నతన్యాయస్థానాలకుసైతం తీసుకెళతామని ఆయన స్పష్టంచేసారు. ఖచ్చితంగా రాహుల్ నిర్దోషిగా బయటకు వస్తారన్నారు.

## పార్టీ నిబంధనలు సడలిస్తే ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ చేస్తా

### తమిళనాడు మాజీ ఉప ముఖ్యమంత్రి పన్నీర్‌సెల్వం

**చెన్నై, మార్చి 23:** అన్నాడిఎంకెలో శాశ్వత ప్రధాన కార్యదర్శి జయలలితేనంటూ ఇన్నాళ్లు ప్రకటించిన ఆ పార్టీ బహిష్కృత నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి పనీర్‌సెల్వం మనసు మార్చుకున్నారు. పార్టీ నిబంధనలు సడలిస్తే ఆ పదవికి పోటీ చేస్తానని, అందువల్ల తనకు ఆ అవకాశం కల్పించాలని మద్రాస్ హైకోర్టును అభ్యర్థించారు. అన్నాడిఎంకె ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికలను రద్దుచేయాలని కోరుతూ ఒపిఎస్ మద్దతు ఎమ్మెల్యేలైన మనోజ్ పాండ్యన్, వైద్యలింగం, పార్టీ ప్రముఖుడు జెసిడి ప్రభాకర్ దాఖలు చేసిన పిటిషన్‌పై అంతకుముందు ఒపిఎస్ వర్గం నిర్వహించిన సర్వసభ్యమండలి తీర్మానాలను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కుమరేశ్‌బాబు విచారణ సందర్భంగా ఒపిఎస్ తరఫు న్యాయవాది గురు కృష్ణకుమార్ ఈ మేరకు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన వాదనలు వినిపిస్తూ జయమాత్రమే శాశ్వత ప్రధాన కార్యదర్శి అంటూ గత సర్వసభ్యమండలి సమావేశంలో పార్టీ సమన్వయకర్త, ఉప సమన్వయకర్త సమక్షంలో చేసిన తీర్మానమే శాశ్వతంగా అమలులో ఉంటుందని, అయితే ఆ తీర్మానానికి గండికొట్టేలా మాజీ ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి వర్గీయులు పార్టీ నిబంధనలు తమకు అనుకూలంగా సవరించుకున్నారని చెప్పారు. ఒపిఎస్1977 నుంచి పార్టీ సభ్యత్వం కలిగి ఉన్నారని, పార్టీలో కీలక పదవులు, ఉప ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి పదవులు కూడా చేపట్టారని, అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి జయ మృతి తర్వాత పార్టీలో ద్వంద్వ నాయకత్వం సాగేలా పార్టీ నియమావళిని సవరించి 2021డిసెంబర్ ఆరున సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులు సృష్టించారని గుర్తు చేశారు. ఈ పదవుల్లో ఒపిఎస్, ఇపిఎస్ 2026 వరకు కొనసాగాల్సి ఉందని, అయితే అర్ధాంతరంగా



ఒపిఎస్‌ను పార్టీ నుంచి బహిష్కరించారన్నారు. తాత్కాలిక ప్రధాన కార్యదర్శి పదవిని పొందాలన్న కాంక్షతోనే ఇపిఎస్ వర్గీయులు పార్టీ నిబంధనలను తమకు అనుకూలంగా మార్పులు చేసుకుంటున్నారని తెలిపారు. తాజాగా ప్రధాన కార్యదర్శి పదవి ఎన్నికలు ప్రకటించి, పార్టీ కార్యకర్తలు, సీనియర్ సభ్యుల ప్రమేయం లేకుండా ఆ పదవికి ఎన్నిక జరుగుతుందని కొత్త నిబంధనలు చేశారని వివరించారు. 2021 సర్వసభ్య మండలి నిర్ణయం మేరకు ఒపిఎస్ పార్టీ సమన్వయకర్తగా కొనసాగిల్సి ఉందని, ఆ తర్వాతే పార్టీలో కొత్త పదవులకు ఎన్నికలు జరగాలని పేర్కొన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం కూడా పార్టీ సమన్వయకర్త, ఉప సమన్వయకర్త పదవులను గుర్తించిందని, ప్రధాన కార్యదర్శి పదవిని ఇంకా గుర్తించలేదన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

ఒపిఎస్‌ను పార్టీ నుండి తొలగించే సమయంలోనూ పార్టీ నిబంధనలు అతిక్రమించారని, ముందుగా ఎలాంటి సంజాయిషీ కోరకుండానే అప్రజాస్వామిక పద్ధతిలో బహిష్కరించారని తెలిపారు.

ఈ సందర్భంగా ఇపిఎస్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ సర్వసభ్యమండలికే పార్టీలో సర్వాధికారాలున్నాయని, ఆ మేరకు పార్టీ నిబంధనలు సవరించి సమన్వయక్త, ఉపసమన్వయకర్త పదవుల్ని రద్దు చేశామని వివరించారు.

## ఏప్రిల్ నుంచి అమల్లోకి బిఎస్6 కొత్త నిబంధనలు

**న్యూఢిల్లీ, మార్చి 23:** వాహనాలు విడుదల చేసే కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు రెండేళ్ల క్రితం బిఎస్ 6 ప్రమాణాలను ప్రభుత్వం అమలు చేసింది. తాజాగా కేంద్రం ఏప్రిల్ నుంచి బిఎస్ 6 రెండో దశను అమలు చేయనుంది. బిఎస్ 6 2.0గా పిలిచే ఈ దశలో ఆటోమొబైల్ తయారీ కంపెనీలు రియల్



డ్రైవింగ్ ఎమిషన్ ప్రమాణాలను తప్పక పాటించాలి. వీటిని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి రూపొందించింది. తర్వాత వాటిని బిఎస్ 2, బిఎస్ 3, బిఎస్4గా అప్‌గ్రేడ్ చేస్తూ వచ్చింది. 2020లో కేంద్రం బిఎస్ 6 ప్రమాణాలను ప్రవేశపెట్టింది. వీటి ప్రకారం వాహనాలు విడుదల చేసే కార్బన్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్స్, నైట్రోజన్ ఆక్సైడ్ వంటి ఉద్గారాలు పరిమితిని దాటకూడదు. ఇందులో భాగంగా కార్ల తయారీ కంపెనీలు వాహనాలు విక్రయించే ముందు వాటిని ఉద్గారాల విడుదలను ప్రయోగశాలల్లో పరీక్షించాలి. బిఎస్ 6 ప్రమాణాలకు అనువుగా ఉంటేనే సదరు వాహనాన్ని విక్రయించాలి. ఆర్‌డిఇ ప్రమాణాల ప్రకారం కార్లను తయారు చేయడం ఆటోమొబైల్ సంస్థలకు వ్యయంతో కూడుకున్న వ్యవహారం. దీనివల్ల కంపెనీలు కార్ల ధరలను తప్పక పెంచాల్సిన పరిస్థితి. దాంతో మోడల్, ఫీచర్ల ఆధారంగా కొనుగోలుదారుడు సుమారు రూ.50 వేల నుంచి రూ.1 లక్ష వరకు అధిక ధర చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటికే మెర్సిడెజ్, హ్యుందాయ్, టాటా సంస్థలు బిఎస్ 6 రెండో దశ ప్రమాణాలతో వాహనాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. మరోవైపు డీజిల్ కార్లలో 2.0 లీటర్ల ఇంజిన్, అంతకన్నా తక్కువ సామర్థ్యం కలిగిన వాహనాలకు అధిక ధర కలిగిన ఈ డివైజ్‌లను బిగించడం ఆటోమొబైల్ సంస్థలకు గిట్టుబాటు కాదని మార్కెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అందుకే పలు కంపెనీలు 2.0 లీటర్ల ఇంజిన్ సామర్థ్యం కలిగిన కార్ల విక్రయాలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. ఈ జాబితాలో హోండా, హ్యుందాయ్, రెనాల్ట్, మారుతి సుజుకి, మహీంద్రా కంపెనీల కొన్ని మోడల్స్ ఉన్నాయి. వీటిలో ఎంట్రీ లెవల్ పెట్రోల్ మోడల్స్ కూడా ఉండటం గమనార్హం. ఏయే మోడల్స్ విక్రయాలు నిలిచిపోతాయే దానిపై పూర్తి స్పష్టత రానప్పటికీ మార్కెట్ వర్గాల సమాచారం ప్రకారం కొన్ని ప్రముఖ కంపెనీల మోడల్స్ ప్రస్తుతం అమ్మకాలునిలిచిపోయే ముప్పు ఏర్పడుతోంది.



## కుమారుడి సమాధిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి వెబ్‌సైట్‌కు అనుసంధానం చేసిన తండ్రి

**తిరువనంతపురం, మార్చి 23:** చిన్న వయసులోనే మృతిచెందిన కుమారుడి జ్ఞాపకాలను పదిలంగా ఉంచేందుకు ఓ తండ్రి వినూత్న నిర్ణయం తీసుకున్నారు. సమాధిపై ఓ క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి దానిని కుమారుడి పూర్తి వివరాలున్న వెబ్‌సైట్‌కు అనుసంధానం చేశారు. కేరళలోని త్రిసూర్‌లో జరిగిందీ ఘటన. 26 ఏళ్ల డాక్టర్ ఇవిన్ ఫ్రాన్సిస్‌కు సంగీతంలోను, క్రీడల్లోనూ ప్రావీణ్యం ఉంది. 2021లో ఆయన బ్యాడ్మింటన్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలి మరణించారు. కురియాచిరలోని సెయింట్ జోసెఫ్ చర్చిలో అంత్యక్రియలు నిర్వహించారు. తమ కుమారుడు ఆదర్శ జీవితం గడపడంతో అతడి జ్ఞాపకాలను సజీవంగా ఉంచాలని భావించిన తండ్రి ఫ్రాన్సిస్ ఇవిన్ సమాధిపై క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి దానిని అతడి పూర్తి వివరాలున్న వెబ్‌సైట్‌తో అనుసంధానం చేశారు. ఇవిన్ జీవించి ఉన్నప్పుడు వివరాలన్నింటినీ క్యూఆర్‌కోడ్ రూపంలో భద్రపరిచి ఉంచేవాడని, ఇప్పుడు అతడి విషయంలోనూ అదే చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తన కుమారుడి సమాధిని సందర్శించిన వారికి అతడి పేరు మాత్రమే కాక ఎలా జీవించాలో కూడా తెలియాలన్న ఉద్దేశంతోనే క్యూఆర్‌కోడ్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

## ఎన్నికల నేపథ్యంలో రాజస్థాన్ పార్టీచీఫ్‌ను మార్చిన బిజెపి

### బ్రాహ్మణనేత ఎంపి సిపిజోషి నియామకం



**జైపూర్, మార్చి 23:** రాజస్థాన్‌లో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి కసరత్తులు ముమ్మరంచేసింది. లోక్‌సభ ఎంపి సిపిజోషిని రాజస్థాన్ బిజెపి అద్యక్షుడుగా ప్రకటించింది. రాజస్థాన్‌లో కీలకంగా ఉన్న బ్రాహ్మణుల ఓట్లను రాబట్టుకునేందుకే జోషిని నియమిస్తున్నట్లు ఆపార్టీ సంకేతాలిచ్చింది. రెండు ప్రధాన కులాల్లో సమన్వయం పాటిస్తూ ఈమేరకు బ్రాహ్మిణ్ నేతను నియమించినట్లు తెలుస్తోంది. రాజ్‌పుత్‌లు, జాట్లు రాజస్థాన్‌లో ప్రధానంగా ఓట్లను ప్రభావితం చేస్తారన్నది తెలిసిందే. చితోర్‌ఘర్ ఎంపిగా రెండుపర్యాయాలుగెలిచిన 47 ఏళ్ల సిపిజోషి అత్యంత నిరాడంబరంగా కనిపిస్తారు. ఎన్నికల్లో అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలుపొందిన ప్రతిష్ట ఆయనకు ఉంది. రాజస్థాన్ బిజెపిలోని ఏ వర్గానికి చెందని నేతగా ఆయనకు పేరుంది. ప్రస్తుతం జైపూర్‌లోని అంబర్‌నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఎమ్మెల్యే సతీష్‌పూనియా బిజెపి చీఫ్‌గా వ్యవహరిస్తున్నారు. మాజీ సిఎం వసుంధరరాజేతో పూనియాకు అంతగా సంబంధాలు లేవని అందువల్లనే ఆయన్ను మార్చాల్సి వచ్చిందన్న వార్తలు కూడా వచ్చాయి. వసుంధరరాజేకు రాజస్థాన్‌లో అభిమానగణం ఎక్కువగానే ఉందన్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది చివరిలోగాని వచ్చే ఏడాదికాని రాజస్థాన్ అసెంబ్లీకిఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్‌లో తమ ప్రాభవం మరోసారి నిరూపించుకునేందుకు ఈసారి బిజెపి వ్యూహాలను మారుస్తోంది. అంతేకాకుండా పలు రాష్ట్రాల్లో చీఫ్‌లను కూడా మారుస్తోంది.

కొత్తతరానికి ప్రాధాన్య తని స్తోంది. ఒబిసి ఓట్లను అత్యధికంగా రాబట్టుకునేందుకు ఎమ్మెల్సీ సామ్రాట్‌చౌదరిని బీహార్‌యూనిట్ ఛీఫ్‌గా నియమించింది. రాష్ట్ర మాజీ మంత్రి మన్మోహన్‌సమాల్‌ను ఒడిశా చీఫ్‌గా నియమించింది. ఢిల్లీ వ ర్కింగ్‌ప్రెసిడెంట్ వీరేంద్ర సచ్‌దేవను పదోన్నతి కల్పించి ఢిల్లీ బిజెపి అధ్య క్షుడుగా నియమించింది.

## పంజాబ్, హర్యానాలకు జలవనరులపై హిమాచల్ సుంకం విధింపు

**ఛండీఘర్, మార్చి 23:** హిమాచల్‌ప్రదేశ్ ప్రభుత్వం నదీజలాలపై సుంకం విదించడాన్ని పంజాబ్, హర్యానా అసెంబ్లీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. హైడ్రోపవర్‌ప్రాజెక్టులపై హిమాచల్‌ప్రదేశ్‌ప్రభుత్వం సుంకాలను విధిస్తూ ఆర్డినెన్స్ జారీచేయడంపై ఈ రెండు రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. కేంద్రం వెంటనే ఈ అంశంలో జోక్యంచేసుకుని సుంకాలను ఉపసంహరింపచేయాలని డిమాండ్‌చేసాయి. హిమాచల్‌ప్రభుత్వం మాత్రం తమకు చట్టపరంగా సుంకం విదించే అధికారం ఉందని వాదిస్తోంది. పంజాబ్ జలవనరులశాఖ మంత్రి గుర్మీత్‌సింగ్‌మీత్‌హేయర్ ఈ తీర్మానాన్ని రాష్ట్ర అసెంబ్లీలోప్రవేశపెట్టారు. ఈ సుంకం విధింపువల్ల రాష్ట్రానికి రూ.1200 కోట్ల అదనపు భారం పడుతుందని, ఎక్కువశాతం పంజాబ్‌లోనే ఉన్నందున అధికభారం తమపైనే ఉంటుందని తెలిపారు. అంతర్‌రాష్ట్ర జలవివాదాల చట్టం 1956కు విరుద్ధంగా ఈ సుంకాల విధింపు ఉన్నదని వారు వాదించారు.

హిమాచల్‌ప్రదేశ్ సుంకాలు అక్రమంగా విధిస్తోందని, వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ హర్యానా అసెంబ్లీలోకూడా ముఖ్యమంత్రిమనోహర్‌లాల్ ఖట్టర్ తీర్మానం ప్రతిపాదించి ఆమోదించారు. హర్యానాకు సుంకం విధించాల్సిన అవసరం లేదని హిమాచల్ వెంటనే విత్‌డ్రాచేసుకోవాలని కోరారు.

# నేటి నుంచి ఎస్ఎస్సి విద్యార్థులకు హాల్‌టికెట్లు

## పరీక్షలకు 4,94,616 మంది విద్యార్థులు దరఖాస్తు

### 2,652 పరీక్షా కేంద్రాల ఏర్పాటు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి వార్షిక పరీక్షలకు సంబంధించిన విద్యార్థుల హాల్ టికెట్లను అధికారులు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. విద్యార్థులు నేటి(శుక్రవారం) నుంచి తమ హాల్‌టికెట్లను ఎస్ఎస్సీ బోర్డు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం పాఠశాల విద్య డైరక్టర్ శ్రీదేవసేన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,94,616 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారు. వారి కోసం రాష్ట్రంలో 2652 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎస్ఎస్సీ పరీక్షలు ఏప్రిల్ 3 నుంచి 13వ తేది వరకు జరగనున్న విషయం తెలిసిందే. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3 నుంచి ప్రారంభం కానున్న 10వ తరగతి విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అధికా రులను ఆదేశించారు. వారం రోజుల్లో ఇందుకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, డీఈవోలతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ను నిర్వహించనున్నారు.

# ఇంటర్ పరీక్షల్లో 7 మాల్‌ప్రాక్టీస్ కేసులు

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న విషయం తెలిసిందే. గురువారం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 96.2 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. రాష్ట్రంలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలతోపాటు, సెకండియర్ పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు అవుతున్నాయి. అయితే మొదటి సంవత్సరం పరీక్షల కంటే... ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో ఎక్కువ మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదవుతున్నాయి. గురువారం మొదటి సంవత్సరం గణితం పేపర్-1బి, జువాలజీ పేపర్-1, హిస్టరీ పేపర్-1 పరీక్షలు జరిగాయి. వాటిలో రాష్ట్రవ్యాప్తంగా 7 మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయి. కొమురంభీం అసిఫాబాద్ జిల్లాలో 2, కరీంనగర్ జిల్లాలో2, నల్గొండ జిల్లాలో ఒకటి, మహబూబ్‌నగర్ జిల్లాలో 2 కేసులు నమోదైనట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన మొదటి సంవత్సరం పరీక్షలకు 96.2 శాతం మంది విద్యార్థులు హాజరైనట్టు బోర్డు అధికారులు తెలిపారు. పరీక్షలకు రాష్ట్రంలో 4,09,587 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా వారిలో 3,93,854 మంది హాజరయ్యారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న వారిలో 96.2 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు.



వేద ఉగాది పురస్కారాన్ని డాక్టర్ మైలవరపు శ్రీనివాస్‌రావు, డాక్టర్ మైలవరపు సుబ్బలక్ష్మిలకు అందించిన దృశ్యం

# వంశీ ఉగాది కళాసాహితీ పురస్కారాలు మహాయజ్ఞం

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), మార్చి 23, ప్రభాతవార్త:** వంశీ ఉగాది కళా సాహితీ పురస్కారాలు మహాయజ్ఞం అని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ కె.వి.రమణాచారి అన్నారు. శోభకృత్ నామ సంవత్సర ఉగాది సందర్భంగా వంశీ ఆర్ట్ థియేటర్స్, ఇంటర్నేషనల్, వంశీ కల్చరల్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 'వంశీ-శుభోదయం ఉగాది పురస్కారాలు' ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో నిర్వాహక సంస్థ అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా డాక్టర్ కె.వి.రమణాచారి హాజరై పురస్కారాలను అందించారు. ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్, కిమ్స్ హాస్పిటల్ అధినేత బొల్లినేని కృష్ణయ్య, సీల్‌వెల్ కార్పొరేషన్ సీఎం బండారు సుబ్బారావు, ప్రముఖ సినీదర్శకులు రేలంగి నర్సింహారావు, తిరుమల బ్యాంక్ సిఎండి నంగునూరి చంద్రశేఖర్, నిర్వాహక సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ, కన్వీనర్ ఆర్.ప్రసన్నలక్ష్మి, సంయుక్త కార్యదర్శి సుజారమణ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిరామరాజు ఆధ్వర్యంలో వీణావాదన, తరంగిణి రామరాజు ఆధ్వర్యంలో శాస్త్రీయ సంగీత కచేరి, మైలవరపు శ్రీనివాసరావుచే పంచాంగశ్రవణం జరిగింది. ఇదే కార్యక్రమంలో వేద ఉగాది పురస్కారాన్ని డాక్టర్ మైలవరపు శ్రీనివాస్‌రావు, డాక్టర్ మైలవరపు సుబ్బలక్ష్మిలకు అందించగా యండమూరి వీరేంద్రనాథ్ స్వర్ణపతకాలను ఊహా, సురేంద్ర శీలం, ఉమామహేష్ ఆచాళ్ల, నాగేంద్ర కాశీలు అందుకున్నారు. తరంగిణి రామరాజుచే కర్ణాటక సంగీతం, రూపాకుల నాగేశ్వరిచే భక్తిసంగీతం, వోలేటి రంగమణి, శ్రీరేఖ శిష్యురాలు అనఘదత్త రామరాజుచే కూచిపూడి నృత్యప్రదర్శన అద్భుతంగా సాగింది.

# ఎంసెట్-2023కి 1.39 లక్షల దరఖాస్తులు

## ఏప్రిల్ 10 వరకు కొనసాగనున్న ప్రక్రియ

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఇంజనీరింగ్ కోర్సులతోపాటు.. అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎంసెట్-2023కి దరఖాస్తుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది. ఇప్పటి వరకు 1,39,794 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 3 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు ఎంసెట్-2023కి ఇంజనీరింగ్‌కి 89,418 మంది దరఖాస్తు చేసుకోగా.. అగ్రికల్చర్, పార్మసీకి 50,225 మంది తమ దరఖాస్తులను అప్‌లోడ్ చేసినట్టు ఎంసెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ డీన్ కుమార్ తెలిపారు. ఇంజనీరింగ్‌తోపాటు. అగ్రికల్చర్ ఫార్మసీ పరీక్షలకు రెండింటికి 151 మంది దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు.

# ఇంటర్ విద్యలో పిడి పోస్టులు 100 శాతం డైరెక్ట్ రిక్రూట్‌మెంట్

## ఉత్తర్వులిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇకపై ఇంటర్ విద్యలో ఫిజికల్ డైరక్టర్(పీడీ) పోస్టులను 100 శాతం నేరుగా(డైరక్టరిక్రూట్‌మెంట్) భర్తీ చేపట్టనున్నారు. ఇప్పటి వరకు 90 శాతం పీడీ పోస్టులను డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేసుకునే దానికి బదులుగా 100 శాతం డైరక్ట్ రిక్రూ ట్‌మెంట్ ద్వారా చేపట్టాలని ఇంటర్ విద్య కమిషనర్ పంపిన ప్రతిపాదలను పరిశీలించిన ప్రభుత్వం ఇకపై 100 శాతం పీడీ పోస్టులను డైరక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా చేపట్టాలని నిర్ణయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన సవరణలను చేస్తూ విద్యా శాఖ కార్యదర్శి వాకాటి కరుణ జీఎం ఎంస్ నంబర్ 10ని గురువారం జారీ చేశారు. లైబ్రేరియన్స్ పోస్టులను 50 శాతం డైరక్ట్‌గా.. మరో 50 శాతం పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేస్తారు. వాటిలో సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్, టైపిస్ట్ వారీగా భర్తీ చేయనున్నట్టు ఉత్తర్వులో పేర్కొన్నారు.

# ఎనిమిదేళ్లలో పంట నష్టపోయిన రైతులకు ఎందుకు సాయం చేయలేదు?

## తక్షణమే సమగ్ర పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలి

## సిఎం తీరుపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ ధ్వజం

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త**రాష్ట్రంలో గత ఎనిమిది సంవత్సరాలుగా అకాల వర్షాలతో దెబ్బతిన్న పంట పొలాలను ఏనాడు పట్టించుకోని ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల యేడాది వచ్చే సరికి పంట పొలాలను సందర్శించి రైతుల పట్ల ఎనలేని ప్రేమను ఒలకపోస్తున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ మండిపడ్డారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేల చొప్పున పరిహారం అందిస్తానని ప్రకటించడం కంటితుడుపు చర్య అంటూ మండిపడ్డారు. రైతులకు ఇచ్చే సాయం ఏ మూలకు సరిపోవడం లేదన్నారు. పెట్టుబడి ఖర్చులకు కూడా సరిపోదన్నారు. అయినప్పటికీ అదే గొప్ప సాయంగా కెసిఆర్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షలకుపైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా అన్నారు. ఇదే విషయాన్ని రైతు సంఘాలు, రైతు సంఘాల నేతలు చెబుతున్నారన్నారు. దీనిపై వ్యవసాయ రెవెన్యూ అధికారులు ఎక్కడా క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో పర్యటించి పంట నష్టాన్ని నమోదు చేయలేదన్నారు. సిఎం మాత్రం 2.28లక్షల ఎకరాలలో పంట నష్టంజరిగిందని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విషయంలో రైతు సంఘాల విజ్ఞప్తులను స్వీకరించే ప్రయత్నం చేయకుండా గృహ నిర్బంధాలకే పరిమితం చేయడం బాధకరం అన్నారు. ప్రతిసారి తన చేతగానీ తనాన్ని కేంద్రంపై నెట్టి తప్పించుకోవానుకుంటున్న కెసిఆర్ తెలంగాణాకు ముఖ్యమంత్రి అనే విషయాన్ని మరిచిపోతు న్నారన్నారు. అయినా అన్నీ కేంద్రం ఇచ్చాక ఇక తెలంగాణాకు సిఎంగా ఉండి చేసేదేమిటో కెసిఆర్ ఆలోచించుకోవాలన్నారు ఈ విషయంలో రైతుల పక్షాన పోరాడాల్సిన కమ్యునిస్టు పార్టీలు అధికార పార్టీ భజన చేయడం విచారకరం అన్నారు. ప్రజా సమస్యలు పట్టకుండా ప్రగతిభవన్, ఫాంహౌజ్‌కే పరిమితమైన ముఖ్యమంత్రి కెసిఆర్ అహంకారాన్ని అణచివేసి ధర్నాచౌక్‌కు, రైతుల వద్దకు తీసుకురాగలిగామంటే బిజెపి చేసిన పోరాటల ఫలితమే అన్నారు. ఇకనైనా కెసిఆర్ కేంద్రాన్ని విమర్శించడం మానుకుని రాష్ట్ర రైతాంగాన్ని పూర్తిగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే పంట నష్టంపై సమగ్ర నివేదిక తెప్పించుకోవడంతో పాటు వాస్తవిక నష్టాన్నిన పూర్తిగా అంచనా వేసి పరిహారం అందించాలని బిజెపి తెలంగాణ పక్షాణ డిమాండ్ చేస్తున్నామన్నారు. రాష్ట్ర రైతాంగ దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తక్షణమే సమగ్ర పంట భీమా విధానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.



## పెండింగ్ స్కాలర్‌షిప్స్, రీయింబర్స్‌మెంట్

# తక్షణమే విడుదల చేయాలి

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల స్కాలర్‌షిప్స్, రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని తెలంగాణ ప్రైవేటు జూనియర్ కాలేజీస్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్(టీపీజేఎంఏ) విజ్ఞప్తి చేసింది. గత రెండేళ్లకు సంబంధించి సుమారు రూ. 350 కోట్ల నుంచి రూ. 360 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గౌరి సతీష్ తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంతో పాటు.. 2022-23 విద్యా సంవత్సరంలోనూ స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్‌కు సంబంధించిన టోకెన్లు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు కూడా నిధులను విడుదల చేయలేదని తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరా లను ఆయన గురువారం సంఘం రాష్ట్ర కార్యాలయంలో కేజీ టు పీజీ జేఏసీ నాయకులతోపాటు కలిసి మీడియాకు తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరంలో 86 టోకెన్లు జారీ చేశారని.. వాటిలో రూ. 55 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అలాగే 2022-23 విద్యా సంవత్సరంలో రూ. 226 కోట్ల వరకు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్‌లను ప్రొఫెషనల్. నాన్ ప్రొఫెషనల్స్‌లను వేరు వేరుగా చేపట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు విద్యాసంస్థలను ఏర్పాటు చేసుకొని కొనసాగిస్తు న్నారని తెలిపారు. స్కాలర్‌షిప్స్, రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నప్పటికీ గత 8 సంవత్సరాలుగా ప్రైవేటు జూనియర్, డిగ్రీ కాలేజీలను కొనసాగిస్తున్నట్టు తెలిపారు. గత 8 సంవత్సరాలుగా రాష్ట్రంలో ఫీజులను పెంచలేదని.. కానీ అఫ్లియేషన్ ఫీజులను మాత్రం పెంచుతూ వస్తున్నారని చెప్పారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు రూ. 1940 ఫీజుగా.. డిగ్రీ కోర్సులకు రూ. 5000 నుంచి రూ. 9000 వరకు మాత్రమే ఉన్నాయని తెలిపారు. ఈ ఫీజులను కాలేజీలను కొనసాగించడం కష్టంగా మారిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్‌లు కలగజేసుకొని ఫీజులను పెంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

> **రూ. 350 కోట్ల నుంచి రూ. 360 కోట్లు బకాయిలు**
> **ప్రభుత్వానికి టిపిజెఎంఎ విజ్ఞప్తి**

# పంటల సేకరణలో హాకా

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా వ్యవసాయ ఉత్పత్తులను సేకరించాలని హైదరాబాద్ అగ్రికల్చరల్ కోపరేటివ్ అసోసియేషన్ (హాకా) నిర్ణయించింది. సంస్థ సేవల విస్తరణలో భాగంగా కేంద్రంతో పాటు, వివిధ రాష్ట్రాల ప్రభుత్వ టెండర్లలోనూ పాల్గొనేందుకు అవసరమైన చర్యలు తీసుకోనుంది. ఒప్పందం కుదుర్చుకునే రాష్ట్రాల్లో సివిల్ సప్లయ్ విభాగాలకు రేషన్ బియ్యం, గోధుమలు, శెనగలు, కందిపప్పును తక్కువ ధరకే సరఫరా చేసేందుకు ప్రతిపాదనలు చేసింది.

# రాష్ట్రంలో రెండు నెలలుగా స్తంభించిన పాలన

## బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత రెండు నెలలుగా పాలన స్తలంబించిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవితకు ఈడి నోటీసులు జారీ చేసిన నుంచి రాష్ట్రంలో పాలన జరగడం లేదని ఆరోపించారు. కవిత ఈడి కేసు విషయంలో న్యాయసలహా కోసం ప్రభుత్వం అధికారులను వాడుకుంటోందని అన్నారు. పోలీసులు, న్యాయశాఖ ఉన్నతాధికారులు కవిత, ఈడి సమీక్షా సమావేశంలో పాల్గొంటున్నారని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజీ,పంట నష్టం, నగరంలో కూలుతున్న భవనాల పరిస్థితిని పట్టించుకునే నాథుడే లేదని విమర్శించారు. మంత్రులు అధికారికంగా మీడియా సమా వేశాలు నిర్వహించి రాజకీయ విమర్శలు చేస్తున్నారు. టిఎస్‌పిఎస్‌సి లీకేజీలో రోజుకో విషయంలో బయటకి వస్తుందన్నారు. తవ్వుతున్న కొద్ది పేర్లు బయటకు వస్తున్నాయన్నారు. ఒకటికంటే ఎక్కువ సంఖ్యలో పేపర్లు లీకేజీ జరిగాయన్నారు. టిఎస్‌పిఎస్‌సిలో ఎంత మంది ఔట్‌సోర్సింగ్ ఉద్యో గులు ఉన్నారు. ఆయా ఉద్యోగుల ఏజెన్సీలు ఎవరివి? వీరికి సిఎంకు ఉన్న సం బంధం ఏమిటన్నారు. ఈ విషయాలు సిట్ విచారణ తేల్చాలన్నారు. మం త్రులు రాజీనామా చేసి కవిత కోసం పోరాటంచేయాలని డిమాండ్ చేశారు.

# జాబ్ క్యాలెండర్ లేదు.. కొత్త కొలువుల భర్తీ ఊసే లేదు

**హైదరాబాద్, మార్చి 23 ప్రభాతవార్త:** నిరుద్యోగులను నిలువునా ముంచడమే కాదు, వారి జీవితాలను, వారి కుటుంబాల ఆశలను అంత్యంత కిరాతంగా చిదిమివేసిన మహామోసగాడుగా చరిత్రలో కెసిఆర్ నిలిచిపోయాడని వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రస్తుత ఉన్న పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపరు లీకేజీ, కెసిఆర్ సర్కార్, వీరి కోటరిలో ఉన్న అధికారులు చేస్తున్న అక్రమాల్లో కేవలం సముద్రంలో నీటి బొట్టులాంటివి అన్నారు. జాబ్ క్యాలెండర్లు, ఇక కొలువులే కొలువులు అని సిగ్గులేకుండా పాలాభిషేకాలు చేయించుకున్నారు. యేడాది పోయే, రెండు ఉగాదుల గడిచిపాయే ఎక్కడ ఉద్యోగాలు అంటూ ప్రశ్నించారు. 80వేల ఉద్యోగాలలో ఇప్పటి వరకు నోటిఫికేషన్లు విడుదల అయిందన్నారు. కేవలం 26వేల ఉద్యోగాలకు మాత్రమే. మిగితా 54 వేల ఉద్యోగాలకు ఇంతవరకు నోటిఫికేషన్ లేదన్నారు. అంటే రెండోసారి సిఎం అయిన తరువాత ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా మోసం చేసిన నెంబర్ 1 మోసగాడు సిఎం కెసిఆర్ అన్నారు. బిశ్వాల్ కమిటీ లెక్కల ప్రకారం 1.91 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉందని, మొత్తం ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేయకుండా ఇప్పుడు ఎన్నికలు దగ్గరపడుతుండడంతో 80వేల ఉద్యోగాల భర్తీ అంటూ ఊదరగొడుతున్నాడన్నారు. మన రాష్ట్రం, మన ఉద్యోగం అని చెప్పి 50లక్షల మంది నిరుద్యోగులను మోసం చేశాడన్నారు. తెలంగాణ పేరుతో తొమ్మిది సంవత్సరాలలో ఉద్యోగాలు సంఖ్య అక్షరాల 65వేలు దాటలేదన్నారు. కొత్త జిల్లాలు ఏర్పడిన తరువాత, దాదాపు ప్రభుత్వ శాఖల్లో భర్తీ చేయాల్సిన భర్తీ చేయాల్సికన ఖాళీలు మూడు లక్షలకుపైగా ఉన్నాయన్నారు. వాటి ఊసేలేదని, బిల్డింగ్ కడుతూ టైం పాస్ చేస్తున్నాడన్నారు. బిశ్వాల్ కమిటీ లెక్కల ప్రకారం పేర్కన్న 1.91 ఖాళీలను వెంటనే నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీపై వెంటనే సిబిఐ దర్యాప్తుకు ప్రభుత్వం ఆదేశించాల న్నారు. పారదర్శకంగా దర్యాప్తు చేపట్టి, నేరస్తులను అతిత్వరలో అరెస్టు చేసి చట్టానికి అప్పగించాలన్నారు. దీని వెనుక మంత్రులున్నా, ఎమ్మెల్యేలను ఉన్న వాటిని ఖచ్చితంగా శిక్షించాలని, దీనిపై మనుముందు తీవ్రస్థాయిలో అలుపెరగని పోరాటం సాగించబోతుందని, ప్రతి నిరుద్యోగికి తోడుగా మా పార్టీ ఉంటుందన్నారు.

> **పేపర్ లీకేజిపై సిబిఐతో దర్యాప్తు జరిపించాలి**
> **వైఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల**



సింగరేణి కొత్తగూడెం కార్యాలయం దృశ్యం (ఫైల్)

# ఒయుకు రావద్దనే అధికారం వైస్‌చాన్స్‌లర్‌కు లేదు

## బిఎస్పీ రాష్ట్ర చీఫ్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**హైదరాబాద్ (తార్నాక), మార్చి 23, ప్రభాతవార్త:** ఒయుకు రావద్దనే అధికారం వైస్‌చాన్స్‌లర్‌కు లేదని రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం రాత్రి ఒ.యూకు వచ్చిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులకు ధైర్యం చెప్పేందుకు ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. ఒ.యూలో ఉద్యమం చేయకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. పూర్వవిద్యార్థులుగా ఇక్కడికి వచ్చే అధికారం మాకు ఉందన్నారు. ఒ.యూకు రాజకీయ నాయకులు ఎందుకు రాకూడదని ప్రశ్నించారు. ఆర్టికల్ 19 ప్రకారం ప్రతి ఒక్కరు భావ ప్రకటన స్వేచ్ఛ ఉందని దానిని అడ్డుకునే అధికారం విసికి లేదన్నారు. టీఎస్‌పీఎస్‌సీ వ్యవహారంలో నిందితుల పై చర్యలు తీసుకోకుండా ప్రశ్నిస్తున్న వారిపై కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసం అన్నారు. చైర్మన్, సభ్యులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఒ.యూ విద్యార్థులంతా లీకుల పట్ల ఆందోళనలో ఉన్నారని చెప్పారు. బిఆర్ఎస్ నాయకులు లీకులు సాధారణమైన విషయం అని చెప్పడం ధారుణంగా ఉందన్నారు. టీఎస్‌పీఎస్‌సీలోనే 10 మంది టాప్ మార్కులు తెచ్చుకున్నారు. దొంగలంతా కమీషన్ ఆఫీసులోనే ఉన్నారని, ఒఎంఆర్ షీట్ మార్చింది అధికారులేఅన్నారు. ఘంటా చక్రపాణి హయాంలో రాజశేఖర్ రెడ్డి పేపర్ లీకేజీలో జైలుకు వచ్చాడని ఆరోపించారు. ప్రస్తుత టిఎస్‌పీఎస్‌సీ సభ్యులంతా మెజార్టీ సంఖ్యలో ముఖ్యమంత్రి అనుచరులు, సన్నిహితులే ఉన్నారని ఆరోపించారు. జనార్ధన్‌రెడ్డికి తెలియకుండా ప్రశ్నపత్రాలు బయటకు ఎలా పోతాయని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని మార్చగలిగే శక్తి విద్యార్థులకు ఉంద న్నారు. విద్యార్థులకు నిజాలు చెప్పడానికే ఇక్కడికి వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ వెంకటేష్ చౌహాన్, జేఏసీ చైర్మన్ వేల్పుల సంజయ్,కొత్తపల్లి తిరుపతితో పాటు పలువురు పాల్గొన్నారు.



విద్యార్థి నేతలతో మాట్లాడుతున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

# సింగరేణికి అనుకులంగా హైకోర్టు తీర్పు

## ముందే చెప్పిన 'వార్త'

### జూన్30 తర్వాత ఎన్నికలు!

**రామగిరి, మార్చి 23, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థలో ఏడోసారి జరుగాల్సిన కార్మికన్నల ఎన్నికల నిర్వహణ వల్ల ప్రసుత్తం బొగ్గు ఉత్పత్తికి సమయం ప్రధానంగా కీలకమని సంస్థ సంస్థలో ఉన్న 43వేల మంది కార్మికుల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలోకి తీసుకొని గడువును ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో సింగరేణి సంస్థ వేసిన ఫీల్‌పై తీర్పు సంస్థకు సానుకూలంగా వెలువడింది. అయితే ఇదే తీర్పు వెలువడుద్దని 'వార్త దినపత్రిక' గత రెండు సార్లు ప్రముఖంగా కథనాలను ప్రచురించిన విషయం తెలిసిందే. అయితే 'వార్త' చెప్పినట్టే హైకోర్టు తీర్పు గురువారం వెలువడింది. దీంతో సింగరేణిలో ఉన్న కార్మికన్నలు ఎన్నికలపై సృష్టమైన తీర్పు, ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఉత్కంఠంగా చూస్తున్న ఎదురుచూపులకు తెరపడింది. దీంతో సింగరేణిలో కార్మికుల గుర్తింపు ఎన్నికలు మూడు నెలలు లేనట్టే అని స్పష్టమైంది. అయితే ఈ తీర్పులో కొన్ని సూచనలు కూడా చేసినట్టు, అయితే జూన్30 తర్వాతనే ఎన్నికల నిర్వ హణకు సిద్ధం చేసుకోవాలని సింగల్ ఇచ్చినట్టు విశ్వసనీయంగా తెలిసింది. అలాగే తీర్పులో కొన్ని సూచనలు చేసినట్టు సమాచారం. అవేంటో అనేవి మాత్రం అధికారికంగా తెలియా ల్సింది. అదే విధంగా జూన్30 తర్వాత ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది.

# టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజి రాష్ట్రానికే సిగ్గుచేటు

## రైతులకు, విద్యార్థులకు అండగా మేమున్నాం

## తాటాకు చప్పుళ్లకు మేం వెరవం: మల్లు భట్టి విక్రమార్క



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** సీఎల్పీ నేత భట్టి విక్రమార్క హాథ్ సే హాథ్ జోడో యాత్ర ఎనిమిదో రోజుకు చేరింది. గురువారం నాటికి 123 కిలోమీటర్లు పూర్తయిన సందర్భంగా ఝరీ గ్రామంలో కాంగ్రెస్ శ్రేణులు ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు విశ్వప్రసాద్, పీసీసీ సభ్యులు గణేష్ రాథోడ్, జనరల్ సెక్రటరీ సరస్వతి ఆధ్వర్యంలో భట్టి విక్రమార్క కేక్ కట్ చేయడం జరిగింది. తర్వాత దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన సుఖ్‌దేవ్, భగత్ సింగ్, రాజుగురువలను 92వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించడం జరిగింది.

**టిఎస్‌పిఎస్సి ప్రశ్నాపత్రం లీకేజి సిగ్గుచేటు**

టిఎస్‌పిఎస్సి లీకేజితో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా మానసిక క్షోభకు గురుయ్యారని దీన్ని పురస్కరించుకుని, రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రశ్నాపత్రాల లీకేజీ సర్వసాధారణమని, మాట్లాడడం, బాధ్యరహిత్యంగా వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని, అలాంటివారు మన రాష్ట్రాన్ని పాలించడం దురదృష్టకరమని ఆయన అన్నారు. లీకేజి వ్యవహారంలో బోర్డు చైర్మన్ సభ్యులను, సెక్రటరీలను వెంటనే తొలగించాలని బోర్డును నియామకం చేసిన ప్రభుత్వం పెద్దలు కూడా రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్సి పేపర్ల లీకేజీ పై ప్రశ్నించినందుకు పిసిసి అధ్యక్షున్ని సిట్ కార్యాలయానికి పిలిపించడం తీవ్రంగా ఖండిస్తున్నాను. పిసిసి అధ్యక్షున్ని సిట్ కార్యాలయం పిలిపించడం అంటే ప్రభుత్వంలో ఉన్న అసలు నేరస్తులను, పెద్దను కాపాడడం కోసమేనని, ఆరోపణలు చేసిన ప్రతిపక్ష నేతలను, నాయకులను భయపెట్టేలా వారి గొంతు నులిమేల చేయడం నియంతృత్వ పోకడలకు నిదర్శనమని, సిట్ అధికారుల బెదిరింపులకు భయపడేది లేదని, ఎక్కడైనా దర్యాప్తు అధికారులకు సమాచారం కావాలంటే వారి వద్దకు వెళ్లి సమాచారాన్ని సేకరిస్తారు. జనాల్లోకి తప్పుడు సంకేతాలను పంపించడం కోసం పిలిపించినట్లు అనిపిస్తుంది. విద్యార్థుల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తుందని తెలిపారు.

**రైతులకు నష్టపరిహారం ఇవ్వని బిఆర్ఎస్**

బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్క సీజన్లో కూడా పంట నష్టపరిహారం ఇవ్వలేదని ప్రతిపక్షాలు చేసిన పోరాట ఫలితంగానే సీఎం కేసిఆర్ పంట పరిశీలనకు బయలుదేరాడని, ఇది ఎన్నికల కోసం, ఓట్ల కోసమేనని, తెలంగాణ తెచ్చుకుంది ప్రజల బాగు కోసం తప్ప కేసిఆర్ కుటుంబం కోసం కాదని 9 ఏళ్ళుగా నష్టపరిహారం ఇవ్వని మీ పాలన ఇక చాలు నీళ్లు, నిధులు, నియామకాలు, ఆత్మగౌరవం కోసమే అధినాయకురాలు సోనియా గాంధీ ఇచ్చిన తెలంగాణను దోపిడి చేయడానికి కాదని ఘాటుగా విమర్శించాడు.

# సిబిఐపై ప్రధానికే నమ్మకం లేదు..
## ప్రజలెందుకు నమ్ముతారు? మంత్రి కెటిఆర్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** సిబిఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి నమ్మకం లేదని తెలంగాణ ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రధానికే నమ్మకం లేనప్పుడు దేశ ప్రజలు ఎందుకు నమ్ముతారని ప్రశ్నించారు. టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీకేజీ కేసు దర్యాప్తును సిబిఐకి అప్పగించాలన్న డిమాండ్లపై కెటిఆర్ పరోక్షంగా స్పందించారు. ఈ మేరకు సిబిఐ వంటి సంస్థలపై దేశ ప్రజలకు ఎందుకు నమ్మకం లేదంటూ గతంలో మోడీ చేసిన ట్వీట్లను ఆయన ట్యాగ్ చేశారు. అలాంటి సిబిఐపై ఇప్పుడు ప్రజలకు నమ్మకం ఎలా వచ్చిందని ప్రశ్నించారు.

# గాంధీభవన్‌లో మౌనదీక్ష
## కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్షపై నేతల మండిపాటు



**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** ఎఐసిసి అగ్రనేత రాహుల్‌గాంధీకి సూరత్ కోర్టు పరువు నష్టం కేసులో రెండు సంవత్సరాలు జైలు శిక్ష వేయడంపై రాష్ట్ర నేతలు మండిపడ్డారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల సభలో మోడి గురించి ఆరోపణలు చేసి నేపథ్యంలో ఈ కేసు వేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ కార్యకర్తలు, శాంతి యుత నిరసన చేపట్టారు. మధ్యాహ్నం 3.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు గాంధీవిగ్రహం వద్ద మౌన దీక్షచేపట్టారు. ఏఐసిసి కార్యదర్శి నదీమ్ జావిద్, సీనియర్ నేతలు పొన్నాల లక్ష్మయ్య, వి.హనుమంతరావు, మహేష కుమార్‌గౌడ్, అంజన్‌కుమార్‌యాదవ్, మల్లురవి, నిరంజన్, చామల కిరణ్‌రెడ్డి, రోహిన్‌రెడ్డి, మెట్టుసాయికుమార్, కోట్ల శ్రీనివాస్‌తో పాటు సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నాల లక్ష్మయ్య మాట్లాడుతూ ఏఐసిసి మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ సూరత్ కోర్టు రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం షాక్‌కు గురిచేసిందన్నారు. పరువు నష్టం కేసు వేసి రాహుల్‌గాంధీపై కక్ష సాధింపు చర్యలు చేపడుతున్నారన్నారు. ఇలాంటి చర్యలకు భయపడేది లేదన్నారు. దేశం కోసం,ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు. ప్రతిపక్ష నేతల పట్ల అధికార బిజెపి దమన నీతి ప్రదర్శిస్తుందన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి మాట్లాడుతూ నీరవ్ మోడిలాంటి వారు బ్యాంకులను లూటి చేస్తున్నారని, బ్యాంకులను దోచేవారంతా మోడిలే అనడం తప్పా అన్నారు. మోడిలో బ్యాంకులను లూటి చేయలేదా? షెల్ కంపెనీల ఆదానీ కుభేరుడు అయ్యాడన్నారు. రాహుల్‌గాంధీపై రాజకీయ కుట్ర జరుగుతుందన్నారు. మరో నేత బెల్లయ్యానాయక్ మాట్లాడుతూ నీరవ్ మోడి, లలిత్ మోడిలు చేసిన మోసాన్ని 2019 ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ ఎన్నికల ప్రచారంలో ప్రజలకు వివరించారు. సూరత్ కోర్టు తీర్పు వెనుక రాజకీయ ప్రమేయం ఉందనే అనుమానం ఉందన్నారు. గాంధీభవన్ ముగింపు సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే ప్రశ్నించే గొంతులను అణిచవేసేందుకు బిజెపి కుట్రలు చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ ఎన్నికల సభలో మోడిల గురించి మాట్లాడితే పరువు నష్టం కేసు వేసే కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు. సూరత్ జిల్లా కోర్టు రాహుల్‌గాంధీకి రెండు సంవత్సరాల శిక్ష వేశారన్నారు. దీనిపై కాంగ్రెస్ మౌన దీక్ష చేసి నిరసన వ్యక్తం చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీ కానీ కాంగ్రెస్ పార్టీ కానీ ఇలాంటి రాజకీయ వేధింపులకు భయపడదన్నారు. రాహుల్‌గాంధీ విషయంలో బిజెపి నాటకాలు ఆడుతుందని అంజన్‌కుమార్ యాదవ్ అన్నారు. రాహుల్‌గాంధీ చేసిన తప్పేంటి అని మరో సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బిజెపి నేతలకు మోడిని రాముడయ్యారు. రాహుల్‌గాంధీ భయపడేవాడు కాదుఅన్నారు. దేశం కోసం కొట్లాడడానికి సిద్దమయ్యాడు.

# చైనాలో అద్దెకు గర్ల్ ఫ్రెండ్స్!

**బీజింగ్, మార్చి 23:** చైనాలో అద్దెకు గర్ల్ ఫ్రెండ్స్‌ను ఏర్పాటు చేసే ఏజేన్సీలు పని చేస్తు న్నాయి. ఆ దేశ యువకులు వివాహాలు ఆలస్యంగా చేసుకుంటున్నారు. వారి తల్లిదండ్రులు పెళ్లిళ్ల గురించి ఒత్తిడి చేస్తుండటంతో యువకులు ఈ అడ్డదారిలో వెళ్తున్నారు. ఏజెన్సీల ద్వారా పరిచ యమైన గర్ల్ ఫ్రెండ్స్‌ను తమ తల్లిదండ్రులకు చూపిస్తూ పెళ్లిళ్లను వాయిదా వేయిస్తున్నారు. ఓ మీడియా ప్రతినిధి చేపట్టిన స్టింగ్ ఆపరేషన్ ద్వారా ఈ అద్దె గర్ల్‌ఫ్రెండ్స్ వ్యవహారం వెలుగు చూసింది. గర్ల్ ఫ్రెండ్స్‌గా నటించేందుకు అక్కడి యువతులు భారీగానే డిమాండ్ చేస్తున్నారు. రోజుకు దాదాపు 1000 యువాన్లు (145 డాలర్లు) తీసుకుంటు న్నారు. చాలీచాలని ఉద్యోగాలు చేసే వేలాదిమంది యువతులు పార్ట్‌టైంగా ఈ సైడ్ బిజినెస్ చేస్తున్నారు. అమెరికా తర్వాత అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా చైనాకు పేరుంది. అలాంటిచోట యువతులు అద్దెకు గర్ల్‌ఫ్రెండ్స్‌గా నటించాల్సిన దుస్థితి ఏర్పడటం ఆలోచించాల్సిన విషయమే.

# 30న శ్రీరామనవమి ఆస్థానం
## 31న పట్టాభిషేకం

**తిరుమల,మార్చి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామ చంద్రమూర్తి కలి యుగంలో శ్రీవేంక టేశ్వరునిగా ఆవిర్భ వించారనే పురాణ గ్రంధాల ఆధారంగా తిరుమలలో శ్రీరామ నవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపిం చడం ఆనవా యితీగా వస్తోంది. ఈనెల 30వతేదీ వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 31న శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించ నున్నారు.



30వతేదీ గురువారం ఉదయం 9గంటల నుండి 11గంటల వరకు రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామ చంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరు మంజనం జరిపిస్తారు. ఇందులో పాలు, పెరుగు,తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. సాయంత్రం 6.30గంటల నుంచి 8వరకు హనుమంతవాహనసేవ తిరుమ లలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 30వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారు వాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఈ సంద ర్భంగా గురువారం సాయంత్రం సహస్రదీపాలం కారసేవ రద్దయ్యింది. 31వతేదీ శుక్రవారం రాత్రి 8గంటల నుంచి 9గంటల వరకు బంగారువాకిలిలో ఆలయ అర్చకులు శ్రీరామ పట్టాభిషేక మహో త్సవం నిర్వహిస్తారు.

# లీగల్ నోటీసులకు భయపడేది లేదు
## చట్ట, న్యాయబద్ధంగా సమాధానం ఇస్తాం:
### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్



**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** సిఎం కుమారుడు, మంత్రి కెటిఆర్ తనకు లీగల్ నోటీసులు పంపినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో, నోటీసులకు తాను బయపడే ప్రసక్తే లేదని, చట్ట, న్యాయబద్దంగా తగిన సమాధానం ఇస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. రాజకీయంగా ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తామన్నారు. సర్కార్ తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తి లేదన్నారు. ట్విట్టర్ టిల్లును కేబినెట్ నుంచి బర్తరఫ్ చేసే వరకు వదిలిపెట్టేది లేదన్నారు. టిఎస్‌పిఎస్‌సితో తనకు సంబంధం లేదని మంత్రి కెటిఆర్ చెప్పడం పెద్ద జోక్ అన్నారు. అది నాలుకా? తాటిమట్టా? ఏం సంబందం లేకపోతే సిఎం కెసిఆర్ నిర్వహించే సమీక్షలో ఎందుకు పాల్గొన్నారన్నారు. విద్యాశాఖ మంత్రి, చీఫ్ సెక్రటరీ, టిఎస్‌పిఎస్‌సి అధికారులతో కలసిఇ మీడియాతో మాట్లాడుతూ పేపర్ లీకేజీలో ఇద్దరు వ్యక్తులే తప్ప టిఎస్‌పిఎస్‌సి తప్పిదం లేదని ఎట్లా చెప్తారన్నారు. లీకేజీ వెనుక బిజెపి, బండి సంజయ్ కుట్ర ఉందని ఎట్లా ఆరోపిస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని శాఖల తరుపున వకాల్తా పుచ్చుకునిఎందుకు మాట్లాడుతున్నావని సమాధానం చెప్పాలన్నారు. మంత్రిగా ఉంగూ ట్విట్టర్ టిల్లు స్పందిస్తే తప్పులేనప్పుడు ప్రజల పక్షాన పోరాడే ప్రతిపక్షంగా మేంమాట్లాడితే తప్పేముంది అన్నారు. పంట నష్టం కింద రైతులకు కేంద్రం పైసా సాయం చేయలేదని మంత్రి నిరంజన్‌రెడ్డి చెప్పడం పచ్చి అబద్దం అన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాలకు రూ.10వేలు సాయం చాలా గొప్ప విషయం అనిచెప్పడం సిగ్గుచేటుఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వంఎస్ఆర్‌డిపి నిధులు నుంచి రైతులకు పంట నష్టపరిహారం చెల్లిస్తుందన్నారు. ఆ నిధుల్లో 75వాతం కేంద్రానివే అన్నారు. అయినా సిగ్గు లేకుండా కేంద్రం పైసా ఇవ్వలేదని చెప్తే ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకం బాగోలేదనిచెబుతూ కెసిఆర్ ప్రభుత్వం ఇన్నాళ్లు ప్రత్యామ్నాయ విధానాన్ని ఎందుకు అమలు చేయడం లేదన్నారు. తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినా ఇంత వరకు పంటల విధానాన్ని, భీమా పాలసీని తీసుకురాకుండా కేంద్రంపై బురద జల్లడం సిగ్గుచేటు అన్నారు.

# మద్రాస్ హైకోర్టుకు
## తెలంగాణ, ఎపి న్యాయమూర్తుల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 23:** తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ హైకోర్టులకు చెందిన ఇద్దరు న్యాయమూర్తులు బదిలీ అయ్యారు. ఈ మేరకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఏపీ హైకోర్టులో పనిచేస్తున్న న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్,తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ దేవరాజు నాగార్జునను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది. అలాగే మద్రాస్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా జ్యుడిషియల్ అధికారి పీ వడమాలైని నియమించింది. ఈ మేరకు కేంద్ర న్యాయ శాఖ మంత్రి కిరణ్ రిజిజు ట్వీట్ చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఇద్దరు న్యాయమూర్తులను బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సు చేసింది.

# నీలకంఠేశ్వరుని ఆలయ ఆధునీకరణకు భూమి పూజ



ఆలయ జీర్ణోద్ధారణలోపాల్గొన్న అంజూరు శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మార్చి 23 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరునికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో గురువారం నీల కంఠేశ్వరస్వామి ఆలయం ఆధునీకరణ పనులకు భూమి పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. రూ.40లక్షలతో నీలకంఠేశ్వరస్వామి ఆలయ జీర్ణోద్ధారణ చేప ట్టారు. గత కొంతకాలంగా నిర్లక్ష్యానికి గురైన ఈ ఆలయంను బాగు చేయటానికి ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారు లను పరుగులుతీయించారు. ఈ ఆలయ జీర్ణోద్ధారణకు సూచించారు. ఆలయా నికి అనుబంధంగా ఉన్న ఆలయాలను జీర్ణోద్ధారణ గావించి కుంభాభిషేకం చేయటానికి ఆయన ఏడాదిగా చర్యలు తీసుకున్నారు. ఈ ఆలయంలో మహా కుంభాభిషేకం నిర్వహించి సుమారు 30సంవత్సరాలు గడిచాయి. ఈ అంశాన్ని ఊరందూరుకు చెందిన అర్చకులు జనార్ధన్ శర్మ ధర్మకర్తల మండలి చైర్మెన్ దృష్టికి తెచ్చారు. దాంతో ఆయన జీర్ణోద్ధారణకు ప్రతిపాదించారు. ఈ సమస్యను చైర్మెన్ శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డికి తెచ్చారు.

**ఆలయ ఆధునీకరణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ఆలయాల జీర్ణోద్ధారణ కుంభాభిషేకాలు ధర్మకర్తల మండలి రెండేళ్ల వ్యవధిలో పూర్తి చేయాలని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు నిర్ణయించుకున్నారు. ఈ నేపధ్యంలో ఇప్పటికే పలు ఆలయాల జీర్ణోద్ధారణ గావించి కుంభాబిషేకాలుజరిపారు. ప్రస్తుతం రూ.4 కోట్లతో వరదరాజస్వామి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టారు. ఆలయం లోపల ఫ్లోరింగ్ వేయటం, ఆలయ పైభాగంలో లీకేజీ నివారించి నూతన శ్లాబ్ ఏర్పాటు చేసారు. అలాగే ఆలయం ముందుభాగంలో ఉన్న ఆరుద్ర ఉత్సవ మండపాన్ని తొలగించి నూతనంగా పునర్నిర్మాణం చేయాలని ప్రతిపా దించారు. ఈ నెల 29న ఆరుద్ర ఉత్సవం దృష్ట్యా ఈ మండపం పనులను ఉత్సవం తరువాత నిర్వహించాలని నిర్ణయించారు. మూఢం రానున్న దృష్ట్యా భూమి పూజకార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుడతామని వివరిం చారు. ఈ పనులు పూర్తి చేసి పూజలు నిర్వహించుటకు ప్రణాళిక సిద్దం చేసామన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇఇ మురళీధర్‌రెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఇ రాజాపవన్ కళ్యాణ్,స్థపతి కుమార్, సబ్‌టెంపుల్ ఇన్‌చార్జి లక్ష్మయ్య, బాలాజి దేవస్థానం అర్చకులు జనార్ధన్‌శర్మ,గిరిస్వామి, గ్రామ పెద్దలు తులసీరాం రెడ్డి, పోలిరెడ్డి, చంద్రారెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి,రామిరెడ్డి, కృష్ణయ్య, గోపిగౌడ్, నీలకంఠారెడ్డి, గురవయ్య, ధర్మయ్య, శ్రీనివాసులురెడ్డి, రామచంద్రా రెడ్డి, మురళి, రంగయ్య తదితరులుపాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌ల రక్షణ కోసం చట్టం తెచ్చిన చత్తీస్‌గఢ్

**హైదరాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:** జర్నలిస్టుల రక్షణ కోసం చత్తీస్‌గఢ్ ప్రభుత్వం 'చత్తీస్‌గఢ్ మీడియా పర్సన్స్ ప్రొటెక్షన్ బిల్లు-2023'ను తీసుకొచ్చింది. శాసనసభలో ఈ బిల్లును ఆమోదిస్తూ తీర్మానం చేసింది. చత్తీస్‌గఢ్‌లో 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు అక్కడి కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో రాష్ట్రంలోని జర్నలిస్టులకు రక్షణ కల్పించే చట్టాన్ని తీసుకువస్తామని హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్టంలో అధికారంలోకి వచ్చిన తదుపరి 2019లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి అఫ్తాబ్ ఆలం నేతృత్వంలో ఓ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు మీడియా ప్రతినిధులపై హింసను నిరోధించడం, విధులు నిర్వర్తించడంలో రక్షణ కల్పించే దిశగా ఈ చట్టాన్ని తీసుకొచ్చింది. ఈ బిల్లు ప్రకారం ఓ వ్యక్తి జర్నలిజంలో కనీసం 10 ఏళ్ల అనుభవం ఉండాలి. ప్రస్తుత సంఘటనపై మీడియా సంస్థలో కనీసం 6 కథనాలను యినా ప్రచురించాలి. లేదా కనీసం మూడు నెలల జీతాన్ని సదరు మీడియా సంస్థ నుండి పొందాల్సి ఉంటుంది. మీడియా పర్సన్ అంటే ఎడిటర్, రైటర్, న్యూస్ ఎడిటర్, డిప్యూటీ ఎడిటర్, ఫీచర్ రైటర్, కరస్పాండెంట్, కాపీ ఎడిటర్, కమ్యూనికేటర్, కార్టూనిస్ట్, న్యూస్ ఫొటోగ్రాఫర్, వీడియో జర్నలిస్ట్, ట్రాన్స్‌లేటర్, ట్రైన్ జర్నలిస్టులుగా ఈ బిల్లులో పేర్కొంది. చట్టం అమల్లోకి వచ్చిన 90 రోజుల లోపు చతీస్‌గఢ్ మీడియా ఫ్రీడమ్, ప్రొటెక్షన్ అండ్ ప్రమోషన్ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇది మీడియా పర్సన్స్ వ్యక్తిగత నమోదుకు పనిచేస్తుంది. మీడియా వ్యక్తులపై వేధింపులు, బెదిరింపులు, హింస లేదా తప్పుడు ఆరోపణలు, అరెస్టు వంటి మీడియా వ్యక్తుల రక్షణకు సంబంధించిన ఫిర్యాదులను కమిటీ పరిష్కరిస్తుంది. ఈ కమిటీలో ప్రభుత్వంలో సెక్రటరీ స్థాయి రిటైర్డ్ అడ్మినిస్ట్రేటర్, పోలీసు అధికారి ఉంటారు. హోం డిపార్ట్‌మెంట్ నామినేట్ చేసిన ప్రాసిక్యూషన్ బ్రాంచ్ అధికారితో పాటు, ముగ్గురు మీడియా వ్యక్తులు, ఇందులో ఒక మహిళ కూడా ఉంటారు. ఒక ప్రైవేట్ వ్యక్తి హింసకు, వేధింపులకు లేదా మీడియా ప్రతినిధిని భయపెట్టడానికి కారణమైతే, కమిటీ కేసును పరిశీలించి ఇరు పక్షాల వాదనలను విన్న తర్వాత నేరస్థుడిపై 25 వేల రూపాయలు జరిమానా విధించవచ్చు. ఏదైనా కంపెనీ మీడియా ప్రతినిధిని బెదిరింపులు, హింస, అందుకు కారణమైతే ఈ కమిటీ కేసే పరిశీలించి, ఇరు పక్షాల వాదనలు విన్న తర్వాత 10 వేల రూపాయల జరిమానా విధించబడుతుంది. అర్హులైన మీడియా ప్రతినిధుల నమోదులో ఎవరైనా అడ్డంకులు సృష్టించేందుకు ప్రయత్నిస్తే కమిటీ దానిపై విచారించి సంబంధిత వ్యక్తికి జరిమానా విధించడమే కాకుండా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఈ చట్టం ద్వారా లభిస్తుంది.

> బిల్లుకు ఆమోదం తెలిపిన శాసనసభ
> త్వరలో మీడియా ఫ్రీడమ్, ప్రొటెక్షన్ అండ్ ప్రమోషన్ కమిటీ ఏర్పాటు

# ఎకరాకు 10 వేలు

ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్ ద్వారా జిల్లాలో జరిగిన పూర్తి నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. సీపీఎం, సీపీఐ రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, కూనంనేని సాంబశివరావులు కూడా రైతులకు జరిగిన నష్టాన్ని ఈ సందర్భంగా సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా హెలిప్యాడ్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.... అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 10వేలు పునరావాస సహాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. గాలీ, వాన వల్ల రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల 22వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. మొక్కజొన్న 1,29,446, వరి 72,709, మామిడి 8,865,ఇతర పంటలు అన్ని కలిపి 17,238 ఎకరాల్లో నష్టం జరిగిందని తెలిపారు.

నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడం కోసం తక్షణమే రూ.228 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణాలో అమలౌతున్నాయన్నారు. ఫలితంగా వ్యవసాయం ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుని రైతులు స్థిరపడే పరిస్థితికి వస్తున్నారని, అప్పుల నుంచి కూడా తేరుకుంటున్నారన్నారు. అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందిందని, ఇది మనకు చాలా గర్వకారణమని తెలిపారు. రైతులు నిరాశకు గురికావద్దని, ప్రభుత్వం అండదండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా అద్భుతమైన వ్యవసాయ రాష్ట్రంగా రూపుదాల్చాలని చెప్పారు. ఈ దేశంలో ఓ పాలసీ లేదని, ఇన్సూరెన్స్ కంపెనీలకు లాభం కలిగించే బీమాలే ఉన్నాయి తప్ప, రైతులకు లాభం చేసే బీమాలు, కేంద్ర ప్రభుత్వ పాలసీలు లేవని ఆయన అన్నారు. భారతదేశానికే కొత్త అగ్రికల్చర్ పాలసీ కావాలన్నారు. గతంలో జరిగిన నష్టాలకు సహాయం కోసం నివేదికలు పంపితే కేంద్రం నుండి సహాయం రాలేదని, అందుకే ఈసారి కేంద్రానికి నివేదిక పంపాలని అనుకోవట్లేదని సీఎం తెలిపారు. భగవంతుడు తెలంగాణకు ఆర్థిక శక్తి ఇచ్చాడని కాబట్టి మా రైతులను మేమే కాపాడుకుంటామని, 100శాతం మేమే ఆదుకుంటామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా మొక్కజొన్నకు అయితే ఎకరానికి రూ.3,333లు, వరి చేలకు రూ. 5,400లు, మామిడి తోటలకు రూ. 7,200లు ఇస్తామని స్కీంలో ఉందన్నారు. ఇది ఏ మూలకు సరిపోదని, కాబట్టి రైతులను తామే ఆదుకుంటామని సీఎం కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత కరెంట్, ఉచిత నీళ్ళు, వాటర్ సెస్, బకాయి రద్దు చేసి రైతులను ఆదుకోవడం వల్ల వ్యవసాయం ఇప్పుడిప్పుడే బాగుపడుతుందన్నారు. ఆ స్థితిని దెబ్బతీయనివ్వకూడదని వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం కానివ్వమని సీఎం అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు నిరాశపడొద్దని, ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని ఆయన తెలిపారు. నష్టపరిహారం అనేది ప్రపంచంలో ఎవ్వరూ ఇయ్యలేరని, రైతులు మళ్ళీ పుంజుకుని, వ్యవసాయం చేసేందుకు వీలుగా సహాయ సహకారాలు అందించాలన్నారు. అందుకే ఎకరానికి రూ. 10వేలు ప్రకటిస్తున్నానని వెంటనే వీటిని అందజేస్తామని ఆయన అన్నారు. కౌలు రైతులను కూడా ఆదుకుంటామని, ఈ డబ్బును నేరుగా రైతులకు ఇవ్వకుండా ప్రతి రైతుతో పాటు కౌలు రైతులను కూడా పిలిపించి ఆదుకునేలా కలెక్టర్‌కు ఆదేశాలిస్తామన్నారు. పంటకు పెట్టుబడి పెట్టింది కౌలు రైతులే కాబట్టి వాళ్ళకు న్యాయం జరిగేలా చూస్తామని, జరిగిన నష్టానికి ఏ మాత్రం చింతించకుండా, రబ్బర్ బంతి తిరిగొచ్చినట్లుగా భవిష్యత్తులో ఉన్నతమైన పంటలను పండించే ఆలోచనతో రైతులు ముందుకు పోవాలని, ఎట్టి పరిస్థితుల్లో ధైర్యాన్ని వీడొద్దని సీఎం రైతుల్లో భరోసా నింపారు.

**వరంగల్ జిల్లాలో..**

ఇటీవల కురిసిన అకాల వర్షాలు వడగండ్ల వానతో ధ్వంసమైన పంటలను పరిశీలించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ముఖ్యమంత్రి పర్యటన గురువారం వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్‌లో విజయవంతంగా ముగిసింది. షెడ్యూల్ ప్రకారం ముఖ్యమంత్రి కేసిఆర్ దుగ్గొండి మండలంలోని అడవిరంగాపురం గ్రామానికి మధ్యాహ్నం 1గంటలకు చేరుకోవాల్సి ఉండగా హెలిక్యాప్టర్ ద్వారా రెండున్నరగంటల ప్రాం తంలో అడవిరంగాపురం గ్రామానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో రహదారి గుండా రంగాపురం గ్రామ శివారులో భూంపెల్లి రజినీకర్‌రెడ్డికి చెందిన మొక్కజొన్న, వరి పంటలతో పాటు మరికొంత మంది రైతులకు చెందిన కూరగాయల పంటలను పరిశీలించారు. ఆయన స్వయంగా రైతులతో మాట్లాడుతూ నేను రైతు బిడ్డనే కాబట్టి రైతు కష్టాన్ని స్వయంగా తెలుసుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడి దాక వచ్చానన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన నష్టపోయిన పంటల ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఎవరు అధైర్య పడొద్దని నష్టపోయిన ప్రతి ఎకరా చొప్పున రూపాయలు పదివేలు నష్టపరిహారం అందించేందుకు తక్షణమే ఆదేశాలు జారీ చేస్తానని భరోసా ఇచ్చారు.



**కరీంనగర్ జిల్లాలో..**

కరీంనగర్ జిల్లాలోని వర్షప్రభావిత ప్రాంతాల్లో సిఎం కెసిఆర్ గురువారం పర్యటించారు. ఉదయం నుండి ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో పర్యటించిన ఆయన సాయంత్రం 4 గంటల సమయంలో హెలికాప్టర్ ద్వారా కరీంనగర్ జిల్లా, చొప్పదండి నియోజకవర్గంలోని రామడుగు మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చేరుకున్నారు. సిఎం కెసిఆర్‌కు మంత్రులు గంగుల కమలాకర్, కొప్పుల ఈశ్వర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్ తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం మండలంలోని లక్ష్మీపూర్, రాంచంద్రాపూర్ గ్రామంలో ద్యావ రాంచంద్రారెడ్డి కర్బూజ పంటను, దెబ్బతిన్న మొక్కజొన్న, మామిడితోటలు తదితర పంటలను మంత్రుల బృందంతో క్షుణ్ణంగా పరిశీలించి రైతులతో మాట్లాడి నష్టం వివరాలు అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. రైతులతో పాటు కౌలు రైతులను సైతం ఆదుకుంటామని సిఎం వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చే దాన్ని నష్ట పరిహారం అనరని, దానిని సహాయ పునరావాస చర్యల అంటారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు భరోసానిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రైతంగాన్ని కడుపులో పెట్టుకుని చూసుకుంటున్నామని, ప్రపంచంలో ఎక్కడా రైతుబందు లేదని, తెలంగాణలోని ప్రతి రైతుకు ఎకరానికి ప్రతి ఏడాదికి పదివేల రూపాయల పంట పెట్టుబడిన అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. నష్టపోయిన ప్రతి ఎకరానికి పదివేల రూపాయల పరిహారం అందిస్తామని స్పష్టం చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో కూడా వడగళ్ల వాన పడే అవకాశం ఉందని, రైతులు నారజు కావద్దని, రైతాంగం ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రస్తుతం దేశం మొత్తంలో వరి ఎంత పండుతుందో రాష్ట్రంలో కూడా అంతే మొత్తంలో వరి పండుతుందన్నారు. పంట నష్టంపై తాము కేంద్రానికి నివేదిక పంపేది లేదని స్పష్టం చేశారు. కేంద్రానికి చెప్పినా దున్నపోతుకు చెప్పినా ఒక్కటేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి ప్రతి రైతులకు నష్టపరిహారం అందిస్తామని పేర్కొన్నారు. పరిహారం కోసం 228 కోట్ల రూపాయలను మంజూరు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌రావు, జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, పోలీస్ కమిషనర్ ఎల్. సుబ్బారాయుడు, వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# శిశు సంరక్షణ లీవ్‌లలో మార్పులు, మహిళల హర్షం

**విజయవాడ,మార్చి23,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా ఉద్యోగులకు సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి మంచివార్తను తెలిపారు. మహిళా ఉద్యోగులకు 180రోజుల చైల్డ్‌కేర్ లీవ్ ఉంటుంది. ఇప్పటి వరకు పిల్లలకు 18 ఏళ్లు వయస్సు వచ్చే వరకు మాత్రమే ఉపయోగించుకోవాలనే నిబంధన ఉంది. ఒక వేళ పిల్లలు దివ్యాంగులైతే, వారికి 22 ఏళ్ల వయస్సు వచ్చే వరకు ఈ లీవ్‌ను ఉపయోగించుకునే సదుపాయం ఉంది. ఇప్పుడు సీఎం జగన్ ఈ నిబంధనను తీసేసింది. సర్వీస్ టైమ్‌లో ఎప్పుడైనా వినియోగించుకునే విధంగా అవకాశం కల్పించాలని సిఎం జగన్ ఆదేశించారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం సంతోషాన్ని కలిగిస్తోంది. గతంలో 60 రోజులు వున్న శిశు సంర క్షణ సెలవులను సిఎం జగన్ ప్రభుత్వం 180 రోజులకు పెంచింది. అంతేకా కుండా అవివాహితుడు (లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్నవారు), భార్య చనిపో యిన పురుషుడు, విడాకులు తీసుకున్న వ్యక్తి, ఒంటరి పురుషఉద్యోగులకు చైల్డ్‌కేర్ లీవ్ మంజూరు చేయబడుతుంది.

ఇక ప్రైవేటు పాఠశాలల రెన్యూ వల్ ఆఫ్ రికగ్నైజేషన్‌ను ఎనిమిదేళ్లకు పెంచి ఉత్త ర్వులు ఇవ్వాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. సిఎం జగన్‌ను ఇటీవల ఉపాధ్యాయ ఎమ్మెల్సీలుగా ఎన్నికైన ఎంపీ రామచంద్రారెడ్డి, పర్వతరెడ్డి చంద్రశేఖరరెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత, సిఎం జగన్‌నుకలిసి ఈసమస్యలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లారు, వారితోపాటు పలు ఉద్యోగ సంఘాలు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. ఈసమస్యను పరిష్కరించడంతో పాటుగా తదనుగుణంగా సిఎం జగన్ ఆదేశాలు జారీ చేసారు.

# బ్రహ్మానందందకు 'మెగా' అభినందన

ఇండస్ట్రీలో స్టార్ కమెడియన్ బ్రహ్మానందం... తొలి నుంచి ప్రేక్షకులల్లో తనదైన కామెడీ పాత్రలతో పొట్టచెక్కలయ్యేలా నవ్వించారాయన.. తన కెరీర్‌లో తొలిసారిగా క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ దర్శకత్వంలో తాజాగా వచ్చిన మూవీ రంగమార్తాండ.. ఈ చిత్రంలో బ్రహ్మా



నందం ఒక సీరియస్ పాత్రలోకన్పించారు. ఉగాది సందర్భంగా విడుదలైన ఈచిత్రం మంచి మౌత్‌టాక్‌తో సక్సెస్ అందుకుంది.. ఈసినిమాను చూసిన వారంతా బ్రహ్మానందం నటనకు ఫిదా అవుతున్నారు. థియేటర్లలో బ్రహ్మానందం సీన్స్‌కు ప్రేక్షకులు ఒకింత కంటతడిపెట్టారు. బ్రహ్మానందం నటించిన పాత్రకు మంచి పేరు రావటంతో మెగాస్టార్ చిరంజీవి, మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ బ్రహ్మానందంను ప్రత్యేకంగా అభినందించారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# విజయ్ దేవరకొండ, సమంత 'ఖుషీ'

డాషింగ్ హీరో విజయ్ దేవరకొండ, బ్యూటీ సమంత కాంబినేషన్‌లోరూపొందుతున్న చిత్రం ఖుషీ.. బ్యూటిఫుల్ లవ్‌స్టోరీస్‌తో మంచి పేరు తెచ్చుకున్న శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. దర్శకుడు శివ మరోసారి సిల్వర్‌స్క్రీన్‌పై తనదైన మ్యాజిక్ చేయబోతున్నారు.. గతంలో మహానటి చిత్రంలో విజయ్ దేవరకొండ, సమంత కలిసి నటించారు.. ఖుషీతో ఈ జంట పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతోంది.. క్రేజీ



కాంబినేషన్‌గా కంప్లీట్ పాజిటివ్ వైబ్స్‌లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ఈచిత్రాన్ని సెప్టెంబర్ 5న ప్రపంచ వ్యాప్తంగా తెలుగుతోపాటు ఇతర భాషల్లో విడుదల చేస్తున్నారు.. కశ్మీర్‌తోపాటు ఎన్నో అందమైన లొకేషన్స్‌లో చిత్రీకరణ చేశారు. మిడ్ మాన్‌సూన్‌లో రెండు భిన్నమైన నేపథ్యాల మధ్య రాబోతున్న ఈ కథ ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుందని మేకర్స్ తెలిపారు.

# రానా...రాజుగారి అమ్మాయి.. నాయుడు గారి అబ్బాయి

మణికొండ రంజిత్ సమర్పణలో తన్విక అండ్ మోక్షిక క్రియేషన్స్ పతాకంపై రవితేజ నున్నా, నేహా జారేల్ జంటగా సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తున్న చిత్రం రానా (రాజు గారి అమ్మాయి నాయుడు గారి అబ్బాయి).. రామిశెట్టి సుబ్బారావు నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.యూనిట్ ఈచిత్రం ఫస్ట్‌లుక్, టీజర్‌ను విడుదల చేసింది..





ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్, దర్శకుడు వీరుపొట్ల, నక్కిన త్రినాధరావు, నిర్మాత ప్రసన్న కుమార్, స్వామి నా యుడు తదితరులు పాల్గొన్నారు. సి.కళ్యాణ్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగుందన్నారు. డైరెక్టర్ చూపించిన విజువల్స్ కంటెంట్, క్రియేటివిటీ కన్పిస్తోందన్నారు. కాబట్టి మంచి కం టెంట్‌తో వున్న ఈచిత్రం హిట్ అవుతుందనే నమ్మకం ఉందన్నారు. చిత్ర నిర్మాత రామిశెట్టి సుబ్బారావు మాట్లాడుతూ, మా సినిమాను ఆశీర్వదించటానికి వచ్చిన అతిథులుకు థాంక్స్ అన్నారు.. ఈ కథలో లవ్, ఎమోషన్, డ్రామా ఫన్ సస్పెన్స్ చాలా కలగలిపి ఉన్నాయని అన్నారు.. టీం బాగా సపోర్ట్‌చేసిందన్నారు.. కార్యక్రమంలో రామదాసు, స్వామినాయుడు, హీరో రవితేజ నున్నా తదితరులు మాట్లాడారు.

# అంబాసిడర్‌గా బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్



క్లియర్ ప్రీమియం వాటర్ తన ప్రచారకర్తగా ఇండియన్ సూపర్ స్టార్ హృతిక్ రోషన్‌ను నియమించుకుంది.. ఈ మేరకు సంస్థ ఒక ప్రకటన చేసింది.. ఈసందర్భంగా హృతిక్ మాట్లాడుతూ, క్లియర్ సంస్థ ఇప్పటికే జాతీయస్థాయిలో మంచి సంస్థగా గుర్తింపు పొందిందని అలాంటి సంస్థతో తాను కలిసి ముందడుగు వేయటం ఎంతో ఆనందంఆ ఉందన్నారు. పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఎన్నోఏళ్లుగా ఉత్పత్తులను అందిస్తోందన్నారు.. కార్యక్రమంలో సంస్థ సిఇఒ నయన్ షా , తదితరులు మాట్లాడారు.



# ఎన్టీఆర్, కొరటాల మూవీ ప్రారంభం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోగా ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న పాన్‌ఇండియా మూవీ ఎన్టీఆర్ 30 గురువారం ఈసినిమా గ్రాండ్‌గా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది.. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై కొస రాజు హరికృష్ణ, సుధాకర్ మిక్కిలినేని ఈచిత్రాన్ని నిర్మిస్తు న్నారు. బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ హీరోయిన్‌గా నటిస్తోం ది.. ఎన్టీఆర్ 30 చిత్రం లాంచింగ్ కార్యక్రమానికి ప్రముఖదర్శకుడు ఎస్ఎస్ రాజమౌళితోపాటు ప్రశాంత్‌నీల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. ఇంకా ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు, శిరీష్, మైత్రీమూవీ మేకర్స్ అధినేతలు, బివిఎస్ ఎన్‌ప్రసాద్, ఏషియన్ సునీల్, అభిషేక్ నామా, అభిషేక్ అగర్వాల్, భరత్ చౌదరి, జాన్వీ కపూర్ , ప్రకాష్‌రాజ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ జాన్వీకపూర్‌లపై చిత్రీకరించిన ముహూర్తపు సన్నివేశానికి ఎస్ఎస్ రాజమౌళి క్లాప్ ఇచ్చారు.కొరటాల శివ కెమెరా స్విచ్చాన్‌చేశారు.. ప్రశాంత్ నీల్ గౌరవ దర్శకత్వం వహించారు.. ప్రముఖ నిర్మాత శ్యామ్ ప్రసాద్‌రెడ్డి స్క్రిప్టును అందించారు.



దర్శకుడు కొరటాల శివ మాట్లాడుతూ, ఎన్టీఆర్‌గారితో రెండోసారి సినిమా చేస్తున్నానని అన్నారు.. జనతా గ్యారేజ్ తర్వాత ఆయనతో పనిచేసే అవకాశం రావటం చాలా లక్కీ అన్నారు. ఈ జనరేషన్ బెస్ట్ యాక్టర్ ఎన్టీఆర్ నా బ్రదర్‌అన్నారు.. సినిమా ఐడియా పార్ అక్రాస్ కోస్టల్ ల్యాండ్స్ ఆఫ్ ఇండియా ఫర్‌గాటెన్ ల్యాండ్స్‌లో సెట్ అయిన కథ అన్నారు. ఈ కథలో మనుషుల కన్నా ఎక్కువ మృగాలు ఉంటారని, భయమంటే ఏంటో తెలియని మృగాలుంటారని అన్నారు. దేవుడంటే భయం లేదు. చావంటే భయం లేదు.. కానీ ఒకే ఒకటంటే భయం వారికి.. ఆ భయమేంటో మీ అందరికీ తెలిసి ఉంటుందన్నారు. భయం ఉండాలి.. భయం అవసరం భయపెట్టటానికి ఈసినిమాలో నా ప్రధానపాత్ర ఏ రేంజ్‌కి వెళ్తుందనేది ఎమోషనల్ రైడ్.. చాలా బిగ్ మూవీ అవుతుందన్నారు. ఈసినిమా నా బెస్ట్ మూవీ అవుతుందని ప్రామిస్ చేస్తున్నానని అన్నారు. మంచి టీం దొరికిందన్నారు. జాన్వీ హీరోయిన్‌గా చేస్తోందని, సెట్స్‌లో ఫన్ ఉంటుందని ఆశిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచంద్రన్, ఎడిటర్ శ్రీకర ప్రసాద్, సినిమాటోగ్రాఫర్ రత్నవేలు, ప్రొడక్షన్ డిజైనర్ సాయి సిరిల్, విఎఫ్ఎక్స్ యుగంధర్ మాట్లాడారు. ఈచిత్రాన్ని తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో 2024 ఏప్రిల్ 5న విడుదల చేయబోతున్నారు.

# బంగారు దేవత!



సౌత్ స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు నటిస్తున్న చిత్రం 'శాకుంతలం'. శకుంతల దుష్యంతుల ప్రేమాయణం నేపథ్యంలో తెరకెక్కిన పౌరాణిక సినిమా ఇది. ఈచిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఏప్రిల్14న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఇప్పటికే విడుదలైన టీజర్లు, పోస్టర్లు, ట్రైలర్లు ఆకుట్టకుంటున్నాయి.. తాజాగా సమంత బంగారు ఆభరణాలు ధరించి ఉన్న ఫొటోను పోస్ట్‌చేయగా అది వైరల్‌గా మారింది.. సమంత నిజమైన బంగారం ధరించి దేవతలా మెరిసిపోతోంది.. బంగారు వర్ణపు డ్రెస్ ఒంటి నిండా నగలతో మహారాణిగా కన్పిస్తోంది.. మెడలో భారీ బంగారు వస్తువులు చెవులకు పెద్దసైజు రింగ్‌లు, జుంకీలు తలపై ఆభరణాలతో ఉన్న సమంత పిక్ విశేషంగా ఆకట్టుకుంటోంది.. కాగా శాకుంతలం చిత్రం పాన్‌ఇండియా స్థాయిలో రూపొందుతోంది.. దిల్‌రాజు సమర్పణలో గుణ టీమ్ వర్క్స్ బ్యానర్‌పై గుణశేఖర్ కుమార్తె నీలిమా గుణ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈ మూవీని త్రీడీ టెక్నాలజీతో తెరకెక్కించారు. మంచి మూవీ ఎక్స్‌పీరియనన్స రావలంటే త్రీడీలో వీక్షించవచ్చని పేర్కొన్నారు. ఈచిత్రంలో సమంతతే కీలకపాత్ర.. అంతేకాదు ప్రమోషన్స్ కార్యక్రమాల్లో కూడ తనే కీలకంగా వ్యవహరిస్తోంది..

# నా కెరీర్‌లో బెస్ట్ ఓపెనింగ్స్: విశ్వక్‌సేన్

**డైనమిక్ హీరో విశ్వక్‌సేన్ రొమాంటిక్ కామెడీ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ దాస్ కా ధమ్కీ.. విశ్వక్‌సేన్ ఈచిత్రానికి హీరో, దర్శకుడు, నిర్మాత... ఈచిత్రంలో నివేదా పేతురాజ్ హీరోయిన్‌గా నటించింది.. ఉగాది కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదలైంది.. అన్నివర్గాల నుంచి మంచి స్పందన వస్తోంది. ఈసందర్భంగా విశ్వక్‌సేన్‌మీడియాతో మాట్లాడారు. ఆ వివరాలు.**



**ఈచిత్రం సక్సెస్‌ను ఎలా సెలబ్రేట్ చేసుకుంటున్నారు?**

దాస్ కా ధమ్కీ..మేం అనుకన్న దానికంటే పెద్ద సక్సెస్ అయ్యింది. నా కెరీర్‌లో బెస్ట్ ఓపెనింగ్స్‌ను ఇచ్చింది.. దాదాపు రూ.8 కోట్ల 88 లక్షలు, నా కెరీర్ బెస్ట్ ఓపెనింగ్స్ ఇవే. ఈ విజయం ఇంకా ఎంత పెద్దది అవుతుందో చూడాలి.. మాకు ఒక టార్గెట్ ఉంది.. ఆ టార్గెట్ రీచ్ అయ్యాక ఇంకా గ్రాండ్‌గా సెలబ్రేట్ చేస్తాం.

**హీరో, దర్శకుడు, నిర్మాత ఈ మూడు బాధ్యతలు నిర్వహించటం ఎలా అన్పించింది?**

కచ్చితంగా ఒత్తిడి ఉంటుంది.. పైగా ఇది సేఫ్ బిజినెస్ చేసిన రిలీజ్ చేసిన సినిమా కాదు.. రిస్క్‌చేసిన ఆడిన ఆట కాబట్టి మజా వస్తుంది.. హీరో,. దర్శకత్వం, నిర్మాణం ఇష్టంతోనే చేస్తాను.. అయితే నిర్మాణంలో ఒత్తిడి కూడ ఉంటుంది.. సినిమా తీస్తున్నపుడు కష్టపడినట్టు అన్పించదు.. విడుదల సమయంలోనే ఒత్తిడి ఉంటుంది.. పైగా ఈసినిమాకు అంతా పెట్టేశాం.. ఫలక్‌నామా దాస్ కంటే పదింతలు పెట్టాం.. సినిమాచేయటం కష్టంకాదు కానీ విడుదల చేయటం మాత్రం కష్టంతో కూడుకున్న పని.

**నివేది పేతురాజ్‌ని చాలా కొత్తగా చూపించారని ఆడియెన్స్ అంటున్నారు?**

పేపర్ మీద కథ రాసినపుడు ఆ పాత్ర చాలా ఆసక్తికరగా ఉండేది.. ఆ పాత్ర ఎవరు చూసినా వారికి మేలు జరిగేది.. నివేదా ఆ పాత్ర ఇది.. చాలా బాగా పెర్ఫార్మ్‌చేసింది.

**పార్ట్-2 ఆలోచన ఉందా?**

ఒక రచయిత నుంచి నిర్మాత ఫస్ట్‌డ్రాఫ్ట్ తీసుకుంటాడు.. ఆ నిర్మాత దాన్ని ఎన్ని డ్రాఫ్టులుగా అయినా తయారుచేయొచ్చు.. తనకు నచ్చింది వచ్చే వారకూ ఎంతమంది రచయితలతోనైనా పనిచేయొచ్చు.. హాలీవుడ్‌లో ఇలాగే జరుగుతుంది.. దాస్ కా ధమ్కీ సెకండ్ డ్రాఫ్ట్ , ఫస్ట్ డ్రాఫ్ట్ ప్రసన్న నుంచి కొన్నాను.. తను దీన్ని అవుట్ అండ్ అవుట్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాశాడు.. నేను రొమాంటిక్ కామెడీ యాక్షన్ థ్రిల్లర్‌గా మార్చాను. దీన్ని రాస్తున్నపుడు రెండో పాత్ర బ్యాక్‌స్టోరీ రాసుకున్నాను.. తన ప్రపంచం చాలా ఆసక్తికరంగా అన్పించింది.. అది పార్ట్ 2లో కీలకంగా ఉంటుంది.

**కొత్తగా చేయబోయే చిత్రాలు?**

సితార వంశీగారి సినిమా, రామ్ తాళ్లూరి నిర్మాణంలో ఓ సినిమా.. ఈ రెండింటి తర్వాత నా సొంత ప్రొడక్షన్‌లో మరో సినిమా ఉంటుంది. గామి విడుదలకు సిద్ధంగా ఉంది.

# రవితేజ సోదరుని కుమారుడు హీరోగా

మాస్‌మహారాజా రవితేజ తమ్ముడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా కొత్త సినిమా ప్రారంభ మైంది.. జేజేఆర్ ఎంటర్ టైన్‌మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచిలి రాణి సమర్ప ణలో ఈచిత్రం రూపొందుతోంది..పెళ్లిసంద-డి చిత్రంతో కమర్షియల్‌గా మంచి హిట్ అందుకున్న దర్శకు రాలు గౌరి రోణంకి దర్శకత్వం వహింస్తున్నారు. తాజాగా ఈచిత్రం రామానాయుడు స్టూడియోస్‌లో





ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేం ద్రరావు, నిర్మాత డి.సురేష్‌బాబు, నిర్మాత బెక్కెం వేణుగోపాల్, దర్శక,నిర్మాత చదలవాడ శ్రీనివాసరావు, నటుడు రఘు తదితరులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాఘవేంద్రరావురావు చేతులమీదుగా నిర్మాతలకు స్క్రిప్టును అందిం చారు.. నిర్మాత సురేష్‌బాబు కెమెరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత జేజేఆర్ రవిచంద్ మాట్లాడుతూ, ఇవాళ ప్రొడక్షన్ నెం2 ఓపెనింగ్ జరగటం ఆనందంగా ఉందన్నారు.. రవితేజ గారి సోదరుడు రఘు గారి కుమారుడు మాధవ్‌ను హీరోగా పరిచయం చేస్తున్నామన్నారు.. ఎంతో ఆనందంగా ఉంద న్నారు. మంచి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతుందన్నారు.. గతంలో సాంబశివ క్రియేషన్స్‌లో అయిదుచిత్రాలు చేశానని అన్నారు.. జేజేఆర్ బ్యానర్‌లో మొదటి సినిమా నవీన్‌చంద్రతో చేసినట్టు తెలిపారు. ఇది రెండో సినిమా అన్నారు.. దర్శకురాలు గౌరి మాట్లాడుతూ, ఈ అవకాశం ఇచ్చిన మేకర్స్‌కు ధన్యవాదాలు అన్నారు. ఈచిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.. కార్యక్రమంలో హీరో మాధవ్ తదితరులు మాట్లాడారు. త్వరలోనే హీరోయిన్‌తోపాటు మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'దుమారం' ఏప్రిల్ నుంచి రెగ్యులర్ షూటింగ్



జిఎల్‌బి సినిమా బ్యానర్‌పై నిర్మిస్తున్న చిత్రం 'దుమారం'.. ఉగాది శుభాకాంక్షలతో సంధ్య మోషన్ స్టూడియోస్ శ్రీనగర్ కాలనీలో స్క్రిప్టు పూజను నిర్వహించారు.. ఈచిత్ర కథ ఒక మారుమూల గ్రామం నుంచి హైదరాబాద్ నగరానికి వచ్చిన ఒక యువకుడు తను వృత్తిపరంగా నాయీ బ్రాహ్మణుడు.. కటింగ్‌షాపు మెయింటెన్ చేస్తూ నగరంలో జరుగుతున్న ఒక మాఫియా వాళ్లతో అనుకోని సంఘటన వల్ల ఇరుక్కుంటాడు.. హీరోగా మల్లిక్‌బాబు, హీరోయిన్‌గా ఇపాను పరిచయం చేస్తున్నారు. ఈచిత్రానికి కథ, నిర్మాత, దర్శకత్వం జిఎల్‌బి శ్రీనివాస్ అందిస్తున్నారు.. ఏప్రిల్ మొదటి వారం నుంచి హైదరాబాద్‌లో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభమవుతుందని మేకర్స్ తెలిపారు.

# 'కృష్ణగాడు అంటే ఒక రేంజ్'

వెండితెరపై ఇప్పటికే ఎన్నో ప్రేమకథలు వచ్చాయి.. ఇంకా వస్తూనే ఉన్నాయి. లవ్‌స్టోరీలు అనేవి ఎప్పటికీ ఎవర్‌గ్రీన్ జానర్లు. యూత్ ఆడియెన్స్ ఎపుడూ కూడ లవ్‌స్టోరీలను ఆదరిస్తూ ఉంటారు. ఇపుడు కృష్ణగాడు అంటే ఒక రేంజ్ అంటూ రాబోతున్న ప్రేమకథ సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఏర్పరచుకుంది.. కొత్త హీరోహీరోయిన్లను పరిచయంచేస్తూ ఈచిత్రాన్ని



శ్రీ తేజస్ ప్రొడక్షన్ ప్రై.లి. నిర్మిస్తోంది. పెట్లా కృష్ణమూర్తి, పెట్లా వెంకట సుబ్బమ్మ , సిఎన్‌కె శ్రీలత సంయుక్తంగా నిర్మిస్తున్నారు.. ఎన్నో చిత్రాలకు దర్శకత్వ శాఖలో పనిచేసిన రాజేష్ దొండపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. రిషక్వ తిమ్మరాజు, విస్మయ శ్రీ హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి సంబంధించిన ప్రమోషనల్ కార్యక్రమాలు ఊపందుకున్నాయి.. టీజర్‌ను విడుదల చేసింది.. దర్శకుడు శ్రీవాస్ టీజర్‌ను విడుదల చేశారు.

# అలక హద్దు దాటితే..



**జీవితభాగస్వామిపై అలగడం కొంతవరకు ముద్దుగానే ఉంటుంది. హద్దు దాటితే మాత్రం దాంపత్య బంధం భంగమవడానికి కారణమవుతుంది. భార్యాభర్తల మధ్య చోటుచేసుకొనే చిన్నవాటికి అలగడంకన్నా అవతలివారితో బాధను పంచుకోగలిగితే చాలు.. మనసు తేలిక పడుతుందంటున్నారు నిపుణులు.**

భాగస్వామి ఇచ్చినమాట తప్పినప్పుడు, ముఖ్యమైన సందర్భాలను ఇరువురిలో ఎవరైనా ఒకరు మర్చిపోయినప్పుడు అలగడం సర్వసాధారణం. ఆ అలకను రోజులతరబడి కొనసాగించినప్పుడు ఎదుటివారెందుకలా కినుకవహించారో కొన్ని సార్లు అతలివారికి తెలియక పోవ్చు. తమతో మాట్లాడకుండా నిశ్శబ్దాన్ని ఎందుకు పాటిస్తున్నారో అర్థంకాక అయోమయానికి గురికావొచ్చు. అలకకు ఎక్కువ రోజులు కొనసాగించకుండా కారణాన్ని చెప్పేయాలి. వారే తెలుసుకోవాలని పంతం ప్రదర్శించకూడదు. అలగాల్సినంత ప్రాముఖ్యత ఆ విషయానికి ఉందని ఒకవేళ అవతలివారు భావించకపోతే సమస్య మరింత జఠిలమవుతుంది. అందుకే అలకను ఆటగానే భావించి ఎదుటివారితో మనసులోని మాట చెప్పేయాలి. కాసేపు ఆటపట్టిస్తే చాలు. సందర్భం అనందంగా ముగుస్తుంది. లేదంటే వాదోపవాదాలకు దారితీసే ప్రమాదం ఉంది.

**కోపంలోకి..** మొదట సరదాగా అలిగిన సందర్భం సమయం గడిచేకొద్దీ కోపంగా మారే ప్రమాదమూ లేకపోలేదు. పుట్టినరోజు, పెళ్లిరోజు వంటి ప్రత్యేకమైన రోజులను అవతలివారు జ్ఞాపకం పెట్టుకోలేదనో, లేదా సెలబ్రేట్ చేయలేదనో అవతలివారిపై అలుగుతుంటారు. అయితే.. కొన్నిసార్లు ఆఫీసు పని ఒత్తిడి లేదా వేరే పనిలో బిజీగా ఉన్నప్పుడు నిజంగానే కొన్ని గుర్తు ఉండకపోవచ్చు. అటువంటప్పుడు రోజులతరబడి అలకను ప్రదర్శిస్తే అది అవతలివారికి అర్థంకాదు. అలాగ.. ఎదుటివారు తమ అలకను గుర్తించడంలేదని భావించి అలిగినవారు దాన్ని కోపంగా మార్చుకునే ప్రమాదం కూడా ఉంది. దీంతో ఇరువురిమధ్య లేనిపోని మానసిక సంఘర్షణలు మొదలవుతాయి. అలా కాకుండా ఉండాలంటే. అప్పటికప్పుడు అవతలివారికి అసలు విషయం చెప్పగలిగితే చాలు. మనసు తేలిక పడుతుంది. ముఖ్యమైన రోజును మర్చిపోయినందుకు అవతలివారు పశ్చాత్తాపాన్ని ప్రదర్శిస్తే బెట్టుకు పోకుండా.. శాంతించండి. సంతోషం ఆ దంపతుల సొంతమవుతుంది. అలాగే ప్రతి చిన్న విషయానికీ అలుగుతుంటే అవతలివారికి చికాకును తెప్పించివారవుతారు. ఆ తర్వాత ఎంత మూతి ముడిచినా ఎదుటివారు పట్టించుకోకపోవచ్చు. ❑

# బాలికలకు ఆత్మరక్షణ విద్యను నేర్పిస్తూ..



**తృటిలో అత్యాచారం నుంచి తప్పించుకుంది. ఆ భయం ఆమెకెప్పటికీ జ్ఞాపకమే! అలా అని భయపడుతూ కూర్చోలేదు మన్సర్ దేవి. తనలాంటి పరిస్థితి ఎవరికీ రాకూడదు అనుకుంది. ఆత్మరక్షణ విద్యను నేర్చుకొంది. ఊరూరా తిరుగుతూ మహిళలు బాలికలకు నేర్పిస్తోంది. బాల్య వివాహాల నిర్మూలనపైనా ప్రచారం చేస్తున్న ఈ 67 ఏళ్ల బామ్మ పోరాటం వెనుక కథ గూర్చి తెలుసుకుందాం.**

ఏళ్లతరబడి వేళ్లానుకుపోయిన సాంఘిక దూరాచారానికి నేనూ బలయ్యాను. దీని వల్ల వచ్చే కష్టాలు, బాధలు అనుభవించిన వారికి మాత్రమే తెలుస్తాయి. నా కథా ఆ కష్టాల నుంచి వచ్చినదే. ఏడేళ్లకే పెళ్లి. 11 ఏళ్లకు అత్తవారింటికి పంపారు. 14 ఏళ్లకు పిల్లలు. ఆడపిల్లను కన్నానని అత్తారింటి వాళ్లు అనని మాటలు లేవు. కొట్టేవారు కూడా. భర్త నుంచి ఎలాంటి సహాయం లేదు. వాటిని భరించలేక విసిగిపోయాను. ఇంటి నుంచి బయటికి వచ్చేశాను. అప్పటి వరకు వంటిల్లే ప్రపంచంగా బతికిన నాకు బయటి పరిస్థితులపై అవగాహన శూన్యం. దాంతో ఒక్కసారిగా నా జీవితం పెనం మీద నుంచి పొయ్యిలోకి పడినట్లైంది. చుట్టుపక్కల వాళ్లు భర్త వదిలేసింది అంటూ నిందించే వారు. ఏం చేయాలో దిక్కుతోచని పరిస్థితి. ఉపాధి కోసం ఎక్కని గుమ్మం లేదు. ఒక ఎన్‌జివో సాయంతో మహిళా హక్కుల కోసం పోరాడుతున్న మమతా జైట్లీని కలిశాను. స్వీపర్ ఉద్యోగమైన ఇవ్వాల్సిందిగా ప్రాధేయపడ్డాను. నా పరిస్థితి చూసి ముందు చదువుకోమ్మని సలహా ఇచ్చారామె. ఒక ఎన్జీవోలో చేర్పించారు. పట్టుదలగా 8వ తరగతి వరకు చదివాను.

**ఇవి కూడా....** శిక్షణలో అంతర్భాగంగా మహిళలు తరచూ ఎదుర్కొంటున్న భద్రతా ప్రమాణాల మీద అవగాహన కల్పిస్తున్నా తెలిసిన వారి నుంచి కూడా ముప్పు ఎలా వస్తుందో చెబుతుంటాను. ఎందుకంటే నా కుటుంబం నుంచి నేనూ ఇలాంటి పరిస్థితులే ఎదుర్కొన్నాను. నేను బయటికి వచ్చేయడానికి ప్రధాన కారణం కూడా ఇదే. అందుకే బాల్యవివాహం పేరు వింటేనే నా రక్తం మరిగిపోతుంటుంది. పాఠశాలలో పిల్లల్ని కలిసే సమయంలో ఇలాంటి సున్నితమైన విషయాలను నిశితంగా వివరిస్తూ వారికీ స్వీయరక్షణ మార్గాలను నేర్పిస్తుంటాను.

**తన కథే ఉదాహరణ..**

బాల్యవివాహాల వల్ల వచ్చే సమస్యలపైనా అవగాహన కల్పిస్తున్నా.. రాజస్థాన్, జయపురలోనే కాకుండా ఇతర రాష్ట్రాల్లోనూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నా. అందరికీ నా కథనే ఉదాహరణగా చెబుతుంటాను. బాల్య వివాహం చేసుకని నేను పడిన బాధలు మరే ఆడపిల్లా పడకూడదని తల్లిదండ్రులకు అవగహన కల్పిస్తుంటాను. అమ్మాయి తల్లిదండ్రులకు భారం కాదు. ఇంటికి మహాలక్ష్మి చదివించి తనకాళ్లమీద తాను నిలబడేట్లు చేయాలన్న సందేశాన్ని దేశ వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నాను.

**అప్పుడే ఈ ఘటన ......**

ఇంటికి వెళ్లే సరికి రాత్రి అయ్యేది. అప్పట్లో మహిళలకు రక్షణ అంతగా ఉండేది కాదు. గస్తీలు ఉండేవి కావు.



ఒకరోజు రాత్రి మృగాళ్లా ఆరుగురు మీదపడి బలవంతం చేయడానికి ప్రయత్నించారు. ఆ పెనుగులాట నుంచి ఎలా తప్పించుకున్నానో.. నన్ను నేను ఎలా కాపాడుకున్నానో.. తలచుకుంటేనే ఒళ్లు గగ్గుర్పొడుస్తుంది. అక్కడి నుంచి తప్పించుకున్న తరువాత నాలా ఎంతమంది స్త్రీలు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో అన్న ఆలోచన నన్ను కలచివేసింది. అప్పుడే మహిళలు శారీరకంగా బలహీనులు కాకూడదని నిర్ణయించుకున్నా. ఆత్మరక్షణ విద్యను నేర్చుకున్నా. మహిళా సంఘాలు, ఎన్జీవోల సహాయంతో పాఠశాలలు, కాలేజీలు, వీధుల్లో మహిళలు, బాలికలకు ఉచిత శిక్షణ ఇచ్చాను. ఇప్పటి వరకు పదివేల మంది విద్యార్థులకు నేర్పించాను. ❑

# వంట దేనిలో చేస్తున్నారు !

**మనలో చాలామంది సంప్రదాయ వంట పాత్రలకు ప్రాధాన్యమిస్తున్నారు. రసాయనాలు లేని ఆహారాన్ని కుటుంబానికి అందించాలనే ఉద్దేశమే ఇందుకు కారణం. అయితే ఎంపిక తప్పు అవడం లేదు కదా !**



- కాపర్ పాత్రల నుంచి నీరు, ఆహారం తీసుకోవడం చాలా మంచిదంటారు. అయితే ఎక్కువ వేడి మీద దీనిలో వంట చేసినా, నీరు కాచినా అది శరీరంపై దుష్ప్రభావాలను చూపుతుందట. ఉప్పు, కొన్ని రకాల కాయగూరల నుంచి విడుదలయ్యే ఆసిడ్లు ఇందుకు కారణమవుతాయట. కాబట్టి, వండిన వాటిని తీసి ఉంచుకోవడానికే ఉపయోగించుకునే చూసుకోండి.
- కుక్కర్, నాన్‌స్టిక్.. ఇలా చాలా రూపాల్లో అల్యూమినియం పాత్రలు దాదాపుగా ప్రతి ఇంట్లోనూ ఉంటాయి. వీటిని వేడి చేసినప్పుడు టొమాటో, వెనిగర్, చింతపండుల్లోని ఆసిడ్‌లతో ఇది చర్య జరుపుతుంది. దీంతో ఆహారం విషతుల్యమవుతుందంటున్నారు నిపుణులు. దీంతో ఉబర సంబంధ సమస్యలతో పాటు అల్జీమర్స్‌కూ దారి తీస్తుంది. వీటి వాడకాన్ని వీలైనంత తగ్గించడం మేలు.

**ఇవి మేలు ...** వేగంగా వేడిని గ్రహించి వంట త్వరగా పూర్తిచేయడంలో ఇనుప పాత్రలు సాయపడతాయి. ఎక్కువ వేడి ద్వారా ఆహారంలోకి చేరే ఐరన్ శరీరానికీ మేలు చేస్తుంది. జాగ్రత్తగా వండాలి, నిర్వహణా కష్టమని మట్టి పాత్రలను పక్కన పెట్టేస్తాం కానీ.. ఇవి కూడా ఆరోగ్యానికి మేలు చేసేవే. పలుచగా కనిపిస్తూ, తక్కువ బరువుతో ఉండే స్టీల్ కూడా ఎలాంటి హానీ చేయవు. ❑

# అందానికి అయిదు నిమిషాలు !

ఉదయాన్నే ముఖాన్ని శుభ్రం చేసుకొని కాస్త మాయిశ్చరైజరో, క్రీమో రాసేస్తాం. ముఖంపై పేరుకొన్న దుమ్మూ, ధూళీ వదులుతాయి. కాస్త తేమ అందుతుంది అంతేగా! సరిపోతుందిగా.. ఇంకేం కావాలి అంటారా? పోషణ కావాలంటున్నారు నిపుణులు.

- బాగా పండిన బొప్పాయి ముక్కను తీసుకొని మెదపండి. దాంతో ముఖమంతా రాసి మర్దనా చేయండి. దీనిలోని ఎ,సి విటమిన్లు, ఫోలేట్, పొటాషియం మొదలైన పోషకాలు మృతకణాలు తొలగించడమే కాదు.. యాక్నేనీ దూరం చేస్తాయి. చర్మరధ్రాలకు లోతైన పోషణనిస్తాయి.
- సమాన పాళ్లలో నువ్వుల నూనె, నెయ్యి తీసుకోవాలి. వీటిల్లో ఉండే ఎ,డి,ఇ,కె విటమిన్లు చర్మకణాలనురక్షిస్తాయి. యాంటీ ఆక్సిడెంట్లు దద్దుర్లు వంటివి రానీయవు.
- ఇ,డి విటమిన్లు ఉండే జొజొబా ఆయిల్. చర్మానికి కావాల్సినంత తేమనీ అందించి చర్మరంధ్రాల్లోని మలినాలను తొలగించి, మృదుత్వాన్నీ తెచ్చిపెడుతుంది.
- చెంచా తేనెకు చిటికెడు పసుపు కలిపి రాయండి. ఇన్‌ఫ్లమేషన్ తగ్గి చర్మం మృదువుగా తయారవుతుంది. కావాల్సినంత తేమా, యాంటీ ఆక్సిడెంట్లూ అందుతాయి.



చేయాల్సిందల్లా రోజుకో అయిదు నిమిషాలు కేటాయించడమే.

- వీటిల్లో నచ్చిన దాన్ని రోజూ శుభ్రమైన ముఖానికి పట్టించి, అయదు నిమిషాలు మర్దనా చేస్తే చాలు. ఆరోగ్యంగా మెరిసే చర్మం మీ సొంతం. ❑

# ఆరోగ్యంతోనే అందం !

**అందంగా కనిపించాలంటే ముందు ఆరోగ్యంగా ఉండాలి. అయితే, మారిన జీవనశైలిలో బరువు పెరగడానికీ, ముఖం కళ తప్పడానికీ కొన్ని కారణాలు ఉన్నాయంటారు వైద్యులు. అవేంటో చెబుతూ వాటికి పరిష్కారాలను సూచిస్తున్నారు.**

**ఎలా తింటున్నారు..** ఆరోగ్యంగా ఉండాలన్నా, అందంగా కనిపించాలన్నా.. శరీరానికి పోషకాలన్నీ సమతులంగా అందాలి. బరువుని నియంత్రించు కోవాలనుకున్నప్పుడు ఈ సూత్రాన్ని మరిచిపోకూడదు. అతిగా తినడం ఎంత తప్పో. కెలోరీలు లెక్కేసుకుంటూ తినడమూ అంతే పొరపాటు. రోజూ అందాల్సిన పోషకాలేంటో గమనించుకుని ఆకుకూరలూ, కాయగూరలూ, పప్పుధాన్యాలూ, పాలూ, గుడ్లు వంటి అన్నింటి సమ్మేళనంగా డైట్ ఉండేలా చేసుకుంటే మీ సమస్యలన్నీ త్వరగా అదుపులోకి వస్తాయి.



**నిద్రపడుతుందా...** ఉపాధి, ఉద్యోగాల తీరుతెన్నులు మారాయిప్పుడు. దాంతో పగలూ, రాత్రీ తేడాలేకుండా విధులునిర్వర్తించాల్సి వస్తోంది. కొంత సమయాన్ని డిజిటల్ గ్యాడ్జెట్స్ ఆక్రమిస్తున్నాయి. ఫలితంగా నిద్రవేళల్లో మార్పులు వచ్చాయి. కనీసం ఏడెనిమిది గంటలు గాఢనిద్ర లేనిదే.. మోములో మెరుపు కనిపించదు. ఉత్సాహంగానూ ఉండలేరు. దీన్ని దృష్టిలో పెట్టుకునే నిద్రపోండి అది హ్యాపీ హార్మోన్లను విడుదలచేస్తుంది.

**ఒత్తిడవుతున్నారా...** మారిన జీవనశైలి ప్రతి పనిలోనూ ఒత్తిడికి కారణమవుతోంది. బాధ్యతలు నిర్వహణ, భావోద్వేగాల నియంత్రణ.. కారణం ఏదైనా ఒత్తిడే ఆరోగ్యానికి ప్రథమ శత్రువు. దీన్ని అధిగమించడానికి ధ్యాన్మయం చేయండి. యోగాను అలవరుకోండి. తోటపనీ, ఇతరత్రా హాబీలపై మనసుపెట్టండి కచ్చితంగా బాగుంటారు.

**శారీరక శ్రమ కావాలి..** తీసుకున్న ఆహారానికి తగినంత శ్రమలేకపోతే శరీరంలో ఈస్ట్రోజన్ తగ్గిపోయి టెస్టోస్టెరాన్ హార్మోన్ స్థాయులు పెరిగిపోతాయి. ఫలితంగా ఒత్తిడీ, అధికబరువూ, నెలసరి తప్పడం వంటి ఇబ్బందులూ ఎదురవుతాయి. ఇవి మీ ముఖం శరీర బరువుపై.. ఆ తర్వాత ఆరోగ్యంపైన కూడ ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. అందుకే మీకు నచ్చినట్లుగా.. ఓ అరగంట కసరత్తుల కోసం కేటాయించుకోండి. జాగింగో, వాకింగో చేయడం ఇష్టం లేకపోవచ్చు. వీలైతే ఇంట్లోనే నచ్చి పాటను వింటూ నృత్యం చేయండి. సల్సా, జుంబా, వాటర్‌యోగా తరగతికో వెళ్లండి సమస్యలు నియంత్రణలోకి వస్తాయి. ❑

## చెలి చిట్కా



దుస్తులకు ఉండే లేసులు మురికిగా కనిపిస్తుంటే మజ్జిగతో రుద్ది ఆ తర్వాత ఉతికి చూడండి. ❑

# పనస గింజల వడలు

**కావలసినవి :** పనస గింజలు–ఒకటిన్నర కప్పులు, ఉల్లిపాయ ముక్కలు–పావు కప్పు, పచ్చిమిర్చి ముక్కలు–1 టీస్పూన్, కొత్తిమిర్చి ముక్కలు – 1 టీ స్పూన్ , కొత్తిమీర తురుము, కరివేపాకు తురుము–అర టేబుల్ స్పూన్ చొప్పున, అల్లం పేస్ట్, మిరియాల పొడి వాము–అర టీస్పూన్, చొప్పున, కారం, ఉప్పు–తగినంత, నూనె–డీప్ ఫ్రైకి సరిపడా.



**తయారీ విధానం ....**

ముందుగా ఒక బౌల్‌లో పనస గింజల గుజ్జు వేయాలి. దానిలో ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కారం, ఉప్పు వేసుకుని బాగా కలపుకోవాలి. అందులో కొత్తిమీర తురుము, కరివేపాకు తురుము, అల్లం పేస్ట్, మిరియాల పొడి, వాము అన్నీ కలిపి బాగా ముద్దలా చేసుకోవాలి. అనంతరం ఆ మిశ్రమాన్ని చిన్న చిన్న ఉండల్లా చేసుకుని వేళ్లతో గట్టిగా, ఒత్తి, పలుచగా చేసుకుని, నూనెలో దోరగా వేయించుకోవాలి. ❑

# శుభాశుభాలు



వ్యక్తి ఎప్పుడూ ఏ పరిస్థితిలో వున్నా మనసులో దైవాన్ని స్మరించుకోవాలి. అప్పుడు నీవు చేపట్టే ఏ కార్యమైనా సఫలం అవుతుంది. శుభం అనేది వ్యక్తికి ఆనందపరిచే విషయం ఆస్తికులు కావొచ్చు. నాస్తికులుకావొద్దు శుభఫలాలు అనేవి వారి కుటుంబ జీవితంలో ఎవరు భక్తి పరులు వున్నా వారి ప్రార్థన, పూజ చేస్తువుంటారు అదే వారికీ విజయం కావొచ్చు. కాని దేవుడు లేదు అనే వాళ్లకి మనం ఏమి చెప్పినా అర్థం కాదు. వాళ్ళు వితండవాదం చేస్తారు. దైవాన్ని నమ్మేవాళ్ళు. విశ్వసించే వాళ్ల అటువంటివి పట్టించుకోరాదు. శుభఫలాలు అనేవి ప్రతివారు కోరుకుంటారు కేవలం డబ్బు వస్తేనే అది ఒడిదుడుకులు లేకుండా. సమస్యలు లేకుండా, దేనికి లోటు లేకుండా సాఫీగా సాగిపోతే అది శుభఫలం. అంటే ఆస్తి, ఐర్వర్యంకాదు ఇక్కడ మరో వాదన కూడా ఉంది. ఏమిటంటే వ్యక్తికి ఎటువంటి అనారోగ్యాలు లేకుండా, ఉన్న దానితో సంతోషంగా జీవిస్తూవుటే అతనికన్నా అదృష్టవంతుడు ఎవరు? కోట్లకు పండలేత్తే వారికీ సమస్యలు చుట్టూ ముట్టి ఉంటాయి. అతని జీవితంలో ఏ శుభఫలం ఉండదు అదే విధంగా గుడి మెట్టపైన నిద్రస్తున్న వ్యక్తికి ఏ ఈతి బాధలు ఉండవు. వాటి జీవితం ఆనందంగా గడిచిపోతుంది. జామిందార్‌కు నిత్యం కష్టాలే డబ్బు ఉంటుంది కాని జీవితం ఆనందం కాదు. పేదవాడికి డబ్బు లేకున్నా ఆనందంగా ఉండగలడు అతని జీవితంలో ఎప్పుడూ శుభఫలాలే ఉంటాయి. కనుక డబ్బు ఉంటే అన్నీ ఉంటాయి అనుకోవడం భ్రమ కొందరు డబ్బును ప్రేమించే వారు ఉంటారు. కొందరు అసలు డబ్బును పట్టించుకోరు. ఇక్కడ జీవితం చూడాలి. అందరూ సంతోషంగా ఉంటారు అని కాదు.దేనికో ఆశపడి, అప్పులు చేసి నా జీవితం ఇంతే అని అనుకోరాదు. నీకు ఎంత ఆదాయం వస్తున్న, అది ఎక్కువే కావొచ్చు. తక్కువే కావొచ్చు తృప్తిగా బతికే జీవితం ఉండాలి. దేనికో అర్రులు దాచి పరిగెట్టకూడదు. అటువంటి వారి జీవితం లోపభూయిష్టం.. సమస్యలు వచ్చినా వెరవకుండా ముందుకు సాగాలి. జీవితాన్ని ఈదాలి. ఎవరైతే ఒడ్డుకు చేరుతారో వారికీ అన్నీ శుభా శుభాలు ఉంటాయి. దక్కుతాయి.



\- కనుకమ ఎల్లారెడ్డి

ఆధ్యాత్మికం

# ఇల్లు ఆకర్షణీయంగా ఉండాలంటే..

**మనందరికీ చాలా చాలా ఇష్టమైన ఇల్లే కదూ! బయట ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా ఇంటికి రాగానే సేదతీరతాం. ఉన్నదేదో కలిసి తింటిం. కపటం లేకుండా కబుర్లు చెప్పుకొంటాం. అలా ఆత్మీయత పెంచి ఆనందాలు పంచే ఇల్లు చిందరవందరగా ఉంటే ఏం బాగుంటుంది? ఎంచక్కా సర్దేసుకుందాం. అందుకోసం ఈ చిన్న చిన్న సూత్రాలు పాటించి చూడండి.**

- చాన్నాళ్లుగా ఇల్లు సర్దక గందరగోళంగా ఉందా? మరేం ఫరవాలేదు. కంగారుపడొద్దు, ఒత్తిడి పెంచుకోవద్దు. ఇల్లంతా అందంగా, ఆకర్షణీయంగా ఉండాలనేది మీ టార్గెట్ కదా! అదివారం ఉదయానే నడుం బిగించండి. ఆ రోజు వంటకు సెలవిచ్చి బయటి నుంచి తెప్పించుకోండి. లేదా తేలిగ్గా పూర్తయ్యే ఫ్రైడ్ రైస్ లాంటిది చేసుకోండి. కుటుంబసభ్యులందరికీ తలా కొంత పనీ అప్పగించండి. అల్మరలు, అటకలు, వార్డ్‌రోబ్‌లు, బీరువాలు.. ఇలా ఒక్కకరూ ఒక్కోటి చొప్పున సర్దితే తేలికవుతుంది. సాయంత్రానికల్లా పనైపోవాలని నియమం పెట్టుకుని, ఆలోపు పూర్తయ్యేలా చూడండి.
- ఇల్లు కడిగిన ముత్యంలా నీట్‌గా ఉండాలంటే మార్కెట్‌లో కనిపించినవల్లా కొనొద్దు. ఇంట్లో ఇప్పటికే పేరుకుపోయిన వాడని దుస్తులు, వస్తువులను నిర్దాక్షిణ్యంగా తొలగించండి. ఇంత డబ్బు ఖర్చుపెట్టి కొన్నాం. ఎలా పడేస్తాం అని సందేహించారంటే ఇక ఇల్లు అందంగా ఉండాలని మర్చిపోవాల్సిందే మరి. కనుక ఆకర్షణీయమైన ఇంటి కోసం ఆ పని చేయండి. పోనీ ఎవరికైనా ఇచ్చేయండి. మనకు అడ్డుగా ఉన్నవి ఇంకొకరికి ఉపయోగపడితే మంచిదేగా.



- అరుదుగా వేసుకునే దుస్తులను పై అరల్లో, రోజూ వాడని దుప్పట్లను అడుగు అరల్లో పెట్టి కలరా ఉండలువేయండి. తరచుగా ఉపయోగించేవి మధ్య అరల్లో ఉంటే తీసుకోవడం తేలికవుతుంది.
- బీరువాలూ, కబోర్డ్స్‌లో పెట్టగా మిగిలిన వస్తువులను పెద్ద అట్టపెట్టెల్లో సర్ది అటక మీద పెట్టండి. పైకి ఎక్కించిన వాటిని మాటిమాటికి దించాలంటే కష్టం కనుక ఏవి ఎక్కువ అవసరం అనే ప్రాధాన్యత ప్రకారం ముందూ వెనుక వరుసల్లో అమర్చండి. వీటిల్లో ఏమున్నాయో లేబుల్ రాసి కనిపించేలా అతికించండి. అవసరమైనప్పుడు అన్నిటినీ వెతకాల్సిన శ్రమ తప్పుతుంది.
- పొయ్యి గట్టు కింది స్థలం వృథా కాకుండా సొరుగులు పెట్టించడం తెలిసిందే. వాటికి ఎక్కువ అరలు ఉంటే గరిటెలు, గిన్నెలు, కప్పులు, గ్లాసులూ లాంటివన్నీ పొందిగ్గా అమర్చుకోవచ్చు.
- స్టవ్వుకు దగ్గరగా ఉండే అరల్లో ఉప్పు, కారం, పసుపు, పోపుల డబ్బా, మసాలా దినుసులు లాంటి నిత్యావసర సామగ్రి ఉండేలా చూసుకుంటే వంట సమయంలో వెతుకులాట తప్పుతుంది. ❑

ఆట



# సూర్య గోల్డెన్ డకౌట్ హ్యాట్రిక్

**చెన్నై:** టీమిండియా టాపార్డర్ బ్యాటర్ సూర్యకుమార్‌యాదవ్‌మూడో వన్డేలో కూడా గోల్డెన్‌డక్‌గా వెనుదిరిగాడు. ఆసీస్‌తో చెన్నైలోని చేపాక్‌స్టేడియంలోజరిగిన చివరి వన్డేలో ఏడోనంబరులో బ్యాటింగ్‌కువచ్చిన యాదవ్ మొదటి బంతికే బౌల్డ్ అయ్యాడు. తొలి రెండు వన్డేల్లో ఫాస్ట్‌బౌలర్ మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో మొదటి బంతికే ఎల్బీడబ్ల్యుగా ఔట్ అయిన సూర్యకుమార్‌యాదవ్ చేపాక్‌లో మాత్రం స్పిన్నర్ ఆస్టన్ ఆగర్ బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఓవరాల్‌గా వన్డేల్లో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో గోల్డెన్ డక్‌గా వెనుదిరిగిన బ్యాటర్‌గా సూర్యకుమార్‌యాదవ్ చెత్తరికార్డును సాధించాడు. ఏబ్యాటర్‌కూడా ఇటీవలికాలంలో ఇంత చెత్తగా ఆడలేదు. వన్డేసిరీస్‌కోసం శ్రేయస్ అయ్యర్ గాయపడటంతో సూర్యకుమార్‌కు ఛాన్స్ వచ్చింది. తొలి రెండు వన్డేల్లో ఆతడిని నాలుగోనెంబరులో ఆడిస్తే ఒకే తరహాలో మిచెల్‌స్టార్క్ బౌలింగ్‌లో ఎల్బీగా ఔట్ అయ్యాడు. మూడో వన్డేలో వేటువేయాలన్న డిమాండ్ వచ్చినా కెప్టెన్ అండగా నిలిచి చెపాక్ వన్డేలోనూ ఛాన్స్ ఇచ్చాడు. మూడో వన్డేలో కూడా ఆతడు తొలి బంతికే ఔట్ అవడం అందరికీ అసహనం కలిగించింది. ఇన్నింగ్స్ 36వ బంతికి వేసిన స్పిన్నర్ అగర్ మొదటి బంతికే విరాట్‌కోహ్లీ ఔట్ అయ్యాడు. తర్వాత క్రీజులోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్‌కు స్ట్రైట్ డెలివరీ విసిరాడు. ఆ బంతిని బ్యాక్‌ఫుట్‌పైకి వెళ్లి ఆడేందుకు సూర్య యత్నించాడు. కానీ ఆతని బ్యాట్‌కి దొరకని బంతి నేరుగా వెళ్లి ఆఫ్‌స్టంప్‌ని గిరాటేసింది. నమ్మలేక క్రీజులోనే ఉండిపోయిన సూర్య తర్వాత నిరాశగా వెనుదిరిగాడు.

## శక్తివంతమైన టీమ్‌గా
# ముంబయి ఇండియన్స్



**ముంబయి:** ఐపిఎల్‌చరిత్రలోనే అత్యంత విజయవంతమైన టీమ్‌గా ఉన్న ముంబయి ఇండియన్స్ రానున్న ఐపిఎల్‌కోసం మరింత పటిష్ఠంగామారింది. తన ఆటతీరుతో ఒకవిధంగా ఐపిఎల్‌ను శాసిస్తున్నది. వరుసగా 8 మ్యాచ్‌ల్లో ఓడి అందరికన్నా ముందే ప్లే ఆఫ్స్ రేసునుంచి గత సీజన్‌లో నిష్క్రమించింది. 14 మ్యాచ్‌లకు నాలుగు మాత్రమే గెలిచి చివరిస్థానంలో ఉంది. స్టార్ ఆల్‌రౌండర్ కీరన్‌పొలార్డ్, కెప్టెన్ రోహిత్‌శర్మ, జస్‌ప్రీత్ బుమ్రాలు దారుణంగా విఫలం కావడం, జోఫ్రా ఆర్చర్ సీజన్‌మొత్తానికి దూరంగా ఉండటం, హైప్రైజ్ ట్యాగ్‌ఉ ఇషాన్‌కిషన్ తట్టుకోలేక పోవడం వంటివి ముంబయిని ముంచాయి. ఐపిఎల్ 2023 మినీలేవలంలో ముంబై ఈ బలహీనతలను అధిగమించింది.

కీరన్‌పోలార్డ్‌స్థానాన్ని ఆసీస్ ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్‌తో భర్తీచేసింది. జైరిచర్డ్‌సన్‌తోపాటు జసాన్ బెహం డ్రాఫలను తీసుకుని బౌలింగ్‌ఉ పటిష్ఠంచేసింది. జోఫ్రా ఆర్చర్‌కూడా అందుబాటులోకి రాగా డువాన్ జాన్సన్, పామ్స్ ములాని వంటి యువ ఆటగాళ్లను కొనుగోలుచేసింది.

మినీవేలం తర్వాత ముంబయి మరింత బలంగా కనిపిస్తోంది. ఈసారైనా టైటిల్‌గెలిచి సిక్సర్ కొదుతుందన్న నమ్మకంతో జట్టు సభ్యులున్నట్లు ఫ్రాంచైజీ చెపుతోంది. పూర్తి జట్టులో రోహిత్‌శర్మ, టిమ్‌డేవిడ్; రమణ్‌దీప్‌సింగ్, తిలక్‌వర్మ, సూర్యకుమార్‌యాదవ్; ఇషాన్‌కిషన్, ట్రిస్టియన్‌స్టబ్స్, డెవాల్ట్‌బ్రెవిస్, జోఫ్రా ఆర్చర్, జస్‌ప్రీత్‌బుమ్రా, అర్జున్ టెండూల్కర్, అర్షద్‌ఖాన్; కుమార్ కార్తికేయ, హృలతిక్‌షోకీన్, జేసన్ బెహెండ్రాఫ్, ఆకాష్ మధవాల్, కామెరూన్‌గ్రీన్, జైరిచర్డ్‌సన్, పియూష్‌చావ్లా, డువాన్ జాన్సెన్, విష్ణువినోద్, షామ్స్ ములాని, నేహాల్ వాధేరా, రాఘవ్‌గోయల్‌లున్నారు.

# ఐపిఎల్‌కు ముందే కెకెఆర్‌కు మరోషాక్!



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభానికి ముందే రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌కు మరో షాక్ తగిలింది. వెన్ను సమస్య కారణంగా ఇప్పటికే జట్టు కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ లీగ్‌మొత్తానికే దూరం కాగాతాజాగా స్టార్ బౌలర్ న్యూజిలాండ్ ఆటగాడు లోకీ ఫెర్గుసన్ గాయం బారినపడ్డాడు. స్వదేశంలో శ్రీలంకతో జరగాల్సిన వన్డేసిరీస్‌కుముందు ఫెర్గుసన్ గాయం వార్త వెలుగుచూసింది. దీనితో ఆతడు మార్చి 25న జరగాల్సిన తొలి వన్డే బరినుంచి తప్పుకున్నాడు. ఆతని స్థానంలో కివీస్‌క్రికెట్‌బోర్డు ఎవరినీ ఎంపికచేయలేదు. ఒకవేళ ఫెర్గుసన్ గాయం మానకుంటే తొలి వన్డే తర్వాత ఐపిఎల్ ఆడేందుకు భారత్‌కు రావాల్సి ఉంటుంది. ఫెర్గుసన్ గాయంపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో కెకెఆర్ యాజమాన్యం కలవరపాటుకు గురవుతోంది. ఇప్పటికే శ్రేయస్ అయ్యర్‌సేవలు కోల్పోయిన ఆ జట్టు ఫెర్గుసన్‌సేవలను కూడా కోల్పోతే భారీ మూల్యం తప్పదని అంచనావేస్తున్నారు. ఫెర్గుసన్‌దూరం అయినా పేస్‌బౌలింగ్ మొత్తం టిమ్‌సౌథీపై పడుతోంది. ఐపిఎల్ 2023 ప్రారంభానికి మరో ఎనిమిదిరోజులు మాత్రమే ఉన్నా కెకెఆర్ ఇప్పటికీ కొత్తకెప్టెన్‌పేరును ప్రకటించలేదు. కాగా ఫెర్గుసన్ గత ఏడాది ఐపిఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2023 వేలంలో కెకెఆర్ ఆతడిని సొంతంచేసుకుంది. కెకెఆర్ ఏప్రిల్ 2న జరిగే తమ తొలిమ్యాచ్‌లో పంజాబ్‌కింగ్స్‌తో తలపడుతుంది.



# ఐసిసి ర్యాంకుల్లో వెనుకబడిన భారత్

**చెన్నై:** ఆస్ట్రేలియా చేతిలో చేపాక్ వన్డేలో ఓడిపోయిన భారత్ జట్టుకు వన్డేల్లో నంబర్‌వన్ ర్యాంక్‌కూడాచేజారింది. చేపాక్‌స్టేడియంలోజరిగిన మూడో వన్డేలోభారత్‌పై 21 పరుగుల తేడాతో గెలిచిన ఆస్ట్రేలియా సిరీస్‌ని 2:1 తేడాతో చేజిక్కించుకుని ఐసిసి వన్డేర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి దూసుకుపోయింది. ఈ మ్యాచ్‌తో సిరీస్‌కూడా ముగిసింది. టి20 ర్యాంకింగ్స్‌లో భారత్‌జట్టు ఇప్పటికీ టాప్‌లో ఉండగా టెస్టుల్లో రెండోస్థానంలో ఉంది. టెస్టుల్లోకూడా ఆసీస్‌టీమ్ నంబర్‌వన్ స్థానంలో ఉంది. లాస్ట్ వన్డేలో గెలిచిన ఆసీస్‌టీమ్ 113 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానానికి రాగా భారత్ జట్టు ఖాతాలోకూడా 113 పాయింట్లు ఉన్నా రెండోస్థానానికి పరిమితం అయింది. అందుకు కారణం ఆస్ట్రేలియా టీమ్ 35 మ్యాచ్‌ల్లోనే ఈపాయిట్లని సాధించగా భారత్‌జట్టు 47 మ్యాచ్‌ల్లో 113 పాయింట్లు సాధించింది. ఇక వన్డే ర్యాంకింగ్స్‌లో తర్వాత న్యూజిలాండ్ 111, ఇంగ్లండ్ 111, పాకిస్థాన్ 106 పాయింట్లతో వరుసగా టాప్ ఐదుస్థానాల్లో నిలిచాయి. 2019 తర్వాత భారత గడ్డపై వన్డేసిరీస్‌ని భారత్‌జట్టు నష్టపోవడం ఇదే తొలిసారి. 2019మార్చిలో భారత్‌ను ఆస్ట్రేలియా 3:2 తేడాతో ఓడించింది. తర్వాత వరుసగా ఏడు వన్డేసిరీస్‌లను ఇక్కడ గెలిచిన టీమిండియా నాలుగేళ్ల విరామం తర్వాతమళ్లీ ఆసీస్‌చేతిలోనే ఓడిపోవడం గమనార్హం. 2018నుంచి టీమిండియా పది ద్వైపాక్షిక వన్డేసిరీస్‌లను ఆడితే రెండుసార్లుమాత్రమే సిరీస్‌ని నష్టపోయింది. ఆరెండుసార్లు భారత్‌ని కంగారూలే ఓడించారు. చెన్నై చేపాక్ స్టేడియంలో ఆసీస్‌కు వన్డేల్లో మెరుగైన రికార్డు ఉంది. అక్కడ ఆరు వన్డేలు ఆడిన ఆస్ట్రేలియా టీమ్ ఐదింట్లో గెలిచింది. 2017లో మాత్రమే ఒకసారి భారత్‌చేతిలోకంగారూలు అక్కడ వన్డే మ్యాచ్‌లోఓడిపోయారు.



# పతకాల వేటలో భారత బాక్సర్లు

**న్యూఢిల్లీ:** మహిళల బాక్సింగ్‌ప్రపంచ ఛాంపియన్‌షిప్స్ 2023లో భారత్‌కు కనీసం రెండు రజతపతకాలు ఖరారయ్యాయి. గురువారం జరిగినసెమీఫైనల్స్‌లో కామన్వెల్త్‌గేమ్స్ ఛాంపియన్ బాక్సర్ నీతూ ఘంగాస్ ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ నిఖత్‌జరీన్‌లు ప్రత్యర్థులపై విజయాలుసాధించి ఫైనల్‌కు చేరారు. నీతూ ఘంగాస్ కజకిస్తాన్‌కు చెందిన అలువా బాల్కిబెకోవాపై విజయం సాధించగా తెలంగాణ యువతి నిఖత్ కొలంబియా బాక్సర్ ఇంగ్రిడ్ వెలెన్సియాను మట్టికరిపించింది. ఈ పోటీల్లో భారత్‌కు మరో రెండు పతకాలు కూడా వచ్చే అవకాశంఉంది. నిన్నజరిగిన క్వార్టర్స్‌లో లోవ్లినా బోర్గోహైన్ 75 కిలోల విభాగంలోను, సావిటీ బూరా 81 కిలోల విభాగంలో విజయాలుసాధించి కాంస్యపతకాలను ఖరారుచేసుకున్నారు. గురువారం రాత్రి జరిగే సెమీఫైనల్‌లో లవ్లీనా చైనాకు చెందిన లీకియాన్‌ను, మరో మ్యాచ్‌లోసావీటి సూ ఎమ్మాగ్రీన్‌ట్రీ (ఆసీస్)తో తలపడుతున్నారు. ఈ బౌట్‌లలో విజయాలుసాధిస్తే భారత్‌కు మరో రెండు రజతపతకాలు ఖరారవుతాయి.

# ఐపిఎల్2023 వేడుకలు.. 'నాటునాటు..' హీరోలు




**అమ్మదాబాద్:** క్యాష్‌రిచ్‌లీగ్ ఐపిఎల్ 2023 ప్రారంభ వేడుకల్లో ఈసారి అగ్రనటులు సందడిచేయనున్నారు. మరో ఎనిమిదిరోజుల్లో ఈ ప్రపంచలోనే అత్యుత్తమ టి20 లీగ్‌ప్రారంభం కానుంది. గత సీజన్‌లో బాలివుడ్ హీరో రణ్‌వీర్‌సింగ్ తన డ్యాన్స్‌లతో అభిమానులను అలరించాడు. ఆల్‌టైమ్ హిట్‌సాంగ్స్‌కు చిందేసి ఫ్యాన్స్‌ను ఎంటర్‌టైన్‌చేసాడు. తెలుగు హిట్‌సాంగ్ నాటునాటుసాంగ్‌కు సైతం రణ్‌వీర్ డ్యాన్స్‌చేసాడు. ఈసారి ఆరంభ వేడుకలను మరింతఘనంగా నిర్వహించాలని బిసిసిఐ ఏర్పాట్లుచేసింది. ఆస్కార్ అవార్డు అందుకున్న నాటునాటుపాటను ఐపిఎల్ 2023 సీజన్ ఆరంభ వేడుకల్లో భాగంచేసేందుకు పెద్దలు కసరత్తులుచేస్తున్నారు. ఈ సాంగ్ హీరులో పాన్ ఇండియా స్టార్స్ జూనియర్ ఎన్టీఆర్‌రామ్‌చరణలతో ఐపిఎల్ ఆరంభవేడుకల్లో నాటునాటు డ్యాన్స్‌చేయించే ప్రణాళికలు వేస్తున్నారు. ఇద్దరు హీరోలతోఎ ఇప్పటికే చర్చలుజరిపినట్లు బిసిసిఐ అధికారి ఒకరు చెప్పారు. ఐపిఎల్ వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఐపిఎల్ గవర్నింగ్ కౌన్సిల్‌నిర్ణయించింది. ఈ స్టార్ హీరోలతోపాటు సౌతిండియా బ్యూటీ రష్మిక మందన్నా, తమన్నాలతోపాటు మరికొంతమంది నటీనటులు, పాన్ ఇండియా ఆర్టిస్టులు వేడుకల్లో భాగం కానున్నారు. మార్చి 31న ప్రారంభం అవుతున్న ఈ వేడుకలు అమ్మదాబాద్ స్టేడియం వేదికగా చాంపియన్ గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్‌కింగ్స్‌తోజరిగే తొలిమ్యాచ్‌తో ఐపిఎల్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కుముందే ఐపిఎల్ వేడుకలు ఇదే స్టేడియంలోజరుగుతాయి.

# హిండెన్ బర్గ్ నుంచి మరో సంచలన బాంబ్

**వాషింగ్టన్, మార్చి 23:** హిండెన్‌బర్గ్ ఒక్క నివేదికతో అదానీ గ్రూప్ విలువకు 50శాతం తూట్లు పొడిచిన సంస్థ ఇది. అదానీ గ్రూప్ కంపెనీల ఖాతాల్లో అవకతవకలు ఉన్నాయని, విదేశాల్లోని షెల్ కంపెనీల ద్వారా షేర్ల ధరలను కృత్రిమంగా పెంచుకుంటున్నట్లు నివేదికను విడుదల చేయబోతున్నట్లు హిండెన్ బర్గ్ రీసెర్చ్ తాజాగా ప్రకటించింది. దీంతో హిండెన్‌బర్గ్ తదుపరి లక్ష్యం ఎవరై ఉంటారు? అన్న సందేహం ఇన్వెస్టర్లలో ఏర్పడింది. త్వరలోనే కొత్త నివేదిక- మరో బిట్ వన్‌పై అంటూ హిండెన్ బర్గ్ సంస్థ ట్విట్టర్లో ప్రకటించింది. అమెరికాలో బ్యాంకిం గ్ సంక్షోభం మొదలు కావడంతో, దీనికిసంబంధించి హిండెన్ బర్గ్ నివేదిక విడుదల




చేయవచ్చని కొందరు భావిస్తున్నారు. అలాకాకుండా మరో భారతీయ సంస్థను హిండెన్ బర్గ్ లక్ష్యం చేసుకుంటుందా? అన్నదే ఇప్పుడు చాలా మందిలో నెలకొన్న సందేహం. హిండెన్‌బర్గ్ అనే సంస్థను నేట్ ఆండర్సన్ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఈ సంస్థ ఫోరెన్సిక్ ఫైనాన్షియల్ రీసెర్చ్‌లో ప్రావీణ్యం ఉన్నట్లు చెప్పుకుంటోంది. అంతర్జాతీయంగా ఆరోపణలు ఎదుర్కొంటున్న కంపెనీల పుస్తకాలను ఈసంస్థ తనదైన నైపుణ్యంతో జల్లెడపడుతుంది. లోపాలు ఉన్నాయని నిర్ధారణ అయితే పూర్తినివేదికను సిద్ధంచేస్తుంది. తదుపరిఆయా గ్రూప్ లేదా కంపెనీల్లో షార్ట్ పొజిషన్లను బిలియన్ డాలర్ల విలువ మేర తీసుకుంటుంది. అనంతరం నివేదికను బయటపెడుతుంది. దాంతో ఆయా షేర్లు పడిపోతాయి. ఈ సంస్థ ఈ యేడాది జనవరిలో విడుదల చేసిన నివేదిక అదానీ గ్రూప్ షేర్లను కుదిపేసింది. ఏకంగా సుప్రీంకోర్టు విచారణకు ఆదేశించే వరకువెళ్లింది. ఇదిలా ఉండగా, త్వరలోనే మరోపెద్ద సంస్థపై తాము

# గూగుల్ సిఇఒకు ఉద్యోగుల అల్టిమేటమ్

**వాషింగ్టన్, మార్చి 23:** ప్రపంచ టెక్ కంపెనీల్లో ఒకటైన గూగుల్ సైతం తప్పని పరిస్థితుల్లో ఉద్యోగులను తొలగించాల్సి వచ్చింది. ఈ క్రమంలో రోబోలకు కూడా లేఆఫ్ ప్రకటించిందంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అయితే ఈ క్రమంలో గూగుల్ ఉద్యోగులు సిఇఒ సుందర్ పిచాయ్‌కి ఒక బహిరంగ లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. ద్రవ్యోల్బణం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఏర్పడిన ప్రపంచ ఆర్థిక సంక్షోభం చివరికి బ్యాంకులను కూడా కుదిపేస్తోంది. లక్షల మంది ఉపాధిని కోల్పోతున్నారు. ఈక్రమం



లో 1400మంది గూగుల్ ఉద్యోగులు కొన్ని డిమాండ్లతో సిఇఒకు ఒక లేఖ రాశారు. ఖర్చుల తగ్గింపులో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్న తరుణంలో కొత్తనియామకాలను నిలిపివేయాలని వారు కోరారు. తప్పని పరిస్థితుల్లో తొలగింపులు చేయాల్సి వస్తే కొన్ని అవకాశాలను, వెసులుబాట్లను అందించాలని ఉద్యోగులు కోరారు. తిరిగి నియామకాలు చేపట్టే క్రమంలో ఇటీవల ఉద్యోగాలను కోల్పోయిన ఆల్ఫాబెట్ ఉద్యోగులకు ప్రథమప్రాధాన్యం అందించాలని సిఇఒను కోరారు. దీనికి తోడు అంతర్గత బదలీలు, ఇంటర్వ్యూలు లేకుండా పాత ఉద్యోగులకు జాబ్ ఆఫర్ అందించాలని కోరారు. దీనికి తోడు ఉక్రెయిన్, రష్యా వంటి యుద్ధ సంక్షోభ ప్రాంతాలకు చెందిన తోటిఉద్యోగులను తొలగించవద్దని వారు యాజమాన్యానికి విన్నవించారు. అలాచేయడం వల్ల వారు వీసాఇబ్బదులు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. సంక్షోభంలో ఉన్న ప్రాంతాలకు చెందిన ఉద్యోగులకు అదనపు సహాయాన్ని కంపెనీ అందించాలన్నారు. మెటర్నిటీ, బేబీ బాండింగ్ వంటి సెలవుల్లో ఉన్న వారిని అర్థాంతరంగా తొలగించవద్దని, వారికి షెడ్యూల్ ప్రకారం ఇచ్చిన సెలవులను పూర్తి చేసుకునేంత వరకు ఉద్యోగులుగా కొనసాగించాలని సిఇఒకు రాసిన లేఖలో వెల్లడించారు. లింగ, జాతి, కుల, వయస్సు, మతం, వైకల్యాలు వంటిల వాటి ఆధారంగా వివక్షలు లేకుండా ఉద్యోగుల పట్ల వ్యవహరించాలని ఉద్యోగులు తమ లేఖలో కోరారు.

# మాల్యాకు రుణాలు తీర్చేస్తోమత ..సిబిఐ ఛార్జ్‌షీట్

**ముంబై, మార్చి 23:** బ్యాంకులకువేల కోట్లు ఎగనామం పెట్టి విదేశాలకు తలదాచుకుంటున్న విజయ్ మాల్యా వ్యవహారానికి సంబంధించి సిబిఐ తాజాగా ముంబై కోర్టులో సప్లిమెంటరీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అందులో విస్తుపోయే విషయాలను పేర్కొంది. విజయ్ మాల్యా దగ్గర ఆ సమయానికి రుణం తిరిగి చెల్లించడా నికి తగినంత డబ్బు ఉన్నప్పటికీ, ఆ పని చేయలేదని, బదులుగా ఆయన దేశం విడిచి పారిపోయే ముందు విదేశాలలో ఆస్తులు కొనుగోలు చేశాడని సిబిఐ తన ఛార్జ్‌షీట్‌లో పేర్కొంది. అదే సమయంలో బ్యాంకులు కూడా ఆయన నుంచి లోన్లు రికవరీ చేయడంలో విఫలమ అయ్యాయంటూ తెలిపింది. 2008-17 మధ్య మాల్యా దగ్గర బ్యాంకు లోన్లు చెల్లించడానికి తగినంత డబ్బు ఉంది. ఆ సమయంలోనే కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ లిమిటెడ్ కోసం అతను లోన్లు తీసుకున్నాడు అని సిబిఐ పేర్కొంది. అయితే తన దగ్గర ఉన్న సొమ్ముతో లోన్లు చెల్లించకపోగా, యూరప్‌వ్యాప్తంగా వ్యక్తిగతంగా ఆస్తులు కొనుగోలు చేయడంతో పాటు తన పిల్లలకు సంబంధించి స్విట్జర్లాండ్‌లో ఉన్న ట్రస్టులకు డబ్బును ట్రాన్స్‌ఫర్ చేశాడని గుర్తించినట్లు సిబిఐ పేర్కొంది. ఫ్రాన్స్‌లో 35 మిలియన్ యూరోలు చెల్లించి రియల్ ఎస్టేట్‌ను కొనుగోలు చేశాడు. తన కంపెనీలలో ఒకటైన గిజ్మో హోల్డింగ్స్ ఖాతా నుంచి 8 మిలియన్ యూరోలు చెల్లించాడని సిబిఐ పేర్కొంది. అలాగే ఇంగ్లండ్‌లోనూ ఆస్తులు కొన్నట్లు గుర్తించినట్లు కోర్టుకు తెలిపింది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. మార్కెట్లు ఉదయం నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభి, కొనుగోళ్ల మద్దతుతో మధ్యాహ్నం లాభాల్లోకి ఎగబాకాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద తిరిగి అమ్మకాల సెగతో నష్టాల్లోకి జారుకున్నాయి. ఇలా రోజంతా సూచీలు లాభ నష్టాల మధ్య ఊగిసలాడాయి. చివరికి సెన్సెక్స్ 289.31 పాయింట్ల నష్టంతో 57,925.28 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 75 పాయింట్లు క్షీణించి 17,076.90పాయింట్ల వద్ద నిలిచింది. నెస్లేఇండియా, మారుతి సుజుకీ, భారతీఎయిర్‌టెల్, టాటా మోటార్స్ ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, టైటాన్ కంపెనీ, సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఇన్ఫోసిస్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. హెచ్ఎఎల్‌లో 3.5శాతం వరకు వాటాను ప్రభుత్వం విక్రయించనున్న నేపథ్యంలో ఈ షేరు 4.57శాతం క్షీణించి రూ.2,504.75 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ షేరు ఇంట్రాడేలో యేడాది కనిష్టానికి చేరింది. ఈ నెలలో స్టాక్ ధర 12శాతానికిపైగా దిగజారింది. గురువారం 0.95శాతం నష్టపోయి రూ.1,376 వద్ద నిలిచింది.




# అమ్మకానికి డిఫెన్స్ స్టాక్ వాటాలు

**ముంబై, మార్చి 23:** భారతఅమ్ముల పొదిలో అవసరమైన ఆయుధాలను అందించే సంస్థలు సాధారణంగా కేంద్ర ప్రభుత్వం ఆధీనంలోనే పనిచేస్తుంటాయి. వీటిలో అధిక శాతం వాటాలను ప్రభుత్వం కలిగి ఉంటుంది. ఈ క్రమంలో తాజాగా హెచ్ఎఎల్ వాటాలను విక్రయించేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దేశంలోని ప్రఖ్యాత ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ కంపెనీ అయిన హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో 3.5శాతం వరకు వాటాలను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఈ వాటాల విక్రయాల విలువ దాదాపు రూ.2,867 కోట్లుగా ఉంటుందని తెలుస్తోంది. దీనికి ముందు 2020లో కూడా భారత ప్రభుత్వం ఈ సంస్థలోని కొంత భాగాన్ని విక్రయించింది. తాజా వాటాల విక్రయాలు ప్రభుత్వ రంగం సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహారణలో భాగంగా జరుగుతుందా అనే విషయం తెలియాల్సి ఉంది. హెచ్ఎల్ స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించిన వివరాల ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఒక్కో షేరును రూ.2,450 చొప్పున విక్రయించాలని నిర్ణయించింది. ఇది ప్రస్తుతం మార్కెట్లో స్టాక్ ట్రేడవుతున్న ధర కంటే దాదాపు 6.6శాతం తక్కువని తెలుస్తోంది. ఆఫర్ ఫర్ సేల్ ప్రక్రియ ద్వారా కేంద్రం కలిగి ఉన్న మొత్తం వాటాలో 1.75శాతం రూ.10 ఫేస్ వ్యాల్యూ కలిగిన షేర్లనువిక్రయించనుంది. అయితే వీటిని నాన్ రిటైల్ ఇన్వెస్టర్లకు అమ్మనుంది. ఒక వేళ మంచిస్పందన వచ్చి ఎఫ్ఎస్ ఓవర్ సబ్‌స్రైబ్ అయినట్లయితే మరో 1.75శాతాన్ని విక్రయించే ఆలోచనను పరిగణించే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనికి ముందు 2020లో కంపెనీలోని 15శాతం వాటాలను ఒక్కో షేరు రూ.1,001కి విక్రయించడంద్వారా రూ.5,000 కోట్లను అప్పట్లో సమీకరించింది.

# మారుతి సుజుకీ ధరలు పెంపు

**న్యూఢిల్లీ, మార్చి 23:** మారుతి సుజుకీ తమ కార్ల ధరల్ని పెంచనున్నట్లు ప్రకటించింది. ఏప్రిల్ నుంచి కొత్త ధరలు అమల్లోకి వస్తాయని గురువారం తెలిపింది. నియంత్రణాపరమైన చర్యలు, అధిక ద్రవ్యోల్బణం నేపథ్యంలోనే ధరల్ని సవరించాల్సి వస్తోందని పేర్కొంది. అయితే ధరలు ఎంత మేర పెంచనున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. తయారీ వ్యయాల్ని నియంత్రించేందుకు తీవ్రంగా ప్రయత్నించామని మారుతి సుజుకి తెలిపింది. అయినప్పటికీ, కొంతభారాన్ని వినియోగదారుల పైకి బదలీ చేయకతప్పడం లేదని పేర్కొంది. మోడల్, వేరియంట్‌ను బట్టిధరల పెంపు మారు తుందని తెలిపింది. ఇప్పటికే హోండాకార్స్, టాటా మోటార్స్, హీరో మోటోకార్ప్ కూడా వచ్చే నెల నుంచి ధరల్ని పెంచనున్నట్లు ప్రకటించిన విషయం విదితమే. ఏప్రిల్ నుంచి బిఎస్-6 రెండో దశ ఉద్గార నిబంధనలకు అనుగుణంగా వాహన సంస్థలు తయారీలో మార్పులు చేయాల్సి ఉంది. బిఎస్6 -2.0గా




పిలుస్తున్న ఈ దశ లో ఆటోమొబైల్ తయారీ కంపెనీలు 'రియల్ డ్రైవింగ్ ఎమిషన్' ప్రమాణాలను తప్పక పాటించాలి. ఈనేపథ్యంలోనే చాలాసంస్థలు ధరల్ని పెంచుతున్నాయి.

వాణిజ్యం

# రుణభారం తగ్గింపుపై వేదాంత ఫోకస్

**ముంబై, మార్చి 23:** మైనింగ్ వ్యాపారంలో అనిల్ అగర్వాల్ ఒక కింగ్ దశాబ్దాలుగా మైనింగ్ రంగంలో వేదాంత పేరుతో ఆయన తన వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అయితే ఇటీవల అదానీగ్రూప్ అధిక రుణభారం కలిగి ఉందంటూ రీసెర్చ్ సంస్థ హిండెన్ బర్గ్ నివేదిక ఇచ్చిన తర్వాత చాలా కంపెనీలు తమ రుణభారాన్ని తగ్గించుకునే పనిలో పడ్డాయి. ఈ క్రమంలోనే అనిల్ అగర్వాల్ సంస్థ వేదాంత కూడా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. ఈ క్రమంలో కంపెనీతన భారీ రుణాల భారాన్ని తగ్గించుకునేందుకు వేదాంత లిమిటెడ్‌లోని మైనారిటీ వాటాలను విక్రయించి నిధులను సేకరించాలని చూస్తోన్నట్లు సమాచారం. వీటి ద్వారా అసలు కంపెనీ రుణా



లను చెల్లించలేని స్థితిలో ఉందా? అనే నిధుల లభ్యత అంత తక్కువగా ఉందా అనే అనుమానాలు మార్కెట్లలో చెలరేగాయి. అయితే కంపెనీలో దాదాపు 5 శాతం వాటాలను ఇందుకోసం విక్రయించాలని చూస్తున్నట్లు పుకార్లు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో మార్కెట్లో పెను ప్రకంపలనే సృష్టించాయి. దీంతో స్టాక్ కొంత ఒత్తిడికి గురైంది. కాగా వేదాంత కంపెనీలో మెజారిటీ వాటా అంటే 70శాతానికి అగర్వాల్‌కు చెందిన వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్ అధీనంలో ఉన్నాయి. అయితే గత నెలలో తన జింగ్ వ్యాపారంలోని వాటాలను విక్రయించాలని మైనింగ్ కింగ్ ప్రయత్నించినప్పటికీ, కీలక వాటాదారునిగా ఉన్న భారత ప్రభుత్వం అందుకు తిరస్కరించింది. దీంతో నిధుల సమీకరణకు కంపెనీ ఇతర మార్గాలపై దృష్టిసారించింది. లండన్ కేంద్రంగా వ్యాపారాలను నిర్వహిస్తున్న కంపెనీ ప్రస్తుతం దాదాపు 13 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ అప్పులను కలిగి ఉంది. ప్రస్తుతం వాటాల విక్రయం జరుగుతుందంటూ వచ్చిన సమాచారంపై అనిల్ అగర్వాల్ స్పందించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.